# భారత శక్తి ®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక: 166 హైదరాబాద్, 21-12-2025, ఆదివారం పేజీలు: 12 వెల: 1.00


## ఆర్టీయే కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు....నగదు స్వాధీనం

ఖమ్మం. డిసెంబర్ 20,

రవాణా శాఖ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దాదాపు 78,000 నగదు ఏజెంట్ల దగ్గర పట్టుబడ్డాయి. ఏజెంట్లనుంచి పలు డాక్యుమెంట్స్ తో పాటు ఆర్సి డ్రైవింగ్ లైసెన్స్ అవసరమయిన కార్డులను స్వాధీనం చేసుకున్నారు. కార్యాలయంలో రవాణా శాఖ అధికారులను ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు.

# టీఎంసీ సంరక్షణలో చొరబాటుదార్లు.... విరుచుకుపడిన మోదీ



కోల్‌కతా:డిసెంబర్ 20(భారత శక్తి): తృణమూల్ కాంగ్రెస్ సారథ్యంలోని పశ్చిమబెంగాల్ ప్రభుత్వంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చొరబాటుదారులను కాపాడుకునేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని, బెంగాల్‌లో చొరబాటుదారులకు టీఎంసీ ప్రాపకం లభిస్తోందని విమర్శించారు. తహెర్‌పూర్‌లో శనివారంనాడు జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఫోనులో ప్రధాని మాట్లాడుతూ, పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ 'మహా జంగిల్ రాజ్'కు బీజేపీ చరమగీతం పాడుతుందని చెప్పారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం, బుజ్జగింపు రాజకీయాలు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ఆరోపించారు.

'వాళ్లు బీజేపీని ఎంత గట్టిగానైనా వ్యతిరేకించనీయండి. కానీ పశ్చిమబెంగాల్ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నారో నాకయితే అర్థం కావడం లేదు. మీరు మోదీని వ్యతిరేకించండి, కానీ ప్రజల సంతోషాన్ని అడ్డుకోకండి. ప్రజల హక్కులను కాలరాయకండి. వారి కలలను చెల్లాచెదురు చేసే పాపానికి ఒడికట్టకండి. బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వమని పశ్చిమబెంగాల్ ప్రజలకు ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాను' అని మోదీ విజ్ఞప్తి చేశారు. కాగా, వాతావరణ ప్రతికూలత కారణంగా మోదీ హెలికాప్టర్ తహెర్‌పూర్‌లో దిగలేకపోయింది. దీంతో ఆయన కోల్‌కతా విమానాశ్రయానికి తిరిగి వెళ్లిపోయారు.

పశ్చిమబెంగాల్‌లోని నదియా జిల్లా రణఘాట్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. వీటిలో రూ.3,200 కోట్లతో నిర్మించనున్న రెండు జాతీయ రహదారి ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు కోల్‌కతాను సిలిగురితో అనుసంధానిస్తూ సుమారు రెండు గంటల ప్రయాణ సమయం ఆదా చేస్తాయని పీఎంఓ తెలిపింది. ఈ ప్రాజెక్టులతో ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం కావడంతో పాటు పర్యాటకం కూడా పెరుగుతుందని పేర్కొంది.

## తెలంగాణ అభ్యర్థుల నిజాయతీకి ప్రాధాన్యత ఇవ్వాలి: రాష్ట్రపతి

హైదరాబాద్ డిసెంబర్ 20(భారత శక్తి):

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో అభ్యర్థుల నైపుణ్యాల కంటే ముందు వారి నిజాయతీ, సమగ్రతకే అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు.ఈ రెండు లక్షణాల విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని ఆమె అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ప్రారంభమైన రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ఆమె ప్రారంభించి ముఖ్య ప్రసంగం చేశారు. రాష్ట్రపతి మాట్లాడుతూ. అభ్యర్థుల్లో నైపుణ్యాలు లోపిస్తే శిక్షణ ద్వారా మెరుగుపరచవచ్చని, కానీ నిజాయతీ, చిత్తశుద్ధి లేకపోతే పరిపాలన వ్యవస్థ తీవ్ర సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. అందుకే నియామక ప్రక్రియలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు సమగ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ సేవలోకి వచ్చే యువత సమాజంలోని అట్టడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలనే భావన కలిగి ఉండాలని ఆకాంక్షించారు.మహిళల పట్ల సున్నిత దృష్టి అవసరంప్రభుత్వ పాలనలో మహిళల అవసరాలు, సమస్యల పట్ల సివిల్ సర్వెంట్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్రపతి అన్నారు.



అభ్యర్థుల్లో జెండర్ సెన్సిటైజేషన్‌ను పెంపొందించేలా పీఎస్సీలు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలా చేస్తే ప్రభుత్వ పథకాలు మహిళలకు మరింత సమర్థవంతంగా చేరతాయని ఆమె అభిప్రాయపడ్డారు.నిష్పాక్షికత, స్థిరత్వం, నిరంతరత వంటి లక్షణాలు ప్రభుత్వ పాలనకు అందించేది శాశ్వత కార్యనిర్వాహక వర్గమేనని తెలంగాణ ఆమె పేర్కొన్నారు. ఈ కీలక బాధ్యతగల అధికారులను ఎంపిక చేసే బాధ్యత పబ్లిక్ సర్వీస్ కమిషన్లదేనని గుర్తు చేశారు. మారుతున్న సాంకేతిక పరిణామాలను దృష్టిలో ఉంచుకొని నియామక ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయతను బలోపేతం చేయాలని రాష్ట్రపతి సూచించారు. 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించడంలో పీఎస్సీలు ఎంపిక చేసే అధికారుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, యూజీసీ చైర్మన్ వినీర్ జోషి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## సంచలన నిర్ణయం తీసుకున్న తెలంగాణ సర్కార్ ఆ పదవులు రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ

హైదరాబాద్ డిసెంబర్ 20(భారత శక్తి):




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకార రంగంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లతో కూడిన పాలకవర్గాలను రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.దీంతోపాటు తొమ్మిది జిల్లాలకు చెందిన జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల డిసిసిబి, పాలకవర్గాలను కూడా తొలగిస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని సహకార రాజకీయాల్లో కొత్త సమీకరణాలు మొదలయ్యాయి.పదవీకాలం ముగింపు:రాష్ట్రంలోని సహకార సంఘాలకు గత ప్రభుత్వం హయాంలో 2020 ఫిబ్రవరి 13న ఎన్నికలు జరిగాయి. నిబంధనల ప్రకారం ఐదేళ్ల పదవీకాలం ఈ ఏడాది ఫిబ్రవరితోనే ముగిసింది. అయితే పరిపాలనాపరమైన కారణాల దృష్ట్యా అప్పట్లో ప్రభుత్వం వీరి పదవీకాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగించింది. ఆ పొడిగింపు గడువు కూడా ఆగస్టు 14వ తేదీతోనే పూర్తి కావడంతో, ప్రస్తుత ప్రభుత్వం పాత పాలకవర్గాలను పూర్తిగా రద్దు చేస్తూ తుది నిర్ణయం తీసుకుంది.రైతు సంక్షేమంలో సహకార సంఘాల పాత్ర:గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సహకార సంఘాలు వెన్నెముక వంటివి. రైతులకు అవసరమైన తక్షణ సాయాన్ని అందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. సాగు అవసరాల కోసం రైతులకు స్వల్పకాలిక,మధ్యకాలిక రుణాలను అందజేయడం చేస్తుంటాయి. వీటితో పాటు.. సొసైటీల ద్వారా సబ్సిడీపై నాణ్యమైన ఎరువులు, విత్తనాలను రైతులకు సరఫరా చేస్తాయి. ప్రభుత్వం మద్దతు ధరతో చేపట్టే ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో పీఏసీఎస్ కీలక బాధ్యత వహిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే వ్యవసాయ అనుబంధ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడం కూడా దీని బాధ్యత..పర్సన్ ఇన్ చార్జ్ పిఐసి, పాలన దిశగాపాలకవర్గాల రద్దు నేపథ్యంలో పీఏసీఎస్, డీసీసీబీల నిర్వహణ స్తంభించకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. తదుపరి ఎన్నికలు నిర్వహించే వరకు లేదా కొత్త ఉత్తర్వులు వచ్చే వరకు ఈ సంస్థల బాధ్యతలను పర్సన్ ఇన్ చార్జ్ కమిటీలకు లేదా ప్రభుత్వ అధికారులకు అప్పగించనున్నారు. ముఖ్యంగా తొమ్మిది జిల్లాల డీసీసీబీలకు జిల్లా కలెక్టర్లను బాధ్యులుగా నియమించడం ద్వారా పారదర్శకతను పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో సహకార ఎన్నికలకు మార్గం సుగమం కానుంది. కొత్త జిల్లాల ప్రాతిపదికన ఈ సంఘాలను పునర్వ్యవస్థీకరించే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది.

## రాంగ్‌రూట్‌లో వస్తే బండి సీజ్ తెలంగాణలో అరైవ్ అలైవ్ స్పెషల్ డ్రైవ్



హైదరాబాద్ డిసెంబర్ 20(భారత శక్తి):

తెలంగాణలో రహదారి భద్రత తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ సగటున 74 ప్రమాదాలు జరుగుతుండగా, సుమారు 20 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ గణాంకాలు రాష్ట్రంలో నెలకొన్న భయానక పరిస్థితికి అద్దం పడుతున్నాయి. వాహనదారుల నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. గతేడాది రోజుకు సగటున 52 వేల ట్రాఫిక్ ఉల్లంఘనలు నమోదు కాగా, ఈ ఏడాది ఆ సంఖ్య 72 వేలకు చేరడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.ఈ ప్రమాద ఘంటికల నేపథ్యంలో తెలంగాణ పోలీసు శాఖ కఠిన చర్యలకు ఉపక్రమించింది. కేవలం జరిమానాలతో మార్పు సాధ్యం కాదని భావించి, నిబంధనలను కఠినతరం చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా అరైవ్ అలైవ్ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా భారీ అవగాహన కార్యక్రమాలను ప్రారంభించింది. అతివేగం, సిగ్నల్ జంపింగ్, మద్యం తాగి వాహనం నడపడం వంటి తీవ్రమైన తప్పిదాలపై ప్రత్యేక నిఘా పెట్టింది.రాబోయే రోజుల్లో నిబంధనలను మరింత కఠినంగా అమలు చేయనున్నారు. ముఖ్యంగా హైవేలపై రాంగ్‌రూట్‌లో ప్రయాణించే వాహనాలను అక్కడికక్కడే స్వాధీనం చేసుకోవాలని యోచిస్తున్నారు. కేవలం శిక్షలే కాకుండా, మానవీయ కోణంలోనూ మార్పు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. రహదారి ప్రమాదాల్లో తమ వారిని కోల్పోయిన కుటుంబాల అనుభవాలను వాహనదారులతో పంచుకునే కార్యక్రమాలు చేపట్టనున్నారు. వారి ఆవేదనను వినడం ద్వారానైనా వాహనదారుల్లో మార్పు వస్తుందని, తద్వారా రహదారులను సురక్షితంగా మార్చవచ్చని పోలీసులు ఆశిస్తున్నారు.

## ఘనంగా ముగిసిన 26వ అఖిల భారత పోలీస్ బ్యాండ్ పోటీలవేడుక

### –ముఖ్య అతిథిగా కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి

సికింద్రాబాద్, డిసెంబర్ 20(భారత శక్తి ):రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ఆధ్వర్యంలో నిర్వహించిన 26వ అఖిల భారతపోలీస్ బ్యాండ్ పోటీలు ? 2025, డిసెంబర్ 20, 2025న మౌలాలిలోనిఆర్‌పిఎఫ్ శిక్షణా కేంద్రంలో ఘనంగా ముగింపు వేడుకతో ముగిశాయి. ఈ ముగింపు వేడుకకు కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే ప్రొటెక్షన్ఫోర్స్ డైరెక్టర్ జనరల్ శ్రీమతి సోనాలి మిశ్రా, ఐపిఎస్, దక్షిణ మధ్య రైల్వేజనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, నేషనల్ పోలీస్ అకాడమీడైరెక్టర్ అమిత్ గార్గ్, ఇంటెలిజెన్స్ బ్యూరో ప్రత్యేక డైరెక్టర్ డాక్టర్ మహేష్దీక్షిత్, దక్షిణ మధ్య రైల్వే ఐజి కమ్ ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషన శ్రీమతి అరోమా సింగ్ ఠాకూర్ మరియు ఇతర సీనియర్ రైల్వే అధికారులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ, ఐక్యతమరియు సాంస్కృతిక సమైక్యతను పెంపొందించడంలో పోలీస్బ్యాండ్‌ల పాత్రను ప్రశంసించారు. పోటీలో పాల్గొన్న వారి ఉన్నత స్థాయిప్రదర్శనను కొనియాడారు. పోలీస్ బ్యాండ్‌లు మరియు మార్షల్ సంగీతంబలగాలను ఉత్తేజపరుస్తాయి, తద్వారా దేశ రక్షణ పట్ల దేశభక్తినిమరియు నిబద్ధతను ప్రేరేపిస్తాయని తెలిపారు. దేశంలోని అన్ని పోలీసు బలగాలు అవసరమైనప్పుడు స్నేహితుడిలా నిజాయితీతో కూడినసేవలను అందిస్తూ ప్రజల అంచనాలకు అనుగుణంగా జీవించాల్సిన పవిత్ర బాధ్యతను కలిగి ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్నిఆదర్శప్రాయమైన ప్రణాళిక మరియు ఆతిథ్యంతో



విజయవంతంగా నిర్వహించినందుకు గాను రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్‌ను కూడా ఆయన అభినందించారు.ఈ పోటీలో రాష్ట్ర పోలీసు బలగాలు, కేంద్ర సాయుధ పోలీసుబలగాలు మరియు ఇతర యూనిఫాం సేవలకు చెందిన 24 జట్లుఉత్సాహంగా పాల్గొన్నాయి. దేశవ్యాప్తంగా 1307 మంది బ్యాండ్ సిబ్బంది(1083 మంది పురుషులు ఉ 224 మంది మహిళలు) భారతదేశపు గొప్పపోలీస్ బ్యాండ్ సంగీతం మరియు ఉత్సవ సంప్రదాయాన్ని ప్రదర్శించారు.ఈ వేడుకలో కేంద్ర మంత్రి వివిధ విభాగాలలో అత్యుత్తమ సంగీత నైపుణ్యం, సమన్వయం మరియు ఉత్సవ కచ్చితత్వాన్ని గుర్తించి, ఉత్తమ ప్రదర్శన కనబరిచిన బ్యాండ్‌లకు అవార్డులు మరియు ట్రోఫీలనుప్రదానం చేశారు. అంతకుముందు, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖమంత్రి పోలీస్ బ్యాండ్ పోటీల వివరాలను తెలియజేసే ఒక పత్రికనువిడుదల చేశారు.

# నవ్వుల పాలవుతున్న ఫిరాయింపుల చట్టం

ఒక పార్టీలో గెలవడం, మరో పార్టీలో చేరడం. అక్కడ మంత్రి పదవి రాక పోతేనో, మరో కారణంతోనో మరో పార్టీ లోకి మారడం. పార్టీ అధికారం కోల్పో తుందంటే అధికారం చేపట్టే పార్టీలో చేర డం వంటివి ఈ మధ్య కాలంలో తరచూ వింటున్నాం.. చూస్తున్నాం. వాస్తవానికి ప్రజాస్వామ్యానికి ప్రధాన మూలస్థంభ మైన రాజకీయాలను నెరపే ప్రజా ప్రతిని ధులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలిరాజకీయాల్లో పార్టీ ఫిరాయింపులు సర్వసాధారణంగా మారాయి. ఒక పార్టీలో గెలిచి, మరొక పార్టీలోకి వెళ్లడాన్ని నిరోధించేందుకు చట్టంతెచ్చినా, పెద్దగా ప్రయోజనమైతే కనిపించడం లేదు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న నేతల గోడదూకుళ్లకు అడ్డకట్ట పడాలంటే -ఫిరాయింపుల నిషేధ చట్టాన్ని పటిష్టం చేయాలి. రాజకీయ నేతలు ఒక పార్టీ నుంచి మరొక పార్టీ గూటికి చేరడాన్ని సూచించే ఆయా రామ్- గయా రామ్ సంస్కృతి భారతదేశంలో కొత్తేమీ కాదు. చాలా రాష్ట్రాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు పార్టీలు మారిన ఉదంతాలు కోకొల్లలు. రాజ్యాంగంలోని పదో షెడ్యూలులో పొందుపరచిన ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని 1985లో తీసుకొచ్చారు. 1960ల్లో, 70ల్లో పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికైన సభ్యులు ఇష్టారీతిన పార్టీ ఫిరాయింపులకు పాల్పడేవారు. దాన్ని నిరోధించేందుకు ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. అయితే, చట్టం అమలులోకి వచ్చిన తరవాత కూడా దేశంలో పెద్దసంఖ్యలో ఫిరాయింపులు చోటుచేసుకున్నట్లు రాజ్యాంగం పనితీరును సమీక్షించేందుకు ఏర్పాటు చేసిన జాతీయ కమిషన్ ఆక్షేపించింది. పదో షెడ్యూలు ఎందుకిలా అచేతనంగా మారిపోయిందనేది ప్రశ్నగానే మిగిలిపోయింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, గోవా, మణిపూర్, మధ్యప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్. ఇలా అనేక రాష్ట్రాలలో ఫిరాయింపుల పేరిట ప్రజాప్రతినిధులు సులువుగా పార్టీలు మారుతున్నారు. మరి, ప్రజాతీర్పునకు, పార్టీ ఆదేశాలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిని అనర్హులను చేయాలంటూ 38 ఏళ్ల కిందట తీసుకొచ్చిన ఫిరాయింపులు నిరోధక చట్టం ఏం చేస్తోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం స్వార్థపూరిత రాజకీయాల చుట్టూనే ప్రజా ప్రతినిధులు తిరుగుతున్నారు. అటు రాజకీయ పార్టీల కు, ఇటు ప్రజా ప్రతినిధులకు నైతిక విలువ లే లేని పరిస్థితి దాపురించింది. పార్టీలు ఫిరాయించడమనేది సర్వసాధారణమై పోయింది. ఫిరాయింపులు పెచ్చరిల్లిపోవ డానికి అన్నీ పార్టీలూ కారణమే. దీనికి అన్నిపార్టీలు బాధ్యత వహించాల్సిన అవ సరముంది. రాజకీయ అవినీతికి, అనిశ్చితి కి, అస్థిరతకు కారణమవుతున్న పార్టీ ఫిరా యింపుల చట్టం గురించి తెలంగాణలో ఇప్పుడు జోరుగా చర్చ సాగుతోంది. రాజ్యాంగం ప్రసాదించిన రాజకీయ స్వేచ్ఛతో తమ రాజకీయ పార్టీల సిద్ధాం తాల బలంతో ప్రజల సమస్యలను పరిష్క రిస్తూ వారి తలలో నాలుకగా మారి వారి అభిమానాన్ని చూ రగొనాల్సిన రాజకీయ విధానానికి కాలం చెల్లింది. ప్రస్తుతం కులాల కుంపట్లు రాజే స్తూ, మత విద్వేషాలను రెచ్చగొడుతూ, ఓటర్లను ప్రలోభపెడుతూ నోట్ల కట్టల ద్వారా ధనవంతులే చట్ట సభల్లోకి ప్రవేశించగలుగుతున్నారు. పార్టీలు సైతం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఓ ప్రజాప్రతినిధిని గెలిపించుకోవడం కన్నా అందులోని సగం ఖర్చుతో ఫిరాయింపు ద్వారా తమ పార్టీలో కలుపుకోవడం సులభమనే కొత్త సిద్ధాంతం వెలుగు లోకి వచ్చింది. ఫిరాయింపులు జరిగినప్పుడు హార్స్ ట్రేడింగ్ ద్వారా ఎమ్మెల్యేలను అంగట్లో సరుకుల్లా కొనుగోలు చేస్తున్నారు. కానీ ప్రభుత్వాలు మాత్రం మా అభివృద్ధి కార్యక్రమాలతో ఆకర్షితులై మా ప్రభుత్వంలో చేరుతున్నారని బుకాయిస్తూ ఫిరా యింపులను ప్రోత్సహిస్తున్నాయి. ఇటు గెలిచిన ఎమ్మెల్యేలు సైతం అధికారంలో వున్న వారికే అన్ని అభివృద్ధి పథకాలు, ఆర్థిక వనరులు సమకూర్చుకునేందుకు అవకాశం ఉంటుందని.. రాజ్యాంగాన్ని విస్మరించి ఫిరాయింపుల ద్వారా అధికారానికి చేరువై స్వామి కార్యంతో పాటు కోట్లకు పడగెత్తాలనే తమ స్వకార్యం కూడా నెరవేరుతోందని భా విస్తున్నారు. ఫలితంగా ప్రతిపక్షమే లేని ప్ర భుత్వాలు కొనసాగుతున్నాయిచర్యల ఫలితంగా చట్టసభల లోపలా, బయటా ప్రజల సమగ్ర అభివృద్ధికి అవసరమైన పాలనా విధానాల రూపకల్పనపై అధికార, విపక్షాల మధ్య అర్థవంతమైన చర్చ జరగాలనే ప్రజాస్వామ్య స్ఫూర్తి కొరవడి ప్రజా స్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది. ఫలితంగా ప్రజాస్వామ్యం ఆచరణలో ని యంతృత్వ పాలనా విధానంగా మారుతోంది. ఈ పరిణామం ప్రజలకూ, దేశానికి మంచిది కాదనే భావన సర్వత్రా వెల్లువెత్తుతోంది. ఒక పార్టీ దేశాన్ని, లేదా రాష్ట్రాన్ని పాలించడానికి అవసరమైన మెజార్టీని కలిగివు న్నప్పుడు ఏ పార్టీ టికెట్‌తో నైనా చట్ట సభలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఆ పార్టీ ప్రతిధులుగానే కొనసాగేవారు. కానీ కాల గమనంలో సంకీర్ణాల యుగం ప్రారంభమై జాతీయ పార్టీల ప్రాధాన్యత తగ్గి, ప్రాంతీయ పార్టీలు రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకుని ఇతర జాతీయ పార్టీతో అలెయెన్స్ భాగస్వాములుగా మారి సదరు జాతీయ పార్టీకి కేంద్రంలో అధికారాన్ని అందించడానికి ఉపయోగపడడం ప్రారంభమైన తర్వాత పార్టీల ఫిరాయింపులు ఉధృతమైనవనే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. తమను ఎన్నికల్లో గెలిపించిన పార్టీల పట్ల, సిద్ధాంతాల పట్ల కృతజ్ఞత లేకుండా అధికారం కోసం కళ్ళు చెదిరే ప్యాకేజీల ఆకర్షణ వలలో పడి యధేచ్ఛగా పార్టీలు ఫిరాయిస్తూ తమని గెలిపించిన తల్లి లాంటి పార్టీని గేలిచేస్తూ తమ రాజకీయ పబ్బం గడుపుకుంటున్న వైనం అత్యంత దురదృష్టకరం. ఇలా రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వాలనే కూల్చు తూ రాజకీయ అస్థిరతను సృష్టిస్తున్నారనే 1985లో యూపీఏ ప్రభుత్వం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని జారీ చేసింది. మళ్లీ 2003లో దానిని సవరించినా చట్టాల్లో ఉన్న లొసుగులను ఉపయోగించుకొని పార్టీమారిన ఉదంతాలను చూస్తున్నాం. ఇటీవలే ఎనిమిది రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేసిన సంఘటనలతో రాజకీయ విలువలు అధఃపాతాళానికి చేరిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ చట్టాన్ని మరింత లోతుగా అధ్యయనం చేసి లొసుగులను సరిచేయాలనే వాదన క్రమేణా బలపడుతోంది. రాజీవ్‌గాంధీ ప్రభుత్వం పార్టీ ఫిరాయింపులను నియంత్రించే లక్ష్యంతో 1985లో 52వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగానికి 10వ షెడ్యూల్‌ను చేర్చి, దానిలో 'పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టా న్ని' వివరించింది. దేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించి, బలోపేతం చేయడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశం. ఆర్టికల్స్101, 102 190, 191ల్లో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం గురించి పేర్కొన్నారు. కానీ పదో షెడ్యూలు ముసాయిదాలోని లొసుగులే ఫిరాయింపులకు తావిస్తున్నాయి. ముఖ్యంగా మూకుమ్మడి ఫిరాయింపులకు అవి అవకాశమిస్తున్నాయి. ఎవరైనా చట్టసభ సభ్యులు తమ పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నా, లేదా పార్లమెంటు లోగాని, రాష్ట్రాల అసెంబ్లీలోగాని సొంత పార్టీ ఆదేశాలకు వ్యతిరేకంగా ఓటు వేసినప్పుడు పదో షెడ్యూలు ప్రకారం అనర్హత వేటు పడుతుంది. స్వతంత్ర ఎంపీలు లేదా ఎమ్మెల్యేలు ఎన్నికైన తరవాత ఏదైనా రాజకీయ పార్టీలో చేరితే అనర్హతకు గురవుతారు. కానీ- స్పీకర్, చైర్‌పర్సన్ దగ్గర అనర్హత వేటుకు సంబంధించిన పిటిషన్లు చాలాకాలం పెండింగ్‌లో ఉండిపోతున్నాయి. ఫిరా యింపుల నిరోధక చట్టంలో రెండు మినహాయింపులున్నాయి.

# వందో టెస్ట్ కు రెడీ అవుతున్న ఇస్రో

నెల్లూరు, డిసెంబర్ 20(భారత శక్తి):

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఒకప్పుడు సైకిల్‌పై రాకెట్లను తీసుకెళ్లి ప్రయోగాలను చేపట్టింది. అంతరిక్ష ప్రయోగాల్లో దిగ్గజాలు అయిన రష్యా, అమెరికా లాంటి దేశాలు మన ఇస్రోను అవహేళన చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇపుడు అదే రష్యా, అమెరికా దేశాలకు చెందిన కీలక ఉపగ్రహాలను నింగిలోకి ప్రవేశ పెట్టే స్థాయికి ఇస్రో చేరుకుంది. ఐదేళ్ల క్రితం వరకు చిన్నచిన్న ఉపగ్రహాలను మాత్రమే ప్రయోగించే సామర్థ్యం ఉన్న ఇస్రో, ఇప్పుడు అత్యంత భారీ ఉపగ్రహాలను సైతం అంతరిక్షంలోకి ప్రవేశపెట్టే సామర్థ్యమున్న రాకెట్‌ను తయారు చేసింది. మరి కొన్ని రోజుల్లో ఈ మహా బాహుబలి రాకెట్ ప్రయోగం జరగనుంది. ఇస్రో చేపడుతున్న ప్రయోగాల్లో ఇది నూరవది. ఈ సందర్భంగా అత్యంత భారీ రాకెట్‌ను ప్రయోగించనుంది ఇస్రో. ఇస్రో ప్రస్థానంలో మరో మైలు రాయిని దాటేందుకు కౌంట్ డౌన్ షురూ అయింది.. డిసెంబర్ 24వ తేదీన జరిగే ఒఎం 3 ప్రయోగంతో ఇస్రో సెంచరీ కొట్టనుంది. అమెరికా-భారత్ సంయుక్తంగా చేపడుతున్న ప్రయోగం ఇది. ఇస్రో చేపడుతున్న వందో ప్రయోగమే కాకుండా ఇంకా ఈ లాంచ్ ద్వారా ఇస్రో కొత్త రికార్డు కొట్టబోతోంది. 24వ తేదీన శ్రీహరికోట నుంచి ఈ మెగా బాహుబలి రాకెట్ ప్రయోగం జరగనుంది. ఇస్రో చేపడుతున్న ప్రయోగాల్లో అత్యంత భారీ రాకెట్ మాత్రమే కాదు.. ఇది ఇస్రో చేపడుతున్న ప్రయోగాల్లో ఇది నూరవది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో కీలక ప్రయోగానికి సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి బ్లూబర్డ్?6 ప్రయోగం జరగనుంది. ఈ ఉపగ్రహాన్ని రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపనున్న బ్లూబర్డ్ శాటిలైట్. భారత్?అమెరికా సంయుక్తంగా ఈ ప్రయోగాన్ని చేపడుతున్నాయి. ఇస్రో రాకెట్ ప్రయోగ తేదీ డిసెంబర్ 24 గా ప్రకటించింది. ఎల్‌వీఎమ్-3ఎం 6 రాకెట్ ప్రయోగానికి చాలా ప్రత్యేకత ఉంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ వద్ద రెండు టన్నుల బరువున్న ఉపగ్రహాలను మాత్రమే నింగిలోకి ప్రవేశ పెట్టగలిగేది. అంతకంటే బరువైన ఉపగ్రహాలను




కక్ష్యలోకి పంపాలంటే ఫ్రెంచ్ గయా, రష్యా లాంటి దేశాల నుంచి ఆదేశాల సహకారంతో ఉపగ్రహాలను ప్రవేశపెట్టేది ఇస్రో. ఇస్రో ఈ పరిస్థితులను అధిగమించింది. సరికొత్త వాహక నౌకను తయారు చేసింది.. 4 టన్నుల బరువు ఉన్న ఉపగ్రహాలను సైతం నింగిలోకి తీసుకెళ్లే సామర్థ్యం కలిగిన రాకెట్ ను తయారు చేసి సక్సెస్ చేసింది. ఈ రాకెట్ ను బాహుబలి రాకెట్ గా పిలిచేవారు. ఇప్పుడు అంతకు మించి అన్నట్లు ఇంకా చెప్పాలంటే బాహుబలి-2 రాకెట్ అన్నట్లుఅప్‌గ్రేడ్ అయ్యింది. 6.5 టన్నుల బరువున్న అమెరికాకు చెందిన బ్లూ బర్డ్ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశ పెట్టనుంది. ప్రయోగ సమయం 24 ఉదయం 8.50 గంటలకు ఉంటుందని ఇస్రో అధికారికంగా ప్రకటించింది. టెక్సాస్ కేంద్రంగా పనిచేసే ం స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించిన బ్లూబర్డ్ శ్రేణి ఉపగ్రహం ప్రపంచవ్యాప్తంగా నేరుగా మొబైల్ బ్రాడ్ బ్యాండ్ సేవలను మెరుగ్గా అందించేందుకు ఈ బ్లూ బర్డ్ శాటిలైట్‌ను రూపొందించారు. ఈ ఉపగ్రహం హై బ్యాండ్‌విడ్త్ నెట్‌వర్క్ అందించే సామర్థ్యం కలిగి ఉంటుంది. భూమిపై పనిచేస్తున్న మొబైల్ నెట్‌వర్క్ సేవలకు లైసెన్స్ స్పెక్ట్రమ్ ద్వారా అనుసంధానమై సేవలను విస్తరించేలా ఈ వ్యవస్థ పని చేస్తుంది. అక్టోబరు 19న అమెరికా నుంచి బ్లూబర్డ్-6 ఉపగ్రహం శ్రీహరికోటకు చేరి అనుసంధాన పనులు, ఇంధన నింపుదల, తుది తనిఖీల పరిశీలనలు శాస్త్రవేత్తలు విజయవంతంగా పూర్తి చేశారు. ఇతర ఉపగ్రహాల కంటే మూడున్నర రెట్లు పెద్దదిగా, సుమారు పది రెట్లు అధిక డేటా సామర్థ్యంతో పనిచేయనుంది. ఇదే రాకెట్ ద్వారా భారత్ చేపట్టనున్న గగన్యాన్ ప్రాజెక్టు ద్వారా వ్యోమగాములను అంతరిక్షంలోకి తీసుకెళ్లనుంది ఇస్రో. ఇస్రో చేపడుతున్న ప్రయోగాల్లో వందవది కావడంతో ఇస్రో శాస్త్రవేత్తల తోపాటు మాజీ శాస్త్రవేత్తల్లో కూడా ఇస్రో ఘనత అనే గర్వం కనబడుతోంది..

# దువ్వాడ... ఇప్పుడు బోరుగడ్డ



గుంటూరు,డిసెంబర్ 20(భారత శక్తి):

లేట్‌గా అయినా లేటెస్ట్‌గా" అనే డైలాగ్ సినిమాల్లో వినడానికి బాగుంటుంది. కానీ రాజకీయాల్లో మాత్రం ఆలస్యం అంటే భారీ మూల్యం చెల్లించాల్సిన పరిస్థితి వస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా వైసీపీ రాజకీయాల విషయంలో ఈ మాట మరింతగా వినిపిస్తోంది. ఇప్పటి రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. సోషల్ మీడియా యుగంలో ప్రతి క్షణం కీలకమైంది. ఏ అంశం వచ్చినా వెంటనే స్పందించాలి, స్పష్టత ఇవ్వాలి. కానీ వైసీపీ ఇంకా పాత తరహా రాజకీయాలకే పరిమితమైందన్న విమర్శలు పెరుగుతున్నాయిప్రజలకు అన్నీ తెలుసు, కాలమే అన్నీ తేలుస్తుంది అన్న భావనతో ముందుకు వెళ్లడం ఇక పనిచేయదని చాలామంది అంటున్నారు. ఏ విషయం అయినా జనాలకు పదే పదే వివరించాల్సిన అవసరం ఉందని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. ఈ విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుసరిస్తున్న విధానం సరైనదని ఆయన అనుచరులే కాదు, రాజకీయ ప్రత్యర్థులూ ఒప్పుకుంటారు. ఒకసారి చెప్పితే కొద్దిమందికే చేరుతుంది, అదే విషయాన్ని పదిసార్లు, వందసార్లు చెప్పితే అందరికీ చేరుతుందన్నది చంద్రబాబు మార్క్‌గా చెబుతారు. ఆయన మాట్లాడేది ఇప్పటికే విన్నవారి కోసం కాదు, వినని వారి కోసం అన్న మాట రాజకీయ వర్గాల్లో ప్రసిద్ధి చెందింది. అయితే ఈ తరహా కమ్యూనికేషన్ స్ట్రాటజీ వైసీపీకి ఇంకా పూర్తిగా అలవడలేదని అంటున్నారు.

నిర్ణయాలు తీసుకోవడంలోనూ వైసీపీ ఆలస్యం చేస్తోందన్న అసంతృప్తి పార్టీ లోపలే ఉంది. టీడీపీపై ఏదైనా విమర్శ వచ్చినా ఆ పార్టీ వెంటనే స్పందిస్తుందన్న అభిప్రాయం ఉంది. కానీ వైసీపీ మాత్రం చాలాసార్లు మౌనం పాటించి, చివరకు నష్టపోయిందని కొందరు నేతలే బహిరంగంగా చెబుతున్నారు. ఇలా సైలెంట్‌గా ఉండటం వల్ల ఆరోపణలే నిజాలుగా మారిపోయాయని, దాని వల్ల పార్టీకి ఇమేజ్ డ్యామేజ్ జరిగిందని ఇప్పుడు గ్రహిస్తున్నారట. బోరుగడ్డ అనిల్ కుమార్ వ్యవహారం ఇందుకు ఉదాహరణగా చెబుతున్నారు. ఆయన తాను వైసీపీ వ్యక్తిననేలా ప్రవర్తిస్తూ సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యర్థి నేతలను తీవ్రంగా టార్గెట్ చేసిన పోస్టులు ఉన్నప్పటికీ, అప్పట్లో పార్టీ స్పందించలేదన్న విమర్శలు వచ్చాయి. చాలా ఆలస్యంగా "అతనికి పార్టీతో సంబంధం లేదు" అని వైసీపీ ప్రకటన ఇవ్వడం వల్ల అప్పటికే నెగిటివిటీ పార్టీకి అంటుకుపోయిందని చర్చ సాగుతోంది. ఇలాగే శ్రీకాకుళం జిల్లాకి చెందిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ విషయంలోనూ పార్టీ ఆలస్యంగానే చర్యలు తీసుకుందని అంటున్నారు. ఆయన వ్యక్తిగత వ్యవహారాలు వివాదంగా మారినా, చాలా కాలం పాటు స్పందించలేదన్న విమర్శ ఉంది. సస్పెండ్ చేసినప్పటికీ, ఇప్పటికీ ఆయన తాను పార్టీ నేతనే అన్నట్లుగా వ్యవహరించడం వల్ల ప్రత్యర్థులు వైసీపీనే టార్గెట్ చేస్తున్నారట. ఈ నేపథ్యంలో దువ్వాడ వ్యవహారంపై మరో స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని పార్టీ ఆలోచనలో ఉందని సమాచారం. మొత్తంగా చూస్తే, "మాకు సంబంధం లేదు" అని చెప్పాల్సిన జాబితా వైసీపీకి చాలా పెద్దదిగా మారుతోందన్న సెటైర్లు వినిపిస్తున్నాయి. రాజకీయాల్లో ఆలస్యం ఎంత ప్రమాదకరమో ఇప్పుడు అయినా పార్టీ గ్రహిస్తుందా? అన్న ప్రశ్న మాత్రం మిగిలే ఉంది.

============

# జగన్ గ్రాఫ్ వీకైందా...

విజయవాడ,డిసెంబర్ 20(భారత శక్తి):

మరి కొద్ది రోజుల్లో 2025 సంవత్సరం ముగియనుంది. క్యాలెండర్‌లో మరో పేజీ తిప్పడానికి సమయం దగ్గర పడుతుండటంతో రాజకీయ వర్గాల్లో ఈ ఏడాది గమనంపై చర్చ మొదలైంది. ఒక రకంగా చెప్పాలంటే 2025 రాజకీయంగా ఎక్కువగా ఒకే దిశలో సాగిందనే అభిప్రాయం వినిపిస్తోంది. ఈ



ఏడాది కూటమి ప్రభుత్వం రాజకీయంగా బలంగా కనిపించగా, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం పరిమితంగానే ప్రజల్లోకి వచ్చారు అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారుజగన్ ఈ ఏడాది ఎక్కువగా రైతుల సమస్యలపై దృష్టి పెట్టారు. పంట నష్టాలు, ధరల సమస్యలు ఎదుర్కొంటున్న రైతులను పరామర్శిస్తూ వారి పక్షాన నిలుస్తామని భరోసా ఇచ్చారు. అలాగే తమ పార్టీ నేతలు అరెస్టులు ఎదుర్కొన్న సందర్భాల్లో జైలులో ములాఖత్ ద్వారా కలుసుకుని, ఆ తర్వాత కొంతకాలం ప్రజల మధ్య కనిపించారు. అయితే ఆయన పర్యటనలు ఎక్కువగా గుంటూరు , విజయవాడ పరిసర ప్రాంతాలకే పరిమితమయ్యాయని పార్టీ వర్గాలు స్వయంగా చెబుతున్నాయి. 2025 చివర్లో జగన్ చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమంగా విజయవాడలోని జోజినగర్ ఘటన. అక్కడ 42 ప్లాట్లు కూల్చివేతకు గురైన బాధితులను ఆయన స్వయంగా పరామర్శించారు. బాధిత కుటుంబాలకు వైసీపీ అండగా ఉంటుందని, అవసరమైతే న్యాయ సహాయం కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు చేశారు. చాలా కాలం తర్వాత ఆయన నేరుగా ప్రజల్లోకి వచ్చారని కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. ఇటీవల పులివెందుల లో రైతులను కలిసి వారి పొలాల్లోకి వెళ్లడం, మోత్వా తుఫాను సమయంలో ఉమ్మడి కృష్ణా జిల్లా మచిలీపట్నం పర్యటన కూడా ఈ ఏడాది జగన్ చేసిన ముఖ్యమైన కార్యక్రమాలుగా చెప్పవచ్చు. అలాగే విశాఖ జిల్లా నర్సీపట్నం లో ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రైవేటీకరించవద్దంటూ నిర్వహించిన కార్యక్రమం, మాకవరపాలెం లో నిర్మించిన కళాశాల సందర్శన కూడా రాజకీయంగా ప్రాధాన్యం పొందాయి. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం లో మామిడి రైతుల సమస్యలు, నెల్లూరు జిల్లా పర్యటన కూడా ఆయన 2025లో చేసిన కార్యక్రమాల్లో భాగమేఈ ఏడాది మిగిలిన రోజుల్లో జగన్ మరిన్ని పెద్ద కార్యక్రమాలు చేపట్టే అవకాశాలు తక్కువే. కానీ 2026లో మాత్రం ఆయన పూర్తిగా ప్రజల్లోనే ఉంటారని పార్టీ స్పష్టం చేస్తోంది. జనంతో మమేకమయ్యేలా విస్తృత కార్యాచరణకు వైసీపీ నాయకత్వం సిద్ధమవుతోందని సమాచారం. మొత్తం మీద 2025 చివర్లో జరిగిన విజయవాడ పర్యటన జగన్ రాజకీయ ప్రయాణంలో ఒక కీలక మలుపుగా కనిపిస్తోందని విశ్లేషకులు అంటున్నారు. కొత్త ఏడాదిలో వైసీపీ అడుగులు ఏ దిశగా పడతాయో అన్న ఆసక్తి రాజకీయ వర్గాల్లో పెరుగుతోంది.

# పాకిస్తాన్ కంటే బంగ్లాదేశ్ తోనే ముప్పు

న్యూఢిల్లీ, డిసెంబర్ 20(భారత శక్తి):

మన దేశానికి అతిపెద్ద శత్రువు పాకిస్తాన్.. ఆ దేశం నుంచే మనకు ముప్పు పొంచి ఉంది. సరిహద్దుల్లో పాకిస్తాన్ వెంటనే మన భద్రతా దళాలు నిత్యం గస్తి కాస్తుంటాయి. అయితే పాకిస్తాన్ నుంచి కాకుండా, మనకు ప్రధాన ముప్పు బంగ్లాదేశ్ నుంచి పొంచి ఉందని పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ హెచ్చరించింది.. బంగ్లాదేశ్ లో విముక్తి యుద్ధం తర్వాత అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయని.. అది భారతదేశానికి అతిపెద్ద ఇబ్బందిగా మారుతోందని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ హెచ్చరించిందికాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు శశిధరూర్ నేతృత్వంలోని ప్యానెల్ బంగ్లాదేశ్ లో చోటు చేసుకుంటున్నా రాజకీయ మార్పులు, చైనా, పాకిస్తాన్ నుంచి పెరుగుతున్న రకరకాల ప్రభావాలు, పాకిస్తాన్ ప్రధానమంత్రి షేక్ హసీనా తన పదవి కోల్పోవడం.. ఈ పరిణామాలపై భారత జాగ్రత్తగా ఉండాలని పార్లమెంటరీ కమిటీ హెచ్చరించింది. బంగ్లాదేశ్ విషయంలో భారత్ తన వ్యూహాన్ని మరోసారి సమీక్షించుకోవాలని సూచించింది. "1971లో అనేక సవాళ్ళు ఎదురయ్యాయి. ఈ క్రమంలో అవి ఒక కొత్త ఆవిర్భావానికి దారితీసాయి. ఇప్పుడు ఆ సవాల్ మరింత తీవ్రంగా మారింది.. తరాల మధ్య అంతరం ఏర్పడిన నేపథ్యంలో రాజకీయ వ్యవస్థలో మార్పు కావాల్సిందే. భారతదేశం ఇప్పుడు ఈ విషయాల గురించి ఆలోచించాలని" పార్లమెంటరీ కమిటీ సూచించింది. అంతేకాదు పాకిస్తాన్ తో బంగ్లాదేశ్ సాగిస్తున్న సంబంధాలు, బంగ్లాదేశ్ లో చిన్న పెడుతున్న పెట్టుబడులు ఆందోళన కలిగిస్తున్నాయని పార్లమెంటరీ కమిటీ హెచ్చరించింది.. ఓనీనిణశ్రీజీ జూనీతీబి, లాల్మో నిర్హాట్ ఎయిర్ బేస్, పెకువా జలాంతర్ గామే స్థావరం వంటి విషయాలను పార్లమెంటరీ కమిటీ ప్రముఖంగా ప్రస్తావించింది.

# పార్టీ, ప్రభుత్వంపై దృష్టి



విజయవాడ, డిసెంబర్ 20(భారత శక్తి):

డిప్యూటీ సీఎంగా, పలు శాఖలకు మంత్రిగా బాధ్యత నిర్వహిస్తూ..మరోవైపు జనసేన పార్టీ అధినేతగా..తన మార్క్ డెసిషన్స్ తీసుకుంటున్నారు పవన్ కల్యాణ్. ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత జనసేన పార్టీని గ్రౌండ్ లెవల్‌లో మరింత బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎన్నికల్లో సాధించిన అఖండ విజయాన్ని కేవలం అధికారానికే పరిమితం చేయకుండా, పార్టీ క్యాడర్‌ను గ్రౌండ్ నుంచి పటిష్టం చేసి..తిరుగులేని శక్తిగా మార్చాలన్న వ్యూహంతో ఉన్నారటఈ క్రమంలోనే ఈ నెల 22న మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో భారీ స్థాయిలో ఒక కీలక సమావేశం నిర్వహించబోతున్నారు. ఈ మీటింగ్‌లో ఇటీవల నామినేటెడ్ పదవులు పొందిన నేతలకు ప్రాధాన్యత ఇస్తూ, పార్టీ భవిష్యత్ కార్యాచరణను సిద్ధం చేయనున్నారు. ఇప్పటికే పవన్ కల్యాణ్ ఫైవ్ మెన్ కమిటీ ప్రపోజల్ తెచ్చారు. తన నియోజకవర్గం పిఠాపురం నుంచే ఐదుగురు సభ్యుల టీమ్ కాన్సెప్ట్‌ను అమలు చేస్తున్నారు. 22న పార్టీ కీలక సమావేశం ఉన్న నేపథ్యంలో..పవన్ ఎమ్మెల్యేలతో వన్ టు వన్ భేటీ అవడం ఆసక్తికరంగా మారింది. తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో పవన్ ఒక్కొక్కరితో ప్రత్యేకంగా భేటీ అయి వివిధ అంశాలపై డిస్కస్ చేశారు. ఇప్పటివరకు నియోజక వర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్స్ వివరాలు, నియోజకవర్గంలో ఉన్న సమస్యలతో పాటు పార్టీ కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. ఎమ్మెల్యేలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కూడా ఆదేశించారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంపై స్పెషల్ ఫోకస్ పెట్టాలని సూచించారు. కూటమి పార్టీలు టీడీపీ, బీజేపీ నేతలతో కలుపుకుని పోవాలని డైరెక్షన్స్ ఇచ్చారట. సేమ్‌టైమ్ పార్టీ బలోపేతం కోసం చర్యలు తీసుకోవాలని చెప్పారట. కూటమిలోనే ఉంటూ సొంతంగా మరింత బలపడేందుకు ప్రయత్నించాలని ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారట పవన్. అధికారంలోకి వచ్చి 18 నెలలు అయిపోవడంతో..పార్టీ నిర్మాణంపై కాన్సన్‌ట్రేట్ చేయాలని భావిస్తున్నారట పవన్ కల్యాణ్. రాబోయే ఎన్నికల నాటికి గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్యాడర్, లీడర్ల బలోపేతం..ఎక్కడికక్కడ స్ట్రాంగ్ లీడర్లు..సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే కార్యకర్తలను తయారు చేసుకోవాలని ఫిక్స్ అయిపోయారట. జనసేన బలమైన ప్రాంతీయ పార్టీగా నిలదొక్కుకునేలా వ్యూహాలు, యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారట. అందులో భాగంగా నామినేటెడ్ పదవులు పొందిన నేతలతో భేటీ..ఎమ్మెల్యేలతో వన్ టు వన్ మీటింగ్ పెడుతున్నారని అంటున్నారు. త్వరలో నియోజకవర్గ స్థాయిలో క్యాడర్, లీడర్లకు శిక్షణా తరగతులు కూడా నిర్వహించే ఆలోచనలో కూడా ఉన్నారు. ఏదైనా బిజీ షెడ్యూల్‌లో కూడా పవన్ పార్టీ కోసం టైమ్ కేటాయిస్తుండటంతో..జనసేన కార్యకర్తలు ఫుల్ హ్యాపీగా ఫీల్ అవుతున్నారట.

సంఘ్ తరహాలో...

జనసేన ద్వారా పది కాలాలపాటు రాజకీయం చేయాలని భావిస్తు న్నారు పవన్ కల్యాణ్. అందుకే అధికారం కోసం గట్టిగానే పోరాటం చేశారు. దాదాపు 10 ఏళ్లు పోరాడారు. ఎన్నెన్నో కష్టాలను అధిగమించారు. మరెన్నో అవమానాలు తట్టుకొని పార్టీని నడపగలిగారు. అయితే ఇప్పుడు వచ్చిన అధికారం మూలంగా మరింత బాధ్యతగా వ్యవహరించాలని భావిస్తున్నారు. తాను ఒక్కడినే కాదు.. తన పార్టీ ద్వారా పదవులు అందుకున్న వారంతా అంతే బాధ్యతగా ఉండాలని అనుకుంటున్నారు. వారితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దిశ నిర్దేశం చేయాల నుకుంటున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే బిజెపిని ఫాలో అయినట్టు కనిపిస్తున్నారు. బిజెపి నిర్మాణం ఒక పద్ధతి ప్రకారం ఉంటుంది. మిగతా రాజకీయ పార్టీలకు భిన్నంగా ఉంటుంది. అక్కడ ప్రతి ఒక్కరూ పార్టీని ప్రేమిస్తారు. అందుకు తగ్గట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తారు.

# బహిష్కరణ వెనుక వ్యూహం....



కడప, డిసెంబర్ 20(భారత శక్తి):

అడ్మినిస్ట్రేషన్ విషయంలో చంద్రబాబు ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో చెప్పక్కర్లేదు. వ్యవస్థ తన పని తాను చేసుకుపోవాలి..అంతా సిస్టమ్ ప్రకారం జరగాలని కోరుకునే నేత. అలాంటి చంద్రబాబు ఈ సారి ఏపీలో పవర్‌లోకి వచ్చాక..అంతా సెట్‌రైట్ చేసే ప్రయత్నం చేస్తున్నారట. రౌడీయిజం, గూండాయిజం, గంజాయి బ్యాచ్ అరాచకాలు, దందాలు, సెటిల్‌మెంట్లకు చెక్ పెట్టే స్కెచ్ వేస్తున్నారు. ఈ క్రమంలోనే మొన్న కలెక్టర్ల సదస్సులో శాంతి భద్రతలపై సమీక్షించారు సీఎం చంద్రబాబు. రౌడీ షీటర్లపై ఉక్కుపాదం మోపేందుకు ఏ మాత్రం వెనకాడొద్దని ఆదేశించారు. వింటే విన్నారు. గతం గతః అని సెట్‌రైట్ అయితే ఓకే. కాదు కూడదంటే..ఎవర్నీ వదిలిపెట్టొద్దని.. నోటోరియస్ రౌడీషీటర్లను అవసరమతే రాష్ట్ర బహిష్కరణ చేయాలని చంద్రబాబు పోలీస్ అధికారులకు సూచించారు. అయితే సీఎం చంద్రబాబు ఆదేశాలతో ప్లాన్ ఆఫ్ యాక్షన్ రెడీ చేసే పనిలో ఉన్నారట పోలీస్ అధికారులు. ఏపీలో దాదాపు 9 వేల మంది రౌడీ షీటర్లు ఉండగా..అందులో ఎక్కువ మంది పట్టణాల్లోనే ఉంటున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. అయితే సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యల చుట్టూ చర్చ జరుగుతోంది. రౌడీ షీటర్లను రాష్ట్రం నుంచి రౌడీల బహిష్కరించడం సాధ్యమేనా అన్న డిస్కషన్ మొదలైంది. కత్తిపోట్లు, హత్యాయత్నం, వేధింపుల కేసులు 'ఓ' కేటగిరీలో ఉండగా.. ః-కేటగిరిలో వరుస దొంగతనాలు, మద్యం, డ్రగ్స్ రాకెట్లు, గ్యాంగ్ దాడులు ఉన్నాయి. ఇక అ-కేటగిరిలోడ్రగ్స్ స్మగ్లింగ్, అక్రమ బియ్యం సప్లై చేసే నేరస్తులు ఉన్నారు. రౌడీ షీటర్లలో ఎక్కువ మంది పొలిటికల్ లీడర్లు, మద్యం వ్యాపారులు ఉన్నట్లు కూడా అంచనాలు ఉన్నాయి. దాదాపు 15వందల మంది వరకు కరుగుడట్టిన నేరస్తులు ఉన్నారని పోలీసులు ఐటెండిఫై చేశారట. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి జిల్లాల్లో రిపీటెడ్‌గా నేరాలు చేసే వారిపై పీడీ యాక్ట్ పెట్టేందుకు కూడా రెడీ అవుతోందట పోలీస్ శాఖ. రౌడీలు అనే వారు రాష్ట్రంలో ఉండేందుకు వీళ్లేదంటున్నారు సీఎం చంద్రబాబు. అవసరమైతే నోటోరియస్ రౌడీలను రాష్ట్రం నుంచి పంపించేందుకు కూడా వెనుకాడొద్దని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే రాష్ట్ర బహిష్కరణ చేయాలని ఆర్డర్స్ పాస్ చేశారు. జిల్లాలో ప్రొఫెషనల్ రౌడీలను గుర్తించి వార్నింగ్ ఇచ్చి..వినకపోతే పీడీ యాక్ట్ పెట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. శాంతిభద్రతల విషయంలో జీరో టాలరెన్స్, లా అండ్ ఆర్డర్ విషయంలో సీరియస్‌గానే ఉంటామన్నారు. అయితే ప్రజా ఉద్యమాలు చేసిన లీడర్లపై పలు కేసులు ఉండటం..కొందరు రాజకీయ నేతలపై కూడా రౌడీషీట్లు నమోదై ఉండటంతో..ఏపీ సీఎం వ్యాఖ్యలు.. రౌడీషీటర్ల బహిష్కరణ అంశం చర్చకు దారితీస్తోంది. పలు పార్టీలతో సంబంధం ఉన్నోళ్లు, రాజకీయ ప్రేరేపిత కేసులతో సతమతం అవుతున్న వారిని కావాలని ఇంకా ఇబ్బంది పెట్టే ప్రయత్నం జరగొచ్చన్న టాక్ మొదలైంది. తమ మాట వినని రౌడీషీటర్లను రాష్ట్రం నుంచి బహిష్కరిస్తే పరిస్థితి ఏంటన్న క్వశ్చన్ రేజ్ అవుతుంది. సేమ్‌టైమ్ రౌడీషీటర్లలో చాలామందికి ఏదో ఒక పార్టీలోని కీలక నేతలతో సంబంధాలు ఉన్నాయన్నది ఓపెన్ సీక్రెట్. అప్పుడు అధికార పార్టీకి అనుకూలంగా ఉండేవారిని సేవ్ చేసి..ప్రతిపక్ష పార్టీ సానుభూతిపరులను రాష్ట్ర బహిష్కరణ చేసే అవకాశాలు లేకపోలేదంటూ డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. అదే కనుక జరిగితే..రౌడీ షీటర్ల బహిష్కరణ అంశం పొలిటికల్ కాంట్రవర్సీకి..రాజకీయ రచ్చకు దారి తీయడం పక్కా అన్న ఒపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయి. ఏపీ సర్కార్ రౌడీ షీటర్లను బహిష్కరిస్తుందా.? రాష్ట్రం నుంచి ఎంత కాలం బహిష్కరించే అవకాశం ఉంటుంది.? రౌడీషీటర్ల బహిష్కరణ ప్రభుత్వ డెసిషనా? న్యాయస్థానాల నిర్ణయమేనా? అనేది వేచి చూడాలి.

# హోం టార్గెట్‌గా పవన్

విజయవాడ, డిసెంబర్ 20(భారత శక్తి):

జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పోలీసు వ్యవస్థపై కొన్ని వ్యాఖ్యలు చేశారు. విశాఖలో కొంత మంది వచ్చి దాడి చేస్తే పోలీసులు పట్టించుకోలేదన్నారు. శాంతిభద్రతల విషయంలో ఎస్పీలు కఠినంగా ఉండాలన్నారు. వృద్ధి రేటు సాధించడానికి లా అండ్ ఆర్డర్ చాలా ముఖ్యమన్నారు. గతంలో జరిగిన కలెక్టర్ల సమావేశంలో స్మగ్లింగ్, గంజాయి రవాణా , శాంతిభద్రతల అంశాలను ప్రస్తావించారు. అధికారులు నిస్సహాయత వ్యక్తం చేస్తే సామాన్యుడు ఎవరి వద్దకు వెళ్తాడు?" అని నిలదీశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మూడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినా స్మగ్లింగ్ ఆగకపోవడంపై ఆయన పోలీసు ఉన్నతాధికారుల బాధ్యతను ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ ప్రధానంగా పోలీసు శాఖలోని 'నిర్లిప్తత'ను ఎండగడుతున్నారు. గత ప్రభుత్వం నుంచి వచ్చిన పద్ధతులను ఇంకా కొందరు అధికారులు పాటిస్తున్నారని, నిందితుల అరెస్టు విషయంలో కులమతాలను చూడటం ఏంటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల మౌనం వల్లే వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అధికారులు పాత ధోరణిలోనే ఉండటాన్ని ఆయన సహించలేకపోతున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో మహిళలపై వస్తున్న అసభ్యకర పోస్టుల విషయంలో పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబడుతున్నారు. పవన్ కల్యాణ్ ఇలా సొంత కూటమిలోని హోంశాఖను టార్గెట్ చేయడం వెనుక రెండు ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. మొదటిది, ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అంచనాలను అందుకోవడంలో పోలీసులు విఫలమైతే, ఆ నింద మొత్తం కూటమి ప్రభుత్వంపై పడుతుందనే ఆందోళన. రెండోది, ప్రశ్నించే గొంతుకగా తన 'జనసేన' ఇమేజ్‌ను కాపాడుకుంటూనే, పరిపాలనలో చురుకైన మార్పులు తీసుకురావాలని అధికారులపై ఒత్తిడి పెంచడం అని జనసేన వర్గాలు భావిస్తున్నాయి. కలెక్టర్ల సదస్సులో పవన్ చేసిన వ్యాఖ్యలు ఏపీ రాజకీయాల్లో మరోసారి వేడిని పెంచాయి. తాను కేవలం పంచాయతీరాజ్ మంత్రిని మాత్రమే కాదు, రాష్ట్ర బాధ్యత ఉన్న డిప్యూటీ సీఎంని అనే సంకేతాన్ని ఆయన బలంగా పంపారు. పోలీసు వ్యవస్థలో మార్పు రాకుంటే పవన్ కల్యాణ్ మరింత దూకుడుగా వ్యవహరించే అవకాశం ఉందని తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. అయితే పవన్ కల్యాణ్ సూచనలను హోంమంత్రి పాజిటివ్ గా తీసుకుంటున్నారు. డిప్యూటీ సీఎంగా పవన్ కు అలా సూచించే అధికారం ఉందని అంటున్నారు.

# ఏపీలో భారీగా జాబ్ కార్డులు రద్దు

ఒంగోలు,డిసెంబర్ 20(భారత శక్తి):

ఏపీలో ఉపాధి హామీ కూలీలకు భారీ షాక్ తగిలింది. రాష్ట్రంలో ఉపాధి హామీ జాబ్ కార్డులు భారీగా రద్దయ్యాయి. అక్టోబర్ పది నుంచి నవంబర్ 14 మధ్య కాలంలో ఐదు వారాలలో సుమారుగా 11 లక్షల జాబ్ కార్డులు తొలగించినట్లు అధికారులు వెల్లడించారు. దేశంలోనే అత్యధికంగా జాబ్ కార్డులు రద్దైన రాష్ట్రం ఏపీయేనని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రెండో స్థానంలో ఉన్న తెలంగాణలో లక్షలోపు జాబ్ కార్డులు రద్దుకాగా.. ఏపీలో ఈ సంఖ్య ఏకంగా11 లక్షలుగా ఉండటం గమనార్హం. ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి హామీ కూలీలకు భారీ షాక్. ఏపీలో ఉపాది హామీ పథకం జాబ్ కార్డులు భారీగా రద్దయ్యాయి. 2025 -26 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో సుమారుగా 18.38 లక్షల జాబ్ కార్డులు రద్దయ్యాయి. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలోనే ఎక్కువగా జాబ్ కార్డులు రద్దు కావటం గమనార్హం.


**దక్షిణ మధ్య రైల్వే**

Follow us on @SCRailwayindia
ద.మ రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్ website :

**Tender No.:GTL-EM-65-2025-26, Dated : 18-12-2025** PUB/1623

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ / నిర్వహణ / గుంతకల్లు వారు ఈ క్రింది పనులకు (ఆన్‌లైన్) ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

టెండర్ సంఖ్య : GTL-EM-65-2025-26 యొక్క సంబంధిత ఉత్పత్తులు

పనిపేరు : గుంతకల్ విభాగం : ప్రతిపాదిత విద్యుత్ ADEE/M/GTL సబ్-డివిజన్‌లోని స్టేషన్లు, సర్వీస్ భవనాలు మరియు గూడ్స్ షెడ్‌లకు మరమ్మత్తులు. అంచనా వ్యయం : రూ.1,29,73,258.54

ముగింపు తేదీ మరియు సమయం : 09.01.2026 మధ్యాహ్నం 3.00 గంటలకు

టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కోసం http://www.ireps.gov.in లాగిన్ అవ్వండి. టెండర్ యొక్క దిద్దుబాటు పత్రాలు, ఏదైనా ఉంటే, ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడతాయి

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్**

**E-Tender Notice No.: GNT/E.22/TrD/2025-26, Dated : 18-12-2025** PUB/1624

క్రింది పనుల కోసం కాంట్రాక్టర్ల నుండి ఈ-టెండర్లను క్రింది సంతకం చేసిన వారు 19.01.2026న మధ్యాహ్నం 3.30 గంటల వరకు ఆహ్వానిస్తున్నారు.

క్రమసంఖ్య : 1. టెండర్ టైటిల్ : 1) గుంటూరు డివిజన్-2-లేన్ & 4 లేన్ల ROBs-5 సంఖ్యల నిర్మాణం, OHE మార్పులు మరియు 2) గుంటూరు డివిజన్‌పై భద్రతకు సంబంధించి కాంపోజిట్ ఇన్సులేటర్లను పింగాణీ ఇన్సులేటర్లతో భర్తీ చేయడం.
టెండర్ రిఫరెన్స్ నెం : GNT/E.22/TrD/2025-26, తేదీ:18.12.2025 అంచనా వ్యయం : రూ.2,64,15,330.47, ఇఎండి : రూ.2,82,100.00, టెండర్ ఫారం ధర : (తిరిగి చెల్లించబడదు) రూ.:లేదు.

ఇ-టెండర్లను తెరవడానికి గడువు తేదీని తరువాతి తేదీన సెలవు దినంగా ప్రకటిస్తే, టెండర్లు తదుపరి పని దినాన తెరువబడతాయి. ఏవైనా వివరణాత్మక సమాచారం కోసం 18.12.2025న లేదా ఆ తర్వాత 19.01.2025న 3.30 గంటల వరకు www.ireps.gov.in వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వండి. ఏదైనా తదుపరి కమ్యూనికేషన్/కొరిజెండమ్ ఈ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా మాత్రమే తెలియజేయబడుతుంది.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, గుంటూరు.**

**Notice Inviting E-Tender (through https://www.ireps.gov.in)** PUB/1625

భారత రాష్ట్రపతి తరపున CE/C-III/SC నిర్మాణం ఆర్గనైజేషన్, సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్, తరపున ఈ క్రింది పనులకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తోంది.

క్రమసంఖ్య : 1. టెండర్‌ను ఆహ్వానిస్తున్నట్లు నోటీసు సంఖ్య : PMS04-CAO-C-SC-2025, తేదీ : 12.12.2025. పనిపేరు : దక్షిణ మధ్య రైల్వే నిర్మాణ సంస్థ, దక్షిణ మధ్య రైల్వేలోని గుంతకల్ డివిజన్‌లోని
(1) గూడూరు మరియు రేణిగుంట స్టేషన్ల మధ్య ట్రిప్లింగ్ (2) తిరుపతి మరియు కాట్పాడి స్టేషన్ల మధ్య రెట్టింపు మరియు (3) యేర్పేడు మరియు పూడి స్టేషన్ల మధ్య బైపాస్ లైన్ ప్రాజెక్టులకు 60 నెలల కాలానికి ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సేవలు (PMS) అందించడానికి అథారిటీ ఇంజనీర్ నియామకం.
అంచనా వ్యయం : రూ.58,88,91,200.00, ఇఎండి : రూ.30,94,500.00, పూర్తి చేయు కాలం : 60 (అరవై) నెలలు. ప్రారంభ తేదీ మరియు సమయం:08.01.2026, 3.00 గంటలు.

క్రమసంఖ్య : 2. టెండర్‌ను ఆహ్వానిస్తున్నట్లు నోటీసు సంఖ్య : EPC-11-CAO-C-SC-2025, తేదీ : 08.12.2025. పనిపేరు : ఏపీలోని గుంటూరు-బీబీనగర్ సెక్షన్ డబ్లింగ్‌కు సంబంధించి విద్యుదీకరణ & సిగ్నలింగ్ పనులతో సహా బెల్లంకొండ స్టేషన్ & నల్లపాడు స్టేషన్ మధ్య ట్రాక్ డబ్లింగ్ కోసం దక్షిణ మధ్య రైల్వే (నిర్మాణ సంస్థ) ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ మరియు నిర్మాణం (EPC) ఒప్పందం. అంచనా వ్యయం : రూ.724,16,20,336.00, ఇఎండి : రూ.2,00,00,000.00, పూర్తి చేయు కాలం : 30 (ముప్పై) నెలలు. ప్రారంభ తేదీ మరియు సమయం:06.03.2026, 15.00 గంటలు.

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం, దయచేసి https://www.ireps.gov.in వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి.
2) టెండరుదారులు తమ ఆఫర్లను టెండర్ సమర్పణ వ్యవధిలో, అంటే టెండర్ ముగింపుకు ముందు పదిహేను రోజుల వ్యవధిలో ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు.
3) టెండర్‌దారులు టెండర్ సమర్పణ వ్యవధి ప్రారంభమయ్యే తేదీ వరకు ఏమైనా కొరిజెండా (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడినవి) కోసం గమనించాలి.

**చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, (కన్సల్టెంట్), సికింద్రాబాద్.**

**Tender No. 31_2025_26_ Sr.DEE_TRD_HYB, Dated : 19.12.2025** PUB/1627

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ /TRD/హైదరాబాద్ టెండర్ నెం : 31_2025_26, సీనియర్ DEE_TRD_HYB, తేదీ : 19.12.2025, ముగింపు తేదీ : 16.01.2026, 15.00 గంటలకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తోంది.

బిడ్డర్లు తమ అసలు/సవరించిన బిడ్లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు వ్యతిరేకంగా మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు అటువంటి మాన్యువల్ ఆఫర్లు స్వీకరించబడిన ఏవైనా విస్మరించబడతాయి.

క్రమసంఖ్య : 1. పని వివరణ : హైదరాబాద్ డివిజన్ - దివిటిపల్లి (DTP) & తలమడ్ల (TMD) ట్రాక్షన్ సబ్ స్టేషన్ (TSS) వద్ద 02 సంవత్సరాల కాలానికి TSS ఆపరేటర్ల (TSS యొక్క పర్యవేక్షణ & డేటా రికార్డింగ్) అవుట్ సోర్సింగ్. అంచనా వ్యయం : రూ.43,75,298.00, ఇఎండి : రూ.87,500.00, పూర్తి చేయు కాలం : 02 సంవత్సరాలు (24 నెలలు). ముగింపు తేదీ : 16.01.2026

వెబ్‌సైట్ వివరాలు : https://www.ireps.gov.in

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ / TRD/హైదరాబాద్**

**Open E-Tender Notice No.: B/E.EGS/16/2025-26, Dated : 18-12-2025** PUB/1626

భారత రాష్ట్రపతి తరపున క్రింద పేర్కొన్న తేదీన మధ్యాహ్నం 3.00 గంటల వరకు క్రింది పనుల కోసం క్రింద సంతకం చేసి వ్యక్తి ఈ-టెండర్‌ను ఆహ్వానిస్తున్నారు.

క్రమ సంఖ్య: 01. టెండర్ నెం: B/E.29/I/EGS/27/25-26, తేదీ:18.12.2025. పనిపేరు : విజయవాడ డివిజన్-అదనపు లిఫ్టుల ఏర్పాటు Sr.DEN/South డెన్/సౌత్ & సీనియర్ డెన్ / సెంట్రల్ అధికార పరిధిలోని అమృత్ స్టేషన్లకు 02 సంవత్సరాల తరువాత 10 సంవత్సరాల CAMC తో సహా సంవత్సరాల వారంటీ వ్యవధి : 14 సంఖ్యలు. పూర్తిచేయు కాలం : 6 నెలలు. అంచనా వ్యయం :రూ.4,52,40,462.26 EMD: రూ.3,76,200.00 టెండర్ ఫారం ధర : రూ.లేదు. ముగింపు తేదీ : 09.01.2026.

క్రమ సంఖ్య: 02. టెండర్ నెం: B/E.29/I/EGS/28/25-26, తేదీ:18.12.2025. పనిపేరు : విజయవాడ డివిజన్- Sr.DEN/East & Sr.DEN/South అధికార పరిధిలోని అమృత్ స్టేషన్లకు 02 సంవత్సరాల వారంటీ వ్యవధి తరువాత 10 సంవత్సరాల CAMC తో సహా సంవత్సరాల వారంటీ వ్యవధి : 15 సంఖ్యలు. పూర్తిచేయు కాలం : 6 నెలలు.
అంచనా వ్యయం :రూ.4,84,71,923.85 EMD : రూ.3,92,400.00 టెండర్ ఫారం ధర : రూ.లేదు. ముగింపు తేదీ : 09.01.2026.

1) టెండర్ ముగింపు తేదీకి ముందు www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి, ఏదైనా టెండర్‌కు సంబంధించిన ఏవైనా మార్పులు / కొరిజెండాలను గమనించాలని భావి టెండర్‌దారులకు సూచించబడింది.

**డివిజనల్ రైల్వే మేనేజర్/ ఎలక్ట్రికల్ / విజయవాడ**

**Tender Notice No.:51/2025, Dated : 19-12-2025 SUPPLY OF STORE ITEMS** PUB/1628

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్**

క్రింది టెండర్లు ఆన్‌లైన్‌లో ప్రవేశపెట్టబడ్డాయి. టెండరుదారులు www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో సమర్పించాలని అభ్యర్థించారు. టెండర్ వివరణ, Qty, EMD, SD వెబ్‌సైట్‌లో చూడవచ్చు. మాన్యువల్‌గా సమర్పించిన ఆఫర్లు అంగీకరించబడవు. పోస్ట్‌ద్వారా ఆఫర్లు స్వీకరించబడవు. టెండర్ ముగింపు సమయం టెండర్ గడువు తేదీ నంబఉడి 14.30 గంటలు. అన్ని స్వదేశీ ఆఫర్ల కోసం www.ireps.gov.in లో అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా మాత్రమే ఈఎండి డబ్బు డిపాజిట్ అంగీకరించబడుతుంది.

| టెండర్ నం. | సంక్షిప్త వివరణ |
|---|---|
| 46251017A | 60KVA ట్రాన్స్‌ఫార్మర్ కోసం కాంట్రాక్టర్ |
| LH257147A | అగ్ని/పొగ గుర్తింపు వ్యవస్థ సరఫరా సంస్థాపన & ఆరంభించడం |
| LH257347 | 150 చ.మి.మీ. సరఫరా, ఈ-బీమ్ రేడియేషన్‌తో కూడిన సన్నని గోడలు / రాగి కండక్టర్లతో కూడిన రసాయన క్యూరింగ్ ప్రక్రియ సౌకర్యవంతమైన కేబుల్ |
| 30253783G | స్టెయిన్‌లెస్ స్టీల్ రంధ్రాలు లేని డస్ట్‌బిన్ |
| 33251550A | MV బోర్డు |
| 33251574A | ఎలస్టోమెరిక్ ప్యాడ్ |
| 45251043B | బ్రష్‌లెస్ ఆల్టర్నేటర్ 4.5 kw. |
| 66257552B | ట్రాక్ యంత్రాల కోసం డీట్జ్ తయారీ విడిభాగాల సేకరణ |
| 56255318 | SMPS ఆధారిత ఇంటిగ్రేటెడ్ పవర్ సప్లై సిస్టమ్ (IPS)2v/ 300AH |
| 54251137A | EOLB భాగం |
| 77251003 | ఫ్లోరో పాలిమర్ పెయింట్స్ సెట్ |
| 75251416A | PVC ఫ్లోరింగ్ షీట్ |
| 66258539A | ట్రాక్ యంత్రాల విడిభాగాల సేకరణ |
| 56255290 | మల్టీ సెక్షన్ డిజిటల్ ఆక్సిల్ కౌంటర్ (MSDAC) |
| 38255019 | స్థిరమైన పరిచయం వైపు బేరర్ |
| 38253720A | బాడీసైడ్ స్టాన్చియన్ |
| 29251219B | 3 దశ లోకోలకు ద్వితీయ స్ప్రింగ్‌లు |

గమనిక : టెండర్ గడువు తేదీలు తెరవడం. క్రమ సంఖ్య 1 : తేదీ :02.01.2026న, క్రమ సంఖ్య 2 నుండి 5 : తేదీ : 05.01.2026, క్రమ సంఖ్య 6 : తేదీ : 08.01.2026న, క్రమ సంఖ్య 7 & 8 : తేదీ : 09.01.2026న, క్రమ సంఖ్య 9 నుండి 12 : తేదీ : 12.01.2026న, క్రమ సంఖ్య 13 : తేదీ 19.01.2026న, క్రమ సంఖ్య 14 : తేదీ : 21.01.2026న, క్రమసంఖ్య 15 : తేదీ : 12.01.2026న, క్రమసంఖ్య 16 : తేదీ : 06.01.2026న, క్రమసంఖ్య 17 : తేదీ: 08.01.2026న
పైన పేర్కొన్న టెండర్లతోపాటు రూ.50 లక్షల కంటే ఎక్కువ విలువ కలిగిన ఇతర టెండర్లు కూడా ఉన్నాయి. వివరాల కోసం, దయచేసి పైన ఉన్న రైల్వే వెబ్‌సైట్‌ను సందర్శించండి.

**ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్, సికింద్రాబాద్.**

A2060

మరిన్ని టెండర్ నిబంధనలు / వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి, **https://www.ireps.gov.in** లేదా **www.scr.indianrailways.gov.in** వెబ్‌సైట్‌ను సందర్శించండి

**దక్షిణ మధ్య రైల్వే**

మమ్మల్ని Follow us on @SCRailwayindia అనుసరించండి. ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడగలరు.

**E-Auction Notice No. Y/C.e-Auction/HYB/2025-26, Dated : 18.12.2025** PUB/1631

భారత రాష్ట్రపతి తరపున, దక్షిణ మధ్య రైల్వేలోని హైదరాబాద్ డివిజన్‌లోని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాదం డివిజనంలో మొబైలం ఆస్తులు మరియు ఇతర స్టాటిక్ సర్వీస్ కాంట్రాక్టులను ప్రదానం చేయడానికి IREPS వెబ్‌సైట్ యొక్క www.ireps.gove.in ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్ ద్వారా ఇ-వేలాన్ని ఆహ్వానిస్తున్నారు. ఇ-వేలం షెడ్యూల్ క్రింద వివరించబడింది.

క్రమ సంఖ్య: 1. కేటగిరి : ADVT-Int-202068-2-25-1, (ప్రకటనల రైలు ఇంటీరియర్, ఫుల్‌ఫేస్). కేటలాగ్ నం.: HYB-మిశ్రమ-NFR. వివరాలు : రైలు నెం. 12789/12790 కాచిగూడ-ముర్దేశ్వర్-కాచిగూడ మరియు 22715/22716 కాచిగూడ-మధురై-కాచిగూడ ఎక్స్‌ప్రెస్ యొక్క బాహ్య భాగం. వేలం తేదీ : 01.01.2026. వేలం ప్రారంభ సమయం : 11.30, వేలం ముగింపు సమయం : 12.00

క్రమ సంఖ్య: 2. కేటగిరి : ADVT-HYB-SFX-OH-124-25-1, (ఇంటి నుండి ప్రకటనలు). కేటలాగ్ నం.: HYB-మిశ్రమ-NFR. వివరాలు : సఫిల్‌గూడ, దయానంద్ నగర్, రామకిష్టపురం రైల్వే స్టేషన్లలో అవుట్ ఆఫ్ హెూమ్ కేటగిరి కింద ప్రకటనల హక్కులు. వేలం తేదీ : 01.01.2026. వేలం ప్రారంభ సమయం : 11.40, వేలం ముగింపు సమయం : 12.10

క్రమ సంఖ్య: 3. కేటగిరి : MSS-HYB-DYE-BS-95-25-1, (ఇతర స్టాటిక్-సేవలు-బ్యాటరీ మార్పిడి స్టేషన్లు). కేటలాగ్ నం.: HYB-మిశ్రమ-NFR. వివరాలు : దయానంద్‌నగర్ స్టేషన్‌లోని బ్యాటరీ మార్పిడి. వేలం తేదీ : 01.01.2026. వేలం ప్రారంభ సమయం : 11.50, వేలం ముగింపు సమయం : 12.20

క్రమ సంఖ్య: 4. కేటగిరి : MSS-HYB-KCG-TWnOPS-105-25-2, (ఇతర స్టాటిక్-సర్వీసెస్-ద్విచక్ర వాహనం మరియు ఇతర పార్శిల్ ప్యాకింగ్ సేవలు). కేటలాగ్ నం.: HYB-మిశ్రమ-NFR. వివరాలు : కాచిగూడ స్టేషన్‌లో ద్విచక్ర వాహనాలు మరియు ఇతర పార్శిల్ ప్యాకింగ్ సేవలను ప్యాకింగ్ / అన్‌ప్యాక్ చేయడం. వేలం తేదీ : 01.01.2026. వేలం ప్రారంభ సమయం : 12.00, వేలం ముగింపు సమయం : 12.30

క్రమ సంఖ్య: 5. కేటగిరి : MSS-HYB-STPD-GZ-104-25-1, (ఇతర స్టాటిక్-సేవలు-గేమింగ్ జోన్). కేటలాగ్ నం.: HYB-మిశ్రమ-NFR. వివరాలు : మెట్టుగూడలోని రైల్ కాలారంగ్‌లో స్నాక్స్ బార్‌తో కూడిన గేమింగ్ జోన్. వేలం తేదీ : 01.01.2026. వేలం ప్రారంభ సమయం : 12.10, వేలం ముగింపు సమయం : 12.40

క్రమ సంఖ్య: 6. కేటగిరి : MSS-HYB-ALW-STGen-100-25-1, (ఇతర స్టాటిక్-సేవలు-స్టాటిక్ జనరల్). కేటలాగ్ నం.: HYB-మిశ్రమ-NFR. వివరాలు : ఫుడ్‌ట్రక్ (కస్టమర్లకు సేవలను అందిస్తుంది) ఫుడ్‌ట్రక్కుల నిర్వహణ మరియు నిర్వహణ / ఆల్వాల్ హాల్ట్ స్టేషన్‌లో చాట్‌స్టాల్‌తో జ్యూస్‌బార్ / డ్రైవ్‌ఇన్‌లు. వేలం తేదీ : 01.01.2026. వేలం ప్రారంభ సమయం : 12.20, వేలం ముగింపు సమయం : 12.50

క్రమ సంఖ్య: 7. కేటగిరి : SLR, కేటలాగ్ నం.: 12794-SLR-F1-NZB-TPTY-25-1 (Parcel-SLR). వివరాలు : SLR కోచ్‌లో పార్శిల్ స్థలం (సింగిల్ కంపార్ట్‌మెంట్). వేలం తేదీ : 03.01.2026. వేలం ప్రారంభ సమయం : 11.00, వేలం ముగింపు సమయం : 11.40

క్రమ సంఖ్య: 8. కేటగిరి : SLR, కేటలాగ్ నం.: 17023-SLR-F1-KCG-KRNT-25-1 (Parcel-SLR). వివరాలు : SLR కోచ్‌లో పార్శిల్ స్థలం (సింగిల్ కంపార్ట్‌మెంట్). వేలం తేదీ : 03.01.2026. వేలం ప్రారంభ సమయం : 11.00, వేలం ముగింపు సమయం : 11.40

A 2074

**సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్.**

# బెట్టింగ్ యాప్... సెలబ్రిటీల ఆస్తుల జప్తు




ముంబై, డిసెంబర్ 20(భారత శక్తి):

బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ భారీ చర్యలు చేపట్టింది. ఈడీ కోట్లాది రూపాయల ఆస్తులను అటాచ్ చేసింది. ఆస్తులు అటాచ్ అయిన వారిలో యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, ఉర్వశి రౌతేలా, సోనూ సూద్, మిమీ చక్రవర్తి, అంకుష్ హజ్రా, నేహా శర్మ ఉన్నారు.

యువరాజ్ సింగ్ - 2.5 కోట్లు

రాబిన్ ఉతప్ప - 8.26 లక్షలు

ఉర్వశి రౌతేలా - 2.02 కోట్లు (ఈ ఆస్తి వీరి తల్లి పేరు మీద ఉంది..)

సోనూ సూద్ - 1 కోటి..

మిమీ చక్రవర్తి - 59 లక్షలు

అంకుష్ హజ్రా - 47.20 లక్షలు

నేహా శర్మ - 1.26 కోట్లు

ఈడీ నేటి చర్యలో భాగంగా 7.93 కోట్ల ఆస్తులను అటాచ్ చేసింది..

ఇంతకుముందు ఇదే కేసులో ఈడీ శిఖర్ ధావన్ ఆస్తులను 4.55 కోట్ల రూపాయలు జప్తు చేసింది.

సురేష్ రైనా ఆస్తులను 6.64 కోట్ల రూపాయలు అటాచ్ చేసింది.

ఇప్పటివరకు 1లీ బెట్ కేసులో ఈడీ 19.07 కోట్ల ఆస్తులను అటాచ్ చేసింది.

కేసు ఏమిటి

ఈడీ దర్యాప్తులో 1, దాని ఇతర బ్రాండ్లు 1లీఃజీబి, రాజూనీతీబితినిణ ఒతినివబ భారతదేశంలో ఎటువంటి అనుమతి లేకుండా ఆన్‌లైన్ బెట్టింగ్, జూదం వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాయని తేలింది. ఈ సెలబ్రిటీలు విదేశీ కంపెనీలతో ఎండార్స్‌మెంట్ అంటే ప్రకటనల ఒప్పందాలు చేసుకున్నారని, 1లీఃవబి ప్రమోషన్ కోసం వీడియోలు, సోషల్ మీడియా పోస్ట్‌ల ద్వారా ప్రకటనలు చేశారని దర్యాప్తులో తేలింది. ఈ చెల్లింపులు నేరుగా భారతదేశంలో కాకుండా, అసలు మూలాన్ని దాచిపెట్టడానికి విదేశీ మార్గాల ద్వారా మళ్లించారు. ఈడీ ప్రకారం, ఈ డబ్బు అక్రమ బెట్టింగ్ ద్వారా సంపాదించిన డబ్బు, దానిని చట్టబద్ధం చేయడానికి ఈ ఒప్పందాలు చేసుకున్నారు. ఈడీ దర్యాప్తులో 1లీఃవబి భారతదేశంలో బెట్టింగ్ కోసం వేలాది నకిలీ లేదా ఇతరుల పేర్లతో ఖాతాలను ఉపయోగించినట్లు తేలింది. ఇప్పటివరకు 6000కు పైగా ఇలాంటి ఖాతాలను గుర్తించారు. ఈ ఖాతాలలో బెట్టింగ్ డబ్బు జమ చేశారు, ఆపై డబ్బును ట్రాక్ చేయకుండా ఉండటానికి అనేకసార్లు వివిధ చెల్లింపు గేట్‌వేల ద్వారా బదిలీ చేశారు. ఈడీ దేశంలోని నాలుగు చెల్లింపు గేట్‌వేలపై దాడులు నిర్వహించింది. ఇప్పటివరకు 60కి పైగా బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసింది. ఈ ఖాతాలలో సుమారు 4 కోట్ల రూపాయలను నిలిపివేశారు.


# సజ్జనార్ నేతృత్వంలో సిట్... ఫోన్ ట్యాపింగ్ అప్ డేట్



హైదరాబాద్, డిసెంబర్ 20(భారత శక్తి):

జూన్ 2024లో తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు సాధారణ పోలీస్ విచారణగా సాగుతున్న ఈ కేసును మరింత లోతుగా, పారదర్శకంగా విచారించేందుకు సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందిఈ కేసును హైదరాబాద్ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. అయితే, దర్యాప్తులో వేగం తగ్గడం, కీలక సూత్రధారులను పట్టుకోవడంలో జాప్యం జరగడంపై ప్రభుత్వం అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో కేవలం కొంతమంది అధికారుల అరెస్టుతోనే ప్రక్రియ ఆగిపోయిందని, అసలైన రాజకీయ కోణాన్ని వెలికితీయడంలో ఇప్పటివరకు జరిగిన విచారణ సరిపోలేదని భావించిన సర్కార్, ఈ బాధ్యతను సజ్జనార్‌కు అప్పగించింది. తాజాగా నియమితులైన సిట్ ఫోన్ ట్యాపింగ్ ఆదేశాలు ఎక్కడి నుంచి వచ్చాయి? దీని వెనుక ఉన్న రాజకీయ పెద్దలెవరు? అనే కోణంలో సిట్ విచారణ జరుపుతుందని భావిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తుల సహాయంతో ఇజ్రాయెల్ వంటి దేశాల నుంచి దిగుమతి చేసుకున్న పరికరాలను ఎలా వాడారు? అనేది నిగ్గు తేల్చనుంది. ఎస్ఐబీ కార్యాలయంలో సాక్ష్యాలను మాయం చేసేందుకు ధ్వంసం చేసిన కంప్యూటర్లు, హార్డ్ డిస్క్‌ల నుంచి డేటాను రీట్రీవ్ చేయడంపై దృష్టి పెట్టనుంది. హవాలా మార్గాల్లో నగదు రవాణాకు మరియు ఎన్నికల సమయంలో ప్రతిపక్షాల ఫోన్లను ట్రాక్ చేయడానికి ఈ వ్యవస్థను ఎలా ఉపయోగించుకున్నారో సిట్ ఆధారాలు సేకరిస్తుందివివాదాస్పద, క్లిష్టమైన కేసులను ఛేదించడంలో సీనియర్ అధికారి వీసీ సజ్జనార్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. టెక్నాలజీపై అవగాహన ఉండటంతో పాటు, కఠినమైన అధికారిగా ఆయనకున్న ఇమేజ్ ఈ కేసులో బాధితులకు నమ్మకాన్ని కలిగిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఆయనకు సహకరించేందుకు మరికొందరు దక్షత కలిగిన అధికారులను కూడా ఈ బృందంలో చేర్చారు. నిందితులను అరెస్టు చేసి చాలా రోజులు జైల్లో పెట్టారు. ప్రభాకర్ రావును అమెరికా నుంచి రప్పించి ప్రశ్నించారు. అయితే ఈ కేసులో ఆధారాలేమీ లభించడండ లేదని తెలుస్తోంది. అందుకే సజ్జనార్ రంగంలోకి దింపారని భావిస్తున్నారు. సిట్ రంగంలోకి దిగిన తర్వాత ఈ కేసులో కీలకమైన మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు విచ్చలవిడిగా ఫోన్ ట్యాపింగ్ చేశారని అప్పటి విపక్ష నేతలు రేవంత్ రెడ్డి, బండి సంజయ్ సహా చాలా మంది ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక.. ఇంటలిజెన్స్ విభాగంలో అత్యంత సున్నితమైన డేటా కనిపించుకండా పోవడంతో విచారణ చేపట్టారు. దీంతో ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగులోకి వచ్చింది. కానీ ఆధారాలు సేకరించడంలో పోలీసులు సక్సెస్ లేకపోవడంతో సిట్ కు కేసును అప్పగించాలని చాలా ఆలస్యంగా నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

# 5 ఏళ్లలో లక్ష 80 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి



ముంబై, డిసెంబర్ 20(భారత శక్తి):

కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ భారతదేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని ఒక పెద్ద జాతీయ సమస్యగా అభివర్ణించారు. పార్లమెంటులో తన ప్రసంగంలో, గణాంకాల ప్రకారం, భారతదేశంలో సంవత్సరానికి సుమారు 4.8 లక్షల రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని, వీటిలో దాదాపు 1.8 లక్షల మందికిపైగా మరణిస్తున్నారని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల విషయంలో అత్యంత దారుణమైన రికార్డు మన దేశానిదేనని ఆయన అంగీకరించారు. గడ్కరీ మాట్లాడుతూ, తాను ఏదైనా అంతర్జాతీయ సమావేశానికి హాజరైనప్పుడు, అక్కడ రోడ్డు ప్రమాదాలు లేదా సంఘటనలకు సంబంధించిన ప్రశ్నలు అడిగినప్పుడు, తాను ముఖం దాచుకోవడానికి ప్రయత్నిస్తానని చెప్పారు. అయితే, భారతదేశంలో ఎన్ని రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయో, వాటి కారణంగా కేంద్ర రోడ్డు మంత్రి తన ముఖం దాచుకోవాల్సి వస్తుందో మీకు సందేహం రావచ్చు. దాని గురించి తెలుసుకుందాం. భారతదేశంలో గత 5 సంవత్సరాల గణాంకాలు 2018 నుంచి 2022 మధ్య రోడ్డు ప్రమాదాల్లో 7.77 లక్షల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని, ఇది చాలా దారుణమైన రికార్డు అని తెలియజేస్తున్నాయి. ఈ ప్రమాదాలు తగ్గడం లేదు. 2024లో ఈ సంఖ్య సుమారు 1.80 లక్షలకు చేరుకుంది. అంటే, ప్రతిరోజూ సుమారు 485 మంది రోడ్డు ప్రమాదాలలో తమ ప్రాణాలను కోల్పోతున్నారు. 2014లో మోడీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రోడ్డు ప్రమాదాలను 50 శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నానని, కానీ తాను దానిని సాధించలేకపోయానని, రోడ్డు ప్రమాదాలు తగ్గడానికి బదులుగా పెరిగాయని గడ్కరీ బహిరంగంగా అంగీకరించారు. కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ రోడ్డు ప్రమాదాలను దేశానికి ఒక పెద్ద సమస్యగా అభివర్ణించారు. ఆయన ప్రకారం, రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయిన వారిలో ఎక్కువ సంఖ్య యువతదే. మరణించిన వారిలో దాదాపు 60 శాతం మంది 18 నుంచి 34 సంవత్సరాల మధ్య వయస్సు వారేనని, అంటే చదువు, ఉద్యోగం కుటుంబ బాధ్యతల దశలో ఉన్నారని ఆయన చెప్పారు. కొన్ని ఇతర నివేదికల ప్రకారం, 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల వారిలో 66.4 శాతం మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారు. గడ్కరీ దీనిపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, ఈ వయస్సు వారే దేశ ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి, భవిష్యత్తుకు వెన్నెముక అని అన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా భారతదేశం ప్రతి సంవత్సరం తన ఉఆఖలో దాదాపు 3 శాతం నష్టాన్ని ఎదుర్కొంటుందని కూడా ఆయన తెలిపారు. దేశంలో రోడ్డు ప్రమాదాల గణాంకాల ప్రకారం, 2018 నుంచి 2022 మధ్య ఉత్తరప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది, ఇక్కడ 1,08,882 మంది రోడ్డు ప్రమాదాలలో తమ ప్రాణాలను కోల్పోయారు. తమిళనాడు రెండో స్థానంలో ఉంది, ఇక్కడ 84,316 మంది మరణించారు. మహారాష్ట్ర మూడో స్థానంలో ఉంది, ఇక్కడ 66,370 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ గణాంకాలు నిజంగా ఆశ్చర్యకరమైనవి.

సంవత్సరం వారీగా ప్రమాదాలు, మరణాల సంఖ్య

గణాంకాల ప్రకారం, 2018లో దేశంలో మొత్తం 4,70,403 రోడ్డు ప్రమాదాలు జరిగాయి, ఇవి అన్ని సంవత్సరాల్లో అత్యధికం. ఈ సంవత్సరంలో 1,57,593 మంది మరణించారు. 2019లో ప్రమాదాలు 4,56,959కి తగ్గాయి, కానీ మరణాల సంఖ్య 1,58,984కి పెరిగింది.

2020లో కరోనా లాక్‌డౌన్ కారణంగా రోడ్లపై వాహనాలు తక్కువగా నడిచాయి, కాబట్టి ప్రమాదాలు 3,72,181కి, మరణాలు 1,38,383కి తగ్గాయి, ఇవి ఈ సంవత్సరాలలో అత్యల్పం.

2021లో పరిస్థితులు సాధారణం కావడంతో, ప్రమాదాలు 4,12,432కి పెరిగాయి. మరణాల సంఖ్య 1,53,972కి చేరుకుంది.

2022లో ప్రమాదాలు 4,61,312గా నమోదయ్యాయి, కానీ అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఈ సంవత్సరంలో 1,68,491 మంది మరణించారు, ఇది అన్ని సంవత్సరాలలో అత్యధికం.

# మంత్రుల తీరుపై ఎమ్మెల్యేల అసంతృప్తి!

హైదరాబాద్, డిసెంబర్ 20(భారత శక్తి):

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయింది. కానీ, పార్టీ నేతల్లో మాత్రం మార్పు రావడం లేదు. సొంత పార్టీ నేతలపైనే ఫిర్యాదులు చేయడం హస్తం పార్టీలో కామనే. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా నేతలు పద్ధతి మార్చుకోవడం లేదు. తాజాగా సొంత మంత్రుల తీరుపైనే ఎమ్మెల్యేలు మండిపడుతున్నారు. నియోజకవర్గ సమస్యలు చర్చించడానికి కలవడానికి వెళ్తే అహంకారపూరితంగా మాట్లాడుతున్నారని ఆరోపిస్తున్నారు

. గంటల తరబడి కూర్చోబెట్టి, కలిసినా పొడిగా స్పందించి అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు జిల్లా మంత్రుల అహంకారంపై ఆందోళన చెందుతున్నారు. ఫోన్ చేసినా స్పందించడం లేదని, కలవడానికి వెళితే సమయం ఇవ్వడం లేదని బాధపడుతున్నారు. తరచూ ఇలాగే చేస్తున్నారని, కావాలని చేస్తున్నట్లు ఉందని పేర్కొంటున్నారు. ఇలాంటి మంత్రుల కారణంగా పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అంటున్నారు. అందుకే ముఖ్యమంత్రి, అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుత జిల్లా మంత్రుల తీరుతో విసిగిపోతున్నామని, పార్టీ క్యాడర్‌లోనూ నైరాశ్యం నెలకొందని బాధపడుతున్నారు. మంత్రి అండగా ఉంటే కార్యడర్ దేనికైనా సిద్ధంగా ఉంటుందని, కార్యకర్తల కారణంగానే ఎమ్మెల్యేగా గెలిచారు.

కానీ గెలిచిన తర్వాత పదవి రావడంతో కళ్లు నెత్తికెక్కినట్లు వ్యవహరిస్తున్నారు అని హస్తం నేతలు గుసగుసలాడుతున్నారు. పార్టీలో ఐక్యత కోల్పోకుండా, ప్రజా సమస్యల పరిష్కారానికి మంత్రుల వ్యవహారం మారాలని కోరారు. ఈ అంతర్గత గొడవ ప్రభుత్వంలో మార్పులకు దారితీసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా.

ఆ మంత్రులు మాకొద్దు.. వెంటనే మార్చండి

మంత్రులపై సీఎంకి, అధిష్ఠానానికి ఫిర్యాదు చేసిన సొంత పార్టీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలిసేందుకు వెళితే అవహేళనగా మాట్లాడుతున్నారని ఆవేదన

మా నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి వెళితే ఆ ముగ్గురు మంత్రులు రిసీవ్ చేసుకునే విధానం?

# వశిష్ఠ గోదావరి తీరాన ఘనంగా హారతి కార్యక్రమం

నరసాపురం డిసెంబర్ 20(భారత శక్తి):

నరసాపురం వశిష్ఠ గోదావరి తీరాన వలందర్ రేవులో మార్గశిర అమావాస్య సందర్భంగా గోదావరికి హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో, విజయవాడ వారాహి, శ్రీ భద్రాద్రి కొత్తగూడెం శ్రీ విద్యా పీఠాధిపతులు శ్రీ అరుణానంద స్వామీజీ నిర్వహణలో హారతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ దాసిరాజు, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు, ఆరెస్సెస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో దొంగ నోట్ల కలకలం

నిజామాబాద్ డిసెంబర్ 20

బాన్సువాడలో దొంగ నోట్లు కలకలం రేపాయి. ఇటీవల ముగిసిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి 500 రూపాయల దొంగ నోట్లు పంచినట్లు గుర్తించారు. నిజామాబాద్ జిల్లా, వర్ని మండలం, జలాల్ పూర్లో ఘటన జరిగింది. సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థి జోరుగా దొంగ నోట్లు పంపిణీ చేసాడు. ఆ నోట్లతో ఒక రైతు కెనరా బ్యాంకులో క్రాప్ లోన్ వడ్డీ చెల్లించేందుకు వెళ్లాడు. అవి దొంగ నోట్లుగా గుర్తించిన బ్యాంక్ అధికారులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చయారు. పోలీసులు రైతును పట్టుకొని విచారించగా భాగోతం బయటపడింది. అయితే సర్పంచ్ ఎన్నికల్లో సదరు కాంగ్రెస్ అభ్యర్థి గెలవడం గమనార్హం

# గ్రేటర్ పై కమలం దృష్టి....

హైదరాబాద్,డిసెంబర్ 20(భారత శక్తి):

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికల్లో దెబ్బతిన్న తెలంగాణ బీజేపీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తో సమానంగా అత్యధిక స్థానాలను కైవసం చేసుకున్న బీజేపీ ఈసారి హైదరాబాద్ మేయర్ పీఠాన్నిచేపట్టాలని కసితో ఎన్నికల బరిలోకి దిగాలని యోచిస్తుంది. ఇందుకోసం తెలంగాణలో బీజేపీకి ప్రత్యేక వ్యూహం అమలు చేయాలని నిర్ణయించింది. జీహెచ్ఎంసీ, స్థానిక ఎన్నికలపై దృష్టి పెట్టిన బీజేపీ నాయకులు ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో సత్తా చాటాలని చూస్తోంది. ఈరోజు ప్రత్యేకంగా ఢిల్లీ లో ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులు సమావేశమై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో ఇద్దరు కేంద్ర మంత్రులతో పాటు లోక్ సభ, రాజ్యసభ్యులు పాల్గొన్నారని తెలిసింది.ప్రత్యేక ప్రచార వ్యూహాన్ని ముందు నుంచి అమలు చేయాలని నిర్ణయించారు. స్థానికంగా బలమైన అభ్యర్థులను గుర్తించడం, పార్టీకి అంకిత భావంతో పనిచేస్తున్న వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది. తెలంగాణలో పార్టీ బలాన్ని పెంచేందుకు కలిసి పనిచేయాలని బీజేపీ ఎంపీలు నిర్ణయించారు. రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు, మున్సిపాలిటీలు, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా 'ప్రత్యేక వ్యూహం' అమలు చేయాలని వారు తీర్మానించారు. అభ్యర్థుల ఎంపిక కీలకం కావడంతో ఆయా నియోజకవర్గాల బాధ్యుల అభిప్రాయాలతో పాటు క్యాడర్ బలపర్చిన వారికే పెద్ద పీట వేయాలని నిర్ణయించినట్లు తెలిసింది.పార్టీ పనితీరుపై మోదీ ఇటీవల అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో ఢిల్లీలో సమావేశమైన పార్లమెంటు సభ్యులు మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు అవసరమైన శక్తియుక్తులను కూడదీసుకుని సమన్వయంతో పనిచేయాలని అందరూ అభిప్రాయపడ్డారు. బీజేపీ వర్గాల సమాచారం ప్రకారం, నిన్న రాత్రి ఢిల్లీలో కిషన్‌రెడ్డి నివాసంలో ఎంపీలు సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే మార్గాలు, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఎన్. రామ్‌చందర్‌రావు మార్గదర్శకత్వంలో పనిచేయడం వంటి అంశాలపై చర్చించారు. జీహెచ్ఎంసీ ఎన్నికలు, మున్సిపాలిటీలు, జెడ్పీటీసీలు సహా గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేందుకు ప్రత్యేక వ్యూహంతో ముందుకెళ్లాలని ఎంపీలు నిర్ణయించారు.

పవన్ కు కీలక బాధ్యతలు

జనసేన అధినేత పవన్ కల్యాణ్ హస్తిన వైపు వెళ్లడం లేదు. ఆయన ఢిల్లీకి వెళ్లి చాలా రోజులవుతుంది. బీజేపీ పెద్దలతో ఆయన టచ్ లో ఉన్నప్పటికీ ఆయన పెద్దగా ఢిల్లీకి వెళుతున్నట్లు కనిపించడం లేదు. మరొకవైపు జనసేనానితో బీజేపీ అగ్రస్థాయి నేతలు టచ్ లోనే ఉన్నారని తెలుస్తోంది. ఆయనను ఏ రకంగా ఉపయోగించుకోవాలన్న దానిపై బీజేపీ కేంద్ర నాయకత్వం ఒక రోడ్ మ్యాప్ ను కూడా తయారు చేసిందని అనాలి. దక్షిణాది రాష్ట్రాల్లో బలపడాలనుకుంటున్న బీజేపీ పెద్దలకు పవన్ కల్యాణ్ ఒక ఆయుధంగా కనిపించారు. ముందుగా తమిళనాడులో పవన్ కల్యాణ్ సేవలను ఎక్కువగా వినియోగించుకోవాలని బీజేపీ కేంద్ర నాయకత్వం ఇప్పటికే డిసైడ్ అయింది.జనసేన ఇప్పుడు తెలంగాణలోనూ బలోపేతం కావాలని పవన్ కల్యాణ్ భావిస్తుండటానికి వెనక కూడా బీజేపీ పెద్దల ఆలోచన ఉందని తెలుస్తోంది. ప్రధానంగా జనసేనను తెలంగాణలో బలోపేతం



చేసినట్లయితే అందిన నిఘా నివేదికల ప్రకారం అవసరమైతే పొత్తు పెట్టుకోవచ్చు. లేకుంటే యువత, కొన్ని సామాజికవర్గం ఓట్లను చీలిస్తే ప్రత్యర్థి పార్టీలు నష్టపోతాయన్న అంచనా కావచ్చు. అందుకే ఎప్పుడూ లేనిది జనసేనాని తెలంగాణ జనసేన నాయకత్వంపై దృష్టి పెట్టడం కూడా అందులో భాగమేనని అంటున్నారు. నిజానికి టీడీపీ, వైసీపీ వంటి పార్టీలే తెలంగాణను వదిలేశాయి. కానీ పవన్ కల్యాణ్ తెలంగాణ రాజకీయాలపై దృష్టి పెట్టారంటే బీజేపీ వ్యూహంలో భాగమేనంటున్నారు.ఇక తమిళనాడు, కేరళ, కర్ణాటక ఎన్నికల్లోనూ పవన్ కల్యాణ్ ఒక తురుపు ముక్కగా బీజేపీ కేంద్ర నాయకత్వం భావిస్తుంది. చూసేవారికి పవన్ కల్యాణ్ బీజేపీ నేతలతో పెద్దగా టచ్ గా లేరనిపిస్తుంది. కానీ ఆయన సనాతన ధర్మం, హిందూ ధర్మం వంటి నినాదాలు బీజేపీ నుంచి వచ్చినవేనని ఖచ్చితంగాచెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లోనూ రాబోయే రోజుల్లో కాబోయే ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అని బీజేపీ నాయకత్వం కూడా గట్టిగా భావిస్తుంది. చంద్రబాబు నాయుడు రాజకీయాల్లో ఉన్నంత వరకూ ఓకే. తర్వాత పవన్ కల్యాణ్ తో గేమ్ ఏపీలో నడిపించవచ్చన్న భావన కూడా ఉండిఉండవచ్చు అని అంటున్నారు. మొత్తం మీద పవన్ కల్యాణ్, బీజేపీ డైరెక్షన్ లోనే నడుస్తున్నారని స్పష్టంగా కనిపిస్తుంది.

# సర్వే ఆఫ్ ఇండియా సాయంతో హైడ్రా ...

హైదరాబాద్, డిసెంబర్ 20(భారత శక్తి):

హైదరాబాద్ పాతబస్తీలో అక్రమార్కుల చెరలో ఉన్న సుమారు రూ. 400 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు పకడ్బందీగా స్వాధీనం చేసుకున్నారు. సర్వే నంబర్ 28లోని మొత్తం 9.11 ఎకరాల్లో.. ఇప్పటికే ఇళ్లు నిర్మించుకున్న రెండు ఎకరాలను వదిలేసి, మిగిలిన ఏడు ఎకరాల ఖాళీ స్థలాన్ని కాపాడారు. వాస్తవానికి ఇది ఒక చెరువు అని, కబ్జాదారులు దీనిని మట్టితో పూడ్చి ప్లాట్లుగా మార్చేందుకు ప్రయత్నించారని అధికారులు గుర్తించారు. పోలీసుల సమక్షంలో అక్రమ ప్రహారీలను కూల్చివేసి.. ప్రభుత్వ బోర్డులు, ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.హైదరాబాద్ నగరంలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తున్న హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ తాజాగా పాతబస్తీలో ఒక సంచలన విజయాన్ని నమోదు చేసింది. కబ్జాదారుల చెరలో ఉన్న దాదాపు ఏడు ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని అధికారులు పకడ్బందీగా స్వాధీనం చేసుకున్నారు. ప్రజా ఆస్తులను కాపాడటంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఈ చర్య ద్వారా ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది.పాతబస్తీలోని సర్వే నంబర్ 28లో మొత్తం 9.11 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దీని బహిరంగ మార్కెట్ విలువ సుమారు నాలుగు వందల కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. రెవెన్యూ, పోలీసు అధికారుల సమక్షంలో




హైడ్రా సిబ్బంది అక్కడికి చేరుకుని.. అక్రమంగా నిర్మించిన భారీ ప్రహారీ గోడలను నేలమట్టం చేశారు. స్వాధీనం చేసుకున్న ఏడు ఎకరాల భూమి చుట్టూ వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయడమే కాకుండా.. ఇది ప్రభుత్వ భూమి అని తెలిపే హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేశారు. అదే సర్వే నంబర్‌లోని సుమారు రెండు ఎకరాల్లో ఇప్పటికే పేదలు ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నారు. అయితే.. నివాసాల జోలికి వెళ్లకుండా కేవలం ఖాళీగా ఉన్న కబ్జా భూమిని మాత్రమే హైడ్రా స్వాధీనం చేసుకోవడం విశేషం.ఈ ఆపరేషన్ చేపట్టే ముందు అధికారులు పక్కా ఆధారాలను సేకరించారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లను పరిశీలించగా.. గతంలో అక్కడ ఒక పెద్ద చెరువు ఉన్నట్లు స్పష్టంగా తేలింది. కబ్జాదారులు ఆ చెరువును మట్టితో పూడ్చివేసి, ప్లాట్లుగా మార్చి విక్రయించేందుకు ప్రయత్నించారు. గతంలో కోర్టు వీరికి ఒక కోటి రూపాయల భారీ జరిమానా విధించినప్పటికీ.. కబ్జాదారుల తీరులో మార్పు రాకపోవడంతో హైడ్రా నేరుగా రంగంలోకి దిగింది.హైడ్రా చేపట్టిన ఈ చర్యపై స్థానిక ప్రజల నుండి పెద్ద ఎత్తున ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా కుమ్మరి వాడి పీస్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అక్రమంగా పూడ్చివేసిన నాలాలు, కుంటలను పునరుద్ధరిస్తే.. వర్షాకాలంలో తమ ప్రాంతానికి వరద ముప్పు తప్పుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. భవానీపురం పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే అక్రమార్కులపై కేసులు కూడా నమోదయ్యాయి. ప్రభుత్వ భూములను కాపాడటం వల్ల భవిష్యత్తు తరాలకు పర్యావరణ సమతుల్యత దక్కుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

# త్వరలోనే నేను మంత్రిని...

నల్గొండ, డిసెంబర్ 20(భారత శక్తి):

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి మంత్రివర్గ విస్తరణ అంశం తెరపైకి వచ్చింది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనకు త్వరలోనే మంత్రి పదవి దక్కుతుందని చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. తెలంగాణలో మంత్రివర్గ విస్తరణపై గత కొంతకాలంగా సాగుతున్న ఊహాగానాలకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు మరింత ఆజ్యం పోస్తున్నాయి. త్వరలోనే జరగబోయే క్యాబినెట్ విస్తరణలో తనకు ఖచ్చితంగా చోటు లభిస్తుందని ఆయన అత్యంత ధీమా వ్యక్తం చేశారు. ఓ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజాసేవలో తాను ఎప్పుడూ ముందుంటానని, పార్టీ కోసం తాను చేసిన కృషిని అధిష్టానం గుర్తిస్తుందని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలోనే శుభవార్త వింటారని, మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు రాష్ట్ర అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో మంత్రి పదవి రాలేదని పదే పదే సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసిన ఆయన ఇటీవలి కాలంలో సైలెంట్ గా ఉంటున్నారు. మంత్రివర్గంలో ప్రస్తుతం రెండు ఖాళీగా ఉన్నాయి. కానీ మొత్తం కేబినెట్ ను ప్రక్షాళన చేసి ఐదారుగుర్ని తొలగించి కొత్త




వారికి ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కూడా ఈ అంశంపై తరచూ మాట్లాడుతున్నారు. తనకు మంత్రి పదవి చేపట్టే ఉద్దేశం లేదంటున్నారు. ఆయన మాటలు కసరత్తు జరుగుతున్నాయన్న అభిప్రాయాన్ని కల్పిస్తున్నాయి. ఈ సమయంలో రాజగోపాల్ రెడ్డి ఇంత బహిరంగంగా ప్రకటన చేయడం వెనుక అధిష్టానం నుంచి స్పష్టమైన హామీ వచ్చి ఉంటుందని ఆయన వర్గీయులు భావిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ప్రస్తుతం ఇద్దరు మంత్రులు ఉన్నారు. ఇద్దరూ రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారే. ఇద్దరూ సీనియర్లే. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇద్దరూ మంత్రులుగా ఉన్నారు. ఇప్పుడు అదే జిల్లా నుంచి రెడ్డి సా?మాజికవర్గ నుంచి మరో నేతకు మంత్రి పదవి ఇచ్చే అవకాశం ఉండదు. అయితే మొత్తం కేబినెట్ ను ప్రక్షాళన చేయాలనుకుటున్నారు కాబట్టి ఆయన సోదరుడు వెంకటరెడ్డిని తప్పించి ...రాజగోపాల్ రెడ్డికి చాన్స్ ఇస్తారని అనుకుంటున్నారు. వెంకటరెడ్డిని ఏఐసీసీలోకి తీసుకుంటారని అంటున్నారు. ఇలా చేయడం వల్ల కోమటిరెడ్డి కుటుంబంలో విభేదాలు వచ్చే అవకాశం ఉంది. మంత్రి పదవి ఇవ్వకపోతే దేనికైనా తెగిస్తానన్నట్లుగా రాజగోపాల్ వ్యవహరిస్తున్నారు. అందుకే కాంగ్రెస్ హైకమాండ్ తీసుకోబోయే నిర్ణయం ఆసక్తి కలిగిస్తోంది.

# మార్చి వరకు ఎన్నికలలే...

వరంగల్, డిసెంబర్ 20(భారత శక్తి):

పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన ఉత్సాహంతో మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతుంది. వీలుంటే వచ్చే నెలలో ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తుంది. పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ అదే ఊపులో మున్సిపల్ ఎన్నికలకు వెళ్లాలన్న నిర్ణయంతో ఉంది. ఈ మేరకు త్వరలోనే ఎన్నికల కమిషన్ కు లేఖ రాసే అవకాశముంది. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం నుంచి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు లేఖ రాయనుంది. త్వరలో జరగనున్న మంత్రి వర్గ సమావేశంలో చర్చించి ఈ మేరకు నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.పంచాయతీ ఎన్నికల్లో పార్టీ గుర్తులుండవు. కానీ అదే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గుర్తులుంటాయి. అందులో స్పష్టంగా ఎవరికి ఎన్ని స్థానాలు వచ్చాయన్నది తేలుతుంది. పట్టణ ప్రాంత ఓటర్లు తమకు పట్టం కడతారని కాంగ్రెస్ భావిస్తుంది. ప్రభుత్వం తన పట్టును పట్టణాల్లో నిలుపుకునేందుకు ఈ మేరకు త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు జరిపితే ఆశించిన ఫలితాలు దక్కుతాయని కాంగ్రెస్ భావిస్తుంది. ముందుగా పట్టణాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటలను ఉండేలా ప్లాన్ చేసుకుంటుంది.మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి వెళితే మంచి ఫలితాలు సాధించవచ్చని నమ్ముతుంది. బీసీలు అండగా నిలుస్తారని, తద్వారా మున్సిపల్ ఎన్నికల్లో కూడా జెండా ఎగురవేయవచ్చని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తుంది. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఈ మేరకు మంత్రి వర్గ సమావేశంలో చర్చించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు లేఖ రాయాల్సి ఉంది. మున్సిపల్ ఎన్నికల తర్వాత జడ్పీ ఎన్నికలు నిర్వహించాలన్నది ఎన్నికల కమిషన్ అభిప్రాయం కావడంతో ఆ మేరకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అంతా సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. మొత్తం మీద ఇక మరో మూడు నాలుగు నెలలు తెలంగాణలో ఎన్నికల వేడి కొనసాగే అవకాశముంది.

# వనపర్తి కాంగ్రెస్ లో 3 ముక్కలాట

వరంగల్, డిసెంబర్ 20(భారత శక్తి):

సిట్టింగ్ ఎమ్మెల్యే, క్యాబినెట్ ర్యాంకు పదవి ఉన్న సీనియర్ లీడర్. ఈ ఇద్దరి మధ్యే కోల్డ్‌వార్ నడుస్తుంటే..కార్పొరేషన్ ఛైర్మన్ పైగా..డీసీసీ పదవితో మరో లీడర్ ఎంటర్ అయ్యారు. ఈ ముగ్గురిది ఒకే నియోజకవర్గం. పైగా అధికార కాంగ్రెస్ పార్టీ. ఇంకే ముంది వర్గపోరు ఎలా ఉంటుందో అర్థమయ్యే ఉంటుంది. అవును వనపర్తి జిల్లా కాంగ్రెస్‌లో గ్రూప్ పాలిటిక్స్ పీక్ లెవల్‌కు చేరాయి. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్సెస్ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి మధ్య ఉప్పు-నిప్పులా వ్యవహారం నడుస్తోంది.వీరిద్దరి మధ్య మొదటి నుంచి కూడా పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. వీరిద్దరికి తోడు ఇప్పుడు మరో నేత ఎంట్రీ ఇవ్వడంతో వనపర్తి కాంగ్రెస్ పాలిటిక్స్ మరింత రంజుగా మారాయి. ఇప్పటికే ఇద్దరు కీలక నేతల మధ్య నిత్యం ఓ యుద్ధం నడుస్తుండగా..కాంగ్రెస్ పార్టీ నిర్ణయంతో మరో వర్గం తయారైనట్లు అయిందట. లేటెస్ట్‌గా ప్రకటించిన డీసీసీల జాబితాలో స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనరెడ్డికి వనపర్తి జిల్లా డీసీసీ పగ్గాలు కట్టబెట్టారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన శివసేనరెడ్డి.. గత అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి టికెట్ కూడా ఆశించారు. ఇప్పుడు శివసేన ఎంట్రీతో వనపర్తి కాంగ్రెస్ రాజకీయం రంజుగా మారిందిపంచాయతీ పోరు నేతల మధ్య వర్గపోరును మరోసారి బట్టబయలు చేసింది. గ్రూప్ వార్ కారణంగా పంచాయతీ పోరులో వనపర్తి కాంగ్రెస్ అనుకున్న ఫలితాలు సాధించలేకపోయిందట. నియోజకవర్గంలో మొత్తం 140 గ్రామ పంచాయతీలు ఉండగా..కాంగ్రెస్ సానుభూతిపరులు 85 చోట్ల గెలుపొందారు. బీఆర్ఎస్ మద్దతుదారులు 51 చోట్ల గెలుపొందారు. దీంతో నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చినట్లు అయింది.పంచాయతీ రిజల్ట్స్ ఆశించిన స్థాయిలో రాకపోవడంతో ఎమ్మెల్యే మేఘారెడ్డి గరం గరం అవుతున్నారట. ఎప్పుడూ సౌమ్యంగా.. నెమ్మదస్తుడిగా ఉండే మేఘారెడ్డి..ఆగ్రహంతో ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. మొదటి, రెండో విడతల్లో రిజల్ట్ సరిగా రాకపోయేసరికి మూడో విడత ప్రచారంలో భాగంగా ప్రత్యర్థి పార్టీలపై అటాకింగ్ కామెంట్స్ చేశారు. తాను మద్దతిచ్చిన వారు కాకుండా ఇతరులు ఎవరు గెలిచినా..తన ఆఫీస్ గేట్ బయటే మెడపట్టి గెంటేస్తా.. గ్రామ అభివృద్ధికి నిధులు ఇవ్వనని ప్రకటించారు మేఘారెడ్డి.కట్ చేస్తే ఎన్నికల ఫలితాలపై మీడియాతో మాట్లాడుతూ..చిన్నారెడ్డి తీరుపై విరుచుకుపడ్డారు ఎమ్మెల్యే మేఘారెడ్డి. 15 నుంచి 20 గ్రామాల్లో చిన్నారెడ్డి వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి కాకుండా ప్రత్యర్థికి చిన్నారెడ్డి సపోర్ట్ చేసినట్లుగా తన దగ్గర ఆధారాలున్నాయని చెప్పుకొచ్చారు.వనపర్తి కాంగ్రెస్‌లో మూడు ముక్కలాట క్యాడర్‌కు హెడెక్‌గా మారిందట. నియోజకవర్గానికి చెందిన ముగ్గురు నేతలు..కీలక పదవుల్లో ఉండటంతో..క్యాడర్, లీడర్లు మూడు గ్రూపులుగా విడిపోయారట. ఏ లీడర్ వెంట నడవాలో..ఎవరి దగ్గరికి వెళ్తే ఏ నేతకు కోపం వస్తుందోనని మధన పడుతున్నారట కార్యకర్తలు.ఎమ్మెల్యే మేఘారెడ్డి, సీనియర్ నేత చిన్నారెడ్డి వర్గంగా కాంగ్రెస్ రెండుగా చీలిపోగా..ఇప్పుడు శివసేనరెడ్డి ఎంట్రీ ఇవ్వడంతో కథ గమ్మత్తుగా మారిందంటున్నారు. రానున్న రోజుల్లో డీసీసీ అధ్యక్షుడిగా ఉన్న శివసేనరెడ్డి కూడా తన వర్గాన్ని బలంగా ప్రోత్సహించడం స్టార్ట్ చేస్తే..వనపర్తి కాంగ్రెస్ రాజకీయం..మరింత రచ్చకెక్కడం ఖాయమంటున్నారు కార్యకర్తలు. పార్టీ పెద్దలు జోక్యం చేసుకుని వనపర్తి హస్తంలో గ్రూప్ పాలిటిక్స్‌కు చెక్ పెట్టాలని కోరుతున్నారు. అధిష్టానం ఏం చేయబోతోందో చూడాలి మరి.

## ఫ్యూర్ జోన్‌లో మిడిల్ క్లాస్ కాలనీలు

హైదరాబాద్,డిసెంబర్ 20(భారత శక్తి):

హైదరాబాద్ విశ్వనగరంగా గుర్తింపు పొందింది. దీనిని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేపట్టింది. ఇదే సమయంలో క్యూర్, ప్యూర్, రేర్? పేరుతో రాష్ట్రాన్ని మూడు భాగాలు విభజించింది. ఈ నేపథ్యంలో హైదరాద్‌లో సొంత ఇళ్లు కొనడం భారంగా మారింది. హైదరాబాద్ చుట్టుపక్కల భూమి ధరలు ఆకాశాన్ని తాకుతున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం 'అఫర్డబుల్ హౌసింగ్' విధానాన్ని ప్రవేశపెట్టింది. గృహ నిర్మాణ శాఖ మంత్రి పి. శ్రీనివాసరెడ్డి 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' వేదికగా ఈ విషయాన్ని ప్రకటించారు. 'తెలంగాణ?2047 విజన్' లక్ష్యాల్లో భాగంగా, మూడు ఆర్థిక జోన్‌లకు సంబంధించి సమగ్ర గృహ నిర్మాణ ప్రణాళికను అమలు చేస్తారు. ఓఆర్‌ఆర్(ఔటర్ రింగ్ రోడ్), రాబోయే ట్రిపుల్ ఆర్(రీజనల్ రింగ్ రోడ్) మధ్య ఉన్న (పెరీ?అర్బన్) ప్రాంతాలపై ప్రభుత్వం ప్రధాన దృష్టి పెట్టింది. ఆదాయ స్థాయిపై ఆధారపడకుండా అందరికీ అందుబాటులో ఉండేలా, కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ)తరహాలో పెద్ద ఎత్తున కొత్త కాలనీలను నిర్మించనున్నారు. ఈ కాలనీల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్, పార్కులు, పాఠశాలలు వంటి పూర్తి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. ఈ విధానం మధ్యతరగతి, సామాన్య ప్రజలకు చవక్కు ధరలో నాణ్యమైన ఇళ్లు అందించడమే లక్ష్యం. హైదరాబాద్‌లోని కేంద్రీకృత పట్టణీకరణకు బదులు, పరివర్తన ప్రాంతాల అభివృద్ధిని ప్రోత్సహిస్తూ సమతుల్య పెరుగుదల సాధిస్తుంది. పెరిగే జనాభానికి సరిపడా సురక్షిత గృహాలు కల్పిస్తూ, భవిష్యత్ తరాల అవసరాలను దూరదృష్టితో తీర్చనున్నారు. ఈ చర్యలు హైదరాబాద్ పరిధిలో భూసేకరణ ఒత్తిడిని తగ్గించి, దూర ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచుతాయి. గృహ నిర్మాణ రంగానికి కొత్త ఊపు దొరకడంతో ఆర్థిక వృద్ధికి దోహదపడుతుంది. మొత్తంగా, ఈ విధానం రాష్ట్ర దీర్ఘకాలిక అభివృద్ధికి మైలురాయిగా మారనుంది.

------------------



## ఘట్ కేసర్‌లో కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

మేడ్చల్ డిసెంబర్ 20(భారత శక్తి):

మేడ్చల్ నియోజకవర్గం ఘట్ కేసర్ లోని బంధన్ ఫంక్షన్ హాల్ లో మేడ్చల్ నియోజకవర్గానికి మంజూరు అయిన 350 మంది లబ్ధిదారులకు రూ.4 కోట్ల 6 లక్షల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

ఘట్కేసర్ మండలంలో 46 మందికి, మేడిపల్లిలో 110 మందికి, కీసరలో 60 మందికి, కాప్రా లో 16 మందికి మూడు చింతలపల్లి మండలంలో 32 మందికి, మేడ్చల్ మండలంలో 86 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసారు.

## కరాచీ బేకరీలో క్రిస్మస్ పండుగ వాతావరణం

హైదరాబాద్ డిసెంబర్ 20(భారత శక్తి):

క్రిస్మస్ సందర్భంగా కరాచీ బేకరీ తమ స్టోర్లలో ప్రత్యేకమైన పండుగ వాతావరణాన్ని అందిస్తోంది. వినియోగదారుల్ని ఆకట్టుకునేందుకు దుకాణదారులు... స్టోర్లలోని క్రిస్మస్ అలంకరణలు, ఫెస్టివ్ డెకార్ మరియు మొత్తం ఇన్-స్టోర్ అనుభూతి ప్రత్యేక ఆకర్షణగా అలంకరించారు. ఈ సందర్భంగా కరాచీ బేకరీ తమ ప్రసిద్ధ ప్లమ్ కేక్ శ్రేణిని కూడా ప్రదర్శిస్తోంది. తాజాగా ప్రారంభించిన జగ్గరీ ప్లమ్ కేక్ మరియు చాకో చిప్ ప్లమ్ కేక్ వేరియంట్లు కూడా వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. పండుగ గిఫ్టింగ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, కరాచీ బేకరీ ప్రత్యేక క్రిస్మస్ గిఫ్ట్ బాక్సులు మరియు ఫెస్టివ్ ప్యాకేజింగ్ ఆప్షన్లను కూడా పరిచయం చేసింది. క్లాసిక్ ప్లమ్ కేక్, జగ్గరీ ప్లమ్ కేక్, కస్టర్డ్ సాస్, చాక్లెట్ సాస్, స్ప్రింకిల్స్, దుబాయ్ కునాఫే కుకీస్ మరియు క్రిస్మస్ కునాఫా చాక్లెట్ వంటి అంశాలు ఉన్నాయి. అలాగే, పండుగ సందర్భాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన కస్టమైజ్డ్ హాంపర్లను కూడా ప్రవేశపెట్టింది.

## పోట్లపాలెంలో రైతుల నిరసన

మచిలీపట్నం డిసెంబర్ 20(భారత శక్తి):

పొట్లపాలెం గ్రామంలో రైతుల నిరసన రైతు భరోసా



కేంద్రం వద్ద గ్రామ రైతులు బైఠాయించారు. మూడు నెలల క్రితం గ్రామ రైతు కేంద్రంలో 750 బస్తాల వేరుశనగ విత్తనాలు వచ్చిన రైతులకు ఇప్పటి వరకు అందచేయలేదంటూ గ్రామస్తులు నిరసనకు దిగారు. రైతు ఈ క్రాప్ యాప్ పనిచేయడం లేదంటూ అధికారులు తాత్సరం చేస్తున్నారంటు న్నారు. తమ గ్రామాలకి చెందిన వేరు శనగ విత్తనాలు అడ్డ దారిన వేరే ప్రాంతానికి తరలిస్తున్న కర్ణాటక లారీ ని అడ్డుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారి తో రైతులు ఫోన్ లో సంప్రదించగ ఉన్నత అధికారులకు తెలియచేసి సమస్య పరిష్కారం చేస్తమానటంతో అందోళన సద్దుమణిగింది.

## 21న లయన్స్ క్లబ్ ఉచిత మెగా హెల్త్ క్యాంప్

హైదరాబాద్ డిసెంబర్ 20(భారత శక్తి):

21 వ తేదీ ఆదివారం ఉదయం ఎస్సార్ నగర్ బాపునగర్ బస్తీలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్, రక్తదాన శిబిరం నిర్వహించనున్నామని లైన్స్ క్లబ్ అభయ బంజారా మెంబర్ దేవులపల్లి రవి కిరణ్ తెలియజేసారు. ఈ మేరకు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అభయ బంజారా డిస్ట్రిక్ట్ 320ం ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ క్యాంప్ నిర్వహించబడుతుంది అని అన్నారు.

### 'ఆపరేషన్ చైన్ స్నాచింగ్' సక్సెస్

# అంతర్ జిల్లా దొంగల ముఠా గుట్టురట్టు!

## కటకటాల్లోకి నలుగురు కిలాడీ దొంగలు.. రూ 58 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

కాకినాడ డిసెంబర్ 20(భారత శక్తి):

గత మూడేళ్లుగా కాజులూరు, తాళ్లరేవు, కరప మండలాల్లోని మహిళలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న 'చైన్ స్నాచింగ్' ముఠా ఆగడాలకు కాకినాడ పోలీసులు ఎండ్ కార్డ్ వేశారు. అత్యంత చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు, ఏకంగా 29 నేరాలతో సంబంధం ఉన్న నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు రూ 58 లక్షల విలువైన భారీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో పెరుగుతున్న దొంగతనాలను అరికట్టడమే లక్ష్యంగా కాకినాడ జిల్లా ఎస్పీ ఉ. బిందు మాధవ్, రంగంలోకి దిగారు. ఆయన ఆదేశాలతో ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ మునిస్ పర్యవేక్షణలో, కాకినాడ రూరల్ ఇన్స్పెక్టర్ డి.ఎస్. చైతన్య కృష్ణ ఇంచార్జ్‌ ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి. నేరగాళ్లను పట్టుకోవడంలో 'క్రైమ్ బాస్'గా పేరున్న చైతన్య కృష్ణ, తన బృందంతో కలిసి సాంకేతిక ఆధారాలను విశ్లేషిస్తూ నిందితుల కదలికలపై నిఘా ఉంచారు.

కోలంక వంతెన వద్ద దొరికిన దొంగలు

నమ్మకమైన సమాచారం మేరకు గొల్లపాలెం ఎస్సై ఎం. మోహన్ కుమార్ , క్రైమ్ డిటెక్షన్ టీం డిసెంబర్ 19 సాయంత్రం కోలంక గ్రామ శివారు గోపిపేట వంతెన వద్ద నిఘా పెట్టారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముల్లాడి విజయ్ కుమార్, పైసింగి రాధాకృష్ణ, ముల్లాడి సతీష్, పరంశెట్టి బుజ్జి వెంకట దుర్గారావులను అదుపులోకి తీసుకుని విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి.

రికవరీ చేసిన సొత్తు వివరాలు:

బంగారం: 452 గ్రాముల బంగారు ఆభరణాలు (విలువ సుమారు ?56 లక్షలు).

వాహనాలు: చోరీకి గురైన 5 మోటార్ సైకిళ్లు వాటి విలువ రెండు లక్షలు..

సీజ్ చేసినవి: నేరాలకు ఉపయోగించిన మరో 2 బైకులు.

మహిళల పాలిట యమపాశం..

ఈ ముఠా ప్రధానంగా ఒంటరిగా వెళ్లే మహిళలు, వృద్ధులను లక్ష్యంగా చేసుకునేవారు. వారు పవిత్రంగా భావించే మంగళసూత్రాలను, బంగారు గొలుసులను బైకులపై వేగంగా వచ్చి లాక్కెళ్లేవారు. అరెస్టయిన వారిలో విజయ్ కుమార్, రాధాకృష్ణలపై అత్యధికంగా 22 నుంచి 25 కేసులు ఉండటం గమనార్హం. కాకినాడ జిల్లాతో పాటు కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాల్లోనూ వీరు పంజా విసిరారు.

పోలీసు యంత్రాంగానికి ప్రశంసల జల్లు

అత్యంత క్లిష్టమైన ఈ కేసును ఛేదించడంలో అద్భుతమైన



ప్రతిభ కనబరిచిన రూరల్ సీఐ చైతన్య కృష్ణ, ఎస్సై మోహన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ నరసింగరావు, కానిస్టేబుల్ గోవిందరాజులు , ఐటీ కోర్ సిబ్బందిని ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. క్షేత్రస్థాయిలో ప్రాణాలకు తెగించి దొంగలను వేటాడిన సిబ్బందికి రివార్డులను ప్రకటించారు.

"ప్రజల భద్రతే మా ప్రాధాన్యత... నేరస్థులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదు" అని ఈ సందర్భంగా శనివారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ హెచ్చరించారు. పాత్రికేయులకు నిందితుల వివరాలతోపాటు, రికవరీ చేసిన సొత్తును డిస్ప్లేలో చూపించి, కొందరు బాధితులతో సంఘటనల గురించి మాట్లాడించి , పోలీసులు కేసులన చేదించడంపై ఆనందాన్ని స్వయంగా వారితోనే తెలియజేసేలా ఏర్పాటు చేశారు . అనంతరం నిందితులను శనివారం కోర్టులో హాజరుపరిచగా .. కోర్టువారికి రిమాండ్ విధించారు.

## తాళ్లపాలెంలో విద్యార్థులతో సీఎం చంద్రబాబు మాటామంతి

అనకాపల్లి డిసెంబర్ 20(భారత శక్తి):

– తాళ్లపాలెంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థినులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముచ్చటించారు. ముస్తాబు కార్యక్రమం ద్వారా విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించే విధానాలను స్వయంగా పరిశీలించారు. తరువాత రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. సీఎం మాట్లాడుతూ తాళ్లపాలెం రెసిడెన్షియల్ పాఠశాల నుంచే రాష్ట్రవ్యాప్తంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. విద్యార్థుల్లో వ్యక్తిగత శుభ్రతను, ఆరోగ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా ఈ కార్యక్రమం చేపట్టాం. పాఠశాలకు చక్కటి యూనిఫాంతో వచ్చి, పరిశుభ్రమైన వాతావరణంలో చదువుకోవాలి. ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ ముస్తాబు కార్యక్రమం ప్రయోగాత్మకంగా ప్రారంభించారని అన్నారు. ఈ తరహా కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో శ్రద్ధ వస్తుంది. ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో 75 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ వరకూ చదువుతున్నారు. ముస్తాబు లాంటి కార్యక్రమం వల్ల వ్యక్తిగత శుభ్రతతో పాటు నాయకత్వ లక్షణాలు కూడా వస్తాయి. చక్కగా తలదువ్వుకోవటం, భోజనానికి ముందు శుభ్రంగా చేతులు కడుక్కోవటం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. మీ అందరికీ మంచి భవిష్యత్తు రావాలని కోరుతున్నాను. మీ తల్లితండ్రులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా మీపై ఆశలు పెట్టుకుంది. అందరికీ తల్లికి వందనం కింద ఆర్థిక సాయం అందించాం. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలనే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, భోజనం అన్నీ ఉచితంగానే ఇస్తున్నాం. జీవితంలో ఏం సాధించాలన్నా చిన్న వయస్సు నుంచే కృషి చేయాలని అన్నారు. విద్యార్థులంతా రాష్ట్రానికి చెందిన ఆస్తి. మీరంతా నాలెడ్జి ఎకానమీలో భాగం. మంచి మంచి ఉద్యోగాల్లో విద్యార్థులు అంతా రాణించాలని ఆకాంక్షిస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మంది విద్యార్థుల ఆరోగ్యాన్ని కూడా త్వరలోనే పరీక్షిస్తాం. మీరంతా ఆరోగ్యంగా ఉండేలా మంచి పౌష్టికాహారం ఇస్తున్నాం. మీ విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యాశాఖలో వినూత్నమైన సంస్కరణలు తీసుకువస్తున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ్ ఆంధ్ర, యోగా కార్యక్రమం

సుండి పెంట డిసెంబర్ 20,



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమమును కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.హుస్సేన్ భాష అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈనెల థీమ్ "పరిసరాలలో అవకాశాలు" అనే అంశం గురించి కళాశాల ప్రిన్సిపల్ ప్రస్తావిస్తూ నేటి సమాజంలో పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ సమాజానికి ఆర్థికంగా ఉపయోగపడే పలు అంశాలను విద్యార్థులకు వివరించారు. దీనిలో భాగంగా ప్రతి ఒక్కరూ పలువిధములైన మొక్కలను పెంచి వాటిని నర్సరీల వరకు విస్తరింపజేసి స్వయంగా ఆర్థికంగా బలపడాలని ఇలాంటి అనేక విధానాలను వారు పేర్కొన్నారు. అలాగే "మెంటల్ హెల్త్ వెల్ బీయింగ్" కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థి ధ్యానము, యోగ వంటి ప్రక్రియలు చేయుట ద్వారా మానసిక ఆరోగ్యము వృద్ధి చెందుతుందని కళాశాల ప్రిన్సిపల్ గారు వివరించారు. తదుపరి సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టి. ఇందిరా ప్రియదర్శిని, ఎస్కే షాహిదా, డాక్టర్ వై. కిరణ్ కుమార్ మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాత వస్తువుల పునర్వినియోగంతో పర్యావరణ పరిరక్షణ:

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు,: కమిషనర్ ఎన్.మౌర్య

నిత్యావసర వస్తువుల పునర్ వినియోగంతో పర్యావరణ పరిరక్షణ మరింత ఊతం ఇస్తుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య చెప్పారు. రాష్ట్రంలోనే తొలిసారి ఆర్ ఆర్ ఆర్ ( రీసైకిల్, రీయూజ్, రెడ్యూస్) ను నగరంలోని అన్ని అపార్ట్మెంట్ లలో అమలు చేయనున్నట్లు తెలిపారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద్రాలో భాగంగా ఉపాధ్యాయ నగర్ లోని శ్రీచక్ర అపార్ట్మెంట్ లో డ్రాప్ బాక్స్ ను, వ్యర్థాలను సేకరించే వాహనాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్. మౌర్య, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు అన్నా అనిత, నారాయణ, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంఘం చైర్మన్ రుద్రకోటి సదాశివం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అపార్ట్మెంట్ లలో పాత బట్టలు, చెప్పులు, పుస్తకాలు ఎక్కువగా పోగవుతున్నాయని చెప్పారు. వీటిని కలెక్ట్ చేసేందుకు ప్రతి అపార్ట్మెంట్ వద్ద డ్రాప్ బాక్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. డ్రాప్ బాక్స్ నుంచి కలెక్ట్ చేసిన పాత వస్తువులను అనాథ, వృద్ధాశ్రమాలకు, మురికివాడల్లో నివసించే ప్రజలకు వాటిని అందించి పునర్ వినియోగంకు ప్రాధాన్యత ఇస్తామని ఆయన



తెలిపారు. ట్రిపుల్ ఆర్ వల్ల దీర్ఘకాలంలో పర్యావరణ పరిరక్షణ కు ఎంతో దోహదం చేస్తుందని ఆయన చెప్పారు. సూర్య ఘర్ సోలార్ ను అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర లో అందరూ భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. రాష్ట ప్రభుత్వం ఈ సంవత్సరం జనవరి నుండి ప్రతి మూడవ శనివారం ప్రత్యేక థీమ్ తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వారం ఆపర్చునిటీస్ ఇన్ ఎన్విరాన్మెంట్ అనే నినాదంతో కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. మన ఇంటి నుండి ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను సరైన పద్ధతిలో పునర్ వినియోగంలోకి తేవడమే దీని అర్థం అని తెలిపారు. నగరంలో సేకరించిన తడి, పొడి చెత్తను ఉపయోగకరమైనవి గా మార్చేందుకు తూకివాకం వద్ద ప్లాంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. పొడిచెత్త లో మనం వాడే ప్లాస్టిక్ బాటిల్స్ వేరు చేసి సిమెంట్ ఫ్యాక్టరీ లకు పంపడం జరుగుతుందని తెలిపారు. తడి చెత్త నుండి ఆర్గానిక్ ఎరువులు, బయోగ్యాస్ ఉత్పత్తి



చేయడం జరుగుతుందని తెలిపారు. ఇలా చెత్త నిర్వహణ చేస్తున్నామని, మీరందరూ కూడా ఒకసారి ఈ ప్లాంట్ ను చూడాలని తెలిపారు. శ్రీ చక్ర అపార్ట్మెంట్ లో ఎక్కువ మంది నివాసాలు ఉన్నారని, మీరందరూ వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. వ్యర్థాలను కాలువల్లో వేయడం వలన చెత్త పేరుకు పోయి మురికినీరు ఎక్కడికక్కడ ఆగిపోయి, అపరిశుభ్రత ఏర్పడుతోందని తెలిపారు. కావున వ్యర్థాలను మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బంది ఇస్తే వ్యర్థాలను వినియోగంలోనికి తెస్తామని తెలిపారు. అలాగే మీకు ఉపయోగపడని దుస్తులు, పుస్తకాలు, వస్తువులు వంటి వాటిని ట్రిపుల్ ఆర్ సెంటర్ లో ఇవ్వాలని తెలిపారు. విద్యుత్ ఆదా చేయడం వంటి వాటిని కూడా చేయడం వలన పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, ప్రజాప్రతినిధులు, అపార్ట్మెంట్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ముస్లిం ఐక్యత దినోత్సవం నిర్వహించిన ప్రజా సంఘాలు

## స్వతంత్ర సమరయోధులకు నివాళులు అర్పించిన ప్రజా సంఘాల నాయకులు

### రాంప్రసాద్ బిస్మిల్-అష్ఫాక్ కుల్లా ఖాన్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి ప్రజా సంఘాల డిమాండ్

బద్వేలు డిసెంబర్ 20,

బద్వేల్ పట్టణం నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్యాలయం నందు శుక్రవారం ఉదయం 11 గంటలకు స్వతంత్ర సమరయోధులు రాంప్రసాద్ బిస్మిల్ - అష్ఫాఖ్ కుల్లా ఖాన్ లా 98 వ వర్ధంతికి ఆవాజ్ కమిటీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది ,ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వచ్చేసిన ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు పి,చాంద్ బాషా,ఆర్యవైశ్య వర్తక సంఘం బద్వేల్ పట్టణ అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, మహనీయుల ఆశయ సాధన వ్యవస్థాపకులు బద్వేల్ గురుమూర్తి ,బద్దల కళా పీఠం అధ్యక్షులు సాంబశివ రెడ్డి, మాట్లాడుతూ భారతదేశం బ్రిటిష్ పాలకుల కబంధహస్తాల నుండి మాతృభూమిని విముక్తి చేయాలని తపన ఇరువురికి ఏర్పడింది,ఇరువురు చదువుని మధ్యలోనే స్వస్తి పలికి బ్రిటిష్ పాలన నుండి విముక్తి కలిగించాలని హిందుస్థాన్ పబ్లికేషన్ అనే సంస్థలు చేరి జాతీయోద్యమ చరిత్రలో ఉత్తేజ పూరితమై నారు ,భారత ప్రజలను పీడించి పన్నులు వసూలు చేసి ఆ ఖజానాను బ్రిటిష్ అధికారులు తమ దేశమును తీసుకుని వెళ్లే దానికి సిద్ధం కాగా ఈ ఖజానా భారత ప్రజల నుండి పీడించి వసూలు చేసినారు అని ఇది భారత ప్రజలకే చెందాలని కొంతమంది విప్లవకారులు మొండి పట్టు పట్టారు కాకోరి రైలు సంఘటన' బిస్మిల్ నాయకత్వంలో జరిగింది. ఈ సంఘటనలో పాల్గొనడం అష్ఫాఖుల్లా ఖాన్‌కు ఇష్టం లేదు. బాల్య థలో ఉన్న విప్లవోద్యమానికి ఇది గొడ్డలిపెట్టు కాగలదని ఆయన తన సహచరులకు, నాయకుడు బిస్మిల్‌కు నచ్చచెప్పేందుకు విఫల ప్రయత్నం చేశాడు. అత్యధికుల అభిప్రాయాన్ని గౌరవించే ప్రజాస్వామిక వాది అఫ్ఫాఖుల్లా చివరకు ఉమ్మడి నిర్ణయాన్ని అంగీకరించక తప్పలేదు. కాకోరి రైలు సంఘటన నేరభారాన్ని, ఆ నేర బాధ్యతను పూర్తిగా తాను స్వీకరిస్తూ ఒప్పుకోవడం జరిగింది, అష్ఫాక్-బిస్మిల్ మిత్రద్వయం మాతృభూమి విముక్తి పోరాటంలో కలసి మెలసి పాల్గొనటం మాత్రమే కాకుండా కంటక ప్రాయమైన ఆ మార్గంలో ఎదురైన అన్ని కష్ట నష్టాలతోపాటు చివరకు ఉరిశిక్షలను కూడా సంతోషంగా స్వీకరించి చిరస్మరణీయులయ్యారు. చివరి రోజుల్లో కూడా మత ప్రసక్తి లేకుండా భారతీయులంతా కలసిమెలసి ఉండాల్సిందిగా అష్ఫాఖుల్లా ఖాన్ ప్రజలను కోరారు. 1927 డిసెంబరు 19న ఆయనను ఉత్తరప్రదేశ్‌లోని ఫైజాబాదు జైలులో ఉరి తీస్తారనగా, డిసెంబరు 16న జైలు నుండి దేశవాసులను ఉద్దేశిస్తూ ఒక లేఖ రాశాడు. ఆ లేఖలో, 'భారతదేశ సోదరులారా మీరు ఏ మతానికి, సంప్రదాయానికి చెందిన




వారైనా సరే, దేశసేవలో కృషిచేయండి. వృథాగా పరస్పరం కలహించకండి. అన్ని పనులూ ఒకే లక్ష్యాన్ని సాధించేందుకు సాధనాలు. అలాంటప్పుడు ఈ వ్యర్థపు కోట్లాటలూ, కుమ్ములాటలు ఎందుకు ఐకమత్యంతో దేశంలోని దొరతనాన్ని ఎదిరించి స్వతంత్రం తీసుకొని రావాలన్నారు చివరగా అందరికి నా సలాం. భారతదేశం స్వతంత్రమగుగాక. నా సోదరులు సుఖంగా ఉందురు గాక అంటూ తన ఆకాంక్షను వ్యక్తం చేశారు,చివరకు నేటి దినం ఫైజా బాదు జైల్లో ఇద్దరికీ ఉరిశిక్ష విధించారు,వీరు చేసిన త్యాగాలను చరిత్రను ప్రభుత్వం, విద్యార్థుల పాఠ్యాంశాల్లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ ఆవాజ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్, అబ్దుల్ సత్తార్ ,ఎస్,అన్వర్ భాష , సిఐటియు జిల్లా కార్యదర్శి కె, శ్రీనివాసులు , ఎన్, గేంద్రబాబు, ఎం, కొండయ్య ,వృత్తిదారుల సంఘం బద్వేల్ పట్టణ కార్యదర్శి జి, నాగార్జున ,కెవిపిఎస్ బద్వేల్ పట్టణ కార్యదర్శి ఎస్, రాయప్ప ,దళిత సంఘం నాయకులు కె, మురళి, టెలిఫోన్ బాలయ్య ,ముస్లిం నాయకులు సలీం మౌలానా,అంజాద్ ,రఫీ , ఆవాజ్ నాయకులు ఎస్ రహీం ,కేబి రసూల్ ,ఖాజా గౌస్ ,అల్లా బకాష్ ,షావలి ,కమల్ భాష ,ప్రభాస్ ,నాగూర్ తదితరులు పాల్గొన్నారు

# రాజీ మార్గమే రాజ మార్గం... ఈ నెల 21 న జాతీయ లోక్ అదాలత్

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

నిర్మల్ డిసెంబర్ 20,



శనివారం, ఆదివారం జరిగే జాతీయ లోక్ అదాలత్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా కక్షిదారులు కోర్టు పరిధిలో ఉన్న వివిధ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

చాలా మంది ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన , తక్కువ ఖర్చుతో పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలియ జేశారు.ఇందులో చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు , సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,న్యాయ స్థానాల్లో పెండింగ్లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చన్నారు.అంతేకాకుండా, ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కావున, ఇరు పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. కోర్టు లో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.

## కోహెడ సర్పంచ్ బందెల సుజాత, బాలకిషన్ ఘన సన్మానం

:కోహెడ డిసెంబర్ 20,

కోహెడ గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కొహెడ సర్పంచ్ గా ఘన విజయం సాధించిన బందేల సుజాత, బాలకిషన్ మర్యాదపూర్వకంగా కలిసి, స్వీట్, శాలువాతో ఘన సన్మానం చేసిన ముస్లిం మైనారిటీ మహిళల తరపున శుభాకాంక్షలు తెలియజేసిన కోహెడ గ్రామ మైనార్టీ మహిళ నాయకురాలు.బందెల సుజాత, బాలకిషన్ ను మైనారిటీలకు అన్ని విధాలుగా సహాయపడాలని కొహెడ ముస్లిం మైనారిటీ మహిళా నాయకురాలు కోరారు.

# బాల్య వివాహాలను నిర్మూలించడానికి, 2025 మొదలగు అంశాలపై 100 రోజుల కార్యక్రమాలు

కడప, డిసెంబర్ 20(భారత శక్తి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా, డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప మరియు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు, పానెల్ న్యాయవాదులచే కడప నగరం సరోజినీ నగర్ ఎస్టి కాలనీ నందు 20-12-2025 వ తేదీన "నల్సా (ఆశ-అవగాహన, మద్దతు, సహాయం మరియు చర్య) ప్రామాణిక ఆపరేటింగ్ విధానం ? బాల్య వివాహాలను నిర్మూలించడానికి, 2025 మొదలగు అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు మరియు చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 ప్రచార కార్యక్రమాలు" నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్సా (ఆశ- అవగాహన, మద్దతు, సహాయం, మరియు చర్య) అని అర్థం, దీనిని ముఖ్యంగా బాల్య వివాహాలను నివారించడానికి జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అమలు చేస్తున్న ఒక ముఖ్యమైన విధానం, దీని ద్వారా బాధితులకు చట్టపరమైన సహాయం, మానసిక కౌన్సిలింగ్, పునరావాసం కల్పించడంతో పాటు సమాజంలో అవగాహన కల్పిస్తారు. ఈ నల్సా యూనిట్ జిల్లా స్థాయిలో పనిచేస్తూ, చైల్డ్ మ్యారేజ్ ప్రోహిబిషన్ ఆఫీసర్, అంగన్‌వాడీ కార్యకర్తలు, పోలీసులతో కలిసి పనిచేసి, బాలికల హక్కులను కాపాడుతుంది.



ముఖ్య ఉద్దేశ్యాలు:అవగాహన: బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించడం.మద్దతు: బాల్య వివాహాల నుండి రక్షించబడిన వారికి మానసిక, సామాజిక మద్దతు అందించడం.సహాయం: బాధితులకు ఉచిత చట్టపరమైన సలహా, కోర్టులో ప్రాతినిధ్యం, పునరావాసం (విద్య, వృత్తి శిక్షణ) కల్పించడం.చర్య: ఫిర్యాదులు స్వీకరించడం, చట్టపరమైన చర్యలు తీసుకోవడం, అధికారులతో సమన్వయం చేయడం, లోక్ అదాలత్‌ల ద్వారా పరిష్కారం చూపడం. ఆశ యొక్క యూనిట్ నిర్మాణం:జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ నేతృత్వంలో ఈ యూనిట్ ఏర్పాటు చేయబడుతుంది. ఇందులో జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి, ఫ్యామిలీ కోర్టు జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సభ్యులుగా ఉంటారు. నల్సా పాత్ర:నల్సా అనేది బలహీన వర్గాల వారికి ఉచిత న్యాయ సేవలు అందించే సంస్థ. ఆశ ప్రోగ్రామ్ ద్వారా బాల్య వివాహాల నిర్మూలనలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. సంక్షిప్తంగా: ఆశ అనేది బాల్య వివాహాల నివారణకు నల్సా ప్రారంభించిన ఒక సమగ్ర కార్యక్రమం, ఇది చట్టపరమైన, సామాజిక, మానసిక సహాయాన్ని అందిస్తూ, బాధితులకు అండగా నిలుస్తుంది. చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది నీలకంఠేశ్వర్ రెడ్డి, పారా లీగల్ వాలంటరీలు దశరథ రామిరెడ్డి, శ్రీనివాసులు, నిర్మల, లక్ష్మీ భవాని, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

# ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

## –జిల్లా ప్రజలందరికీ ముందస్తు గా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు
## –ప్రేమ, దయ, క్షమ గుణాలకు ప్రతి రూపం ఏసుక్రీస్తు.
## –ప్రభుత్వ విప్ మరియు కడప శాసన సభ్యులు

వై ఎస్ ఆర్ కడప,డిసెంబర్ 20(భారత శక్తి):

ప్రేమ,దయ,క్షమ గుణాలకు ప్రతి రూపం ఏసుక్రీస్తు అని జిల్లా ప్రజలందరికీ ముందస్తు గా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు అని ప్రభుత్వ విప్ మరియు కడప శాసన సభ్యురాలు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి తెలిపారు.

శనివారం జిల్లా సచివాలయం లోని పి జి ఆర్ ఎస్ సమావేశపు మందిరం నందు క్రిస్మస్ పండుగ ను పురస్కరించుకుని మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు కడప శాసన సభ్యురాలు మాట్లాడుతూ...ఏసుక్రీస్తు ప్రేమ, దయ,క్షమ గుణాలకు ప్రతి రూపం అని,ప్రతి ఒక్కరి జీవితాల్లో క్రిస్మస్ పండుగ వెలుగులు నింపాలని తెలిపారు.జిల్లా ప్రజలందరికీ ముందస్తు గా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు అన్నారు.

క్రిస్మస్ పండుగ తో పండుగ వాతావరణం మొదలు అయి సంక్రాంతి పండుగ తో ముగుస్తుందనన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరిని గౌరవిస్తూ వారి సాంప్రదాయాలను కూడా గౌరవిస్తూ ముందుకు పోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనన్నారు.నేను చిన్నప్పటి నుంచి క్రిస్టియన్ స్కూల్స్ లోనే విద్య ను అభ్యసించానని గుర్తు చేసుకొన్నారు.క్రిస్మస్ పండగను సంతోషంగా ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వంఅన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు పనిచేస్తుందన్నారు. డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ



ఏసుక్రీస్తు పుట్టినరోజును పండుగగా నిర్వహించడంసంతోషదాయకమన్నారు. క్రిస్మస్ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని తెలిపారు. మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి హిదయతుల్లా మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ను అందరూ సంతోషం తో జరుపుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేకును కోసి క్రైస్తవ పెద్దలు, పాస్టర్లకు పంచిపెట్టారు. అనంతరం కొవ్వొత్తులతో క్యాండిల్ లైట్ నిర్వహించారు.సెమి క్రిస్మస్ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాలలో ముందస్తుగా నిర్వహించడం సంతోషకరమని పాస్టర్లు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిషప్ లు కె. సామ్యూల్,డేనియల్ కృష్ణ దాస్,పాస్టర్లు జాన్,మోహన్, ఓ.ప్రభుదాస్,రాజేష్ రంజిత్, ప్రసన్న దాస్, సంబంధిత శాఖల అధికారులు పెద్ద ఎత్తున క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# ప్రత్యేక డ్రైవ్‌లో 6గురు సెక్స్ వర్కర్లు, 11మంది ట్రాన్స్‌జెండర్లను అరెస్టు



సైబరాబాద్, డిసెంబర్ 20(భారత శక్తి):

సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ రాత్రిపూట దాడులు నిర్వహించి, వారం రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో 6గురు సెక్స్ వర్కర్లు మరియు 11మంది ట్రాన్స్‌జెండర్లను అరెస్టు చేశారు. 02 పిటా కేసుల్లో 06 బాధితులను రక్షించి 02 నిందితులను అరెస్టు చేశారు.

సైబరాబాద్ షీ టీమ్స్ 137 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి, బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర చర్యలకు పాల్పడుతున్న 66 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. 59 కేసుల్లో పెట్టీ కేసులు నమోదు చేసి, మిగిలిన వ్యక్తులకు కౌన్సెలింగ్ ఇచ్చింది. షీ టీమ్స్ మహిళా బాధితుల నుండి వివిధ మార్గాల ద్వారా 23 ఫిర్యాదులను కూడా స్వీకరించింది.

కుటుంబ సలహా కేంద్రాలు / అఆఇచి కేంద్రాలలో భార్యాభర్తల కుటుంబ వివాదాలలో ఉన్న 22 కుటుంబాలను తిరిగి కలిపేందుకు ప్రయత్నాలు జరిగాయి.

నివారణ మరియు అవగాహన చర్యలలో భాగంగా, ంఉఒజ మరియు ాఊఇ బృందాలు సైబరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాయి మరియు దాదాపు 7229 మంది సభ్యులు పాల్గొన్నారు, వీరికి మానవ అక్రమ రవాణా మరియు (పిల్లల అక్రమ రవాణా), ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, బాల్య వివాహాలు, పిల్లల హక్కులు, బాల కార్మికులు, వెంటాడటం, యాచించడం, సైబర్ బెదిరింపు, సైబర్ మోసాలు మొదలైనవి, మహిళా హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డయల్ 100 ప్రాముఖ్యత, నేరాలు 1930 మరియు ఇతర అంశాలపై కె. సృజన,

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, మహిళా �a శిశు భద్రతా విభాగం, సైబరాబాద్ అవగాహన కల్పించారు.

# అన్నదాతల ఆత్మహత్యలు ఆపాలి

(డిసెంబర్ 23నజాతీయ రైతు
దినోత్సవం సందర్భంగా)

సాయం లేకున్నా సాగుచేస్తున్న
రైతన్నకు సమస్యలే ఆస్తులైనాయి
మార్కెట్లో మోసాలే సంపదైనాయి
అన్నదాతకు ఆకలి మిగిలింది
ఆత్మహత్యే శరణ్యమైంది

భూమిని నమ్మినాటు వేసికొత
కోసి పంట పండించిన ఆరుగాలం
నీశ్రమకు ప్రతిఫలం లేక దిక్కులను
చుస్తూ దిగులునీపాలిట
గుది బండైంది

పరుల కొరకు పాటు పడే రైతన్న
నకిలీ విత్తనాలు కల్తీ ఎరువుల
కాఠిన్యతకు పురుగుమందుల
విషకౌగిట్లో చిక్కుకొని విలవిలలాడే
రైతన్న భలిపశువు అయిపోయి
కుటుంబం కుదేలైంది
ప్రకృతి విపత్తుల దాటికి పంట
పోయి ప్రాణాలు పోయి బావురు
మంటూ రైతు కుటుంబాలు వీధి
పాలై బతుకుకు భద్రతలేక
చావుకు భీమా రాక సమస్యల
సుడిగుండంలో జీవితం
గడుపుతున్నరైతన్నపంటకు
గిట్టుబాటు దర లేక దిక్కులేని
అనాధవైనావు

దుక్కి దున్ని, నాట్లు వేసికోతకోసి,
కుప్పనూర్చిమార్కెట్లోమరణ
శయ్యపై ప్రాణాలు వదులుతున్న
పట్టించుకునే అధికారుల
నిరాదరణ పాలకుల రాజకీయ
క్రీడలో బలవంతపు చావే
(నీ )రైతుల రేవాయే

వ్యవసాయం వదిలి బతుకుకై
పట్టణ బాట పట్టిననీకు
అడుగడుగున మోసాలే పలకరించె
ఆత్మహత్యలే నీఆస్తి ఆయే
కార్పొరేట్ మార్కెట్ కార్పొరేట్
వ్యవసాయం మయాజాలానికి
బలై కల్తి ఎరువులు విత్తనాలు
రాజ్యమేలి నీబతుకు ఛిద్రం చేసి
ఉరికొయ్యలుఅప్పులేనీఆస్తులయ్యే
అమ్మబోతే అడవి కొనబోతే
కొరివిలా తయారైన పాలకుల
ప్రవర్తన నీకు నిరాశ నిస్పృహ లనే
కానుకగా ఇచ్చే స్థితి మారాలి
నీపంటకునీవేదరనిర్ణయించు
కోవాలి

రుణ విముక్తి భూమిపై హక్కు
నీటి వనరుల సంపతి పెరగాలి
ఆపద అమ్మకాలు అంతం కావాలి
థళారీ వ్యవస్థ రద్దు కావాలి

రైతాంగ శ్రేయస్సేకేంద్రంగా
వ్యవసాయ విధానం ఉండాలి

వ్యవసాయ రంగం యువతను
ఆకర్షించే విధంగా విధి విధానాలు
రూపొందించాలి
ఉత్పాదక ఉత్పత్తి ఉపాధి కల్పన
రంగంగా వ్యవసాయంవర్ధిల్లాలి

ఆధునిక వ్యవసాయంఅభివృద్ధికి
ఊతం ఇవ్వాలి నేల తీరును
బట్టి పంటలు సేంద్రియ సాగుతో
మేలు రకం పంటలతో ప్రగతిశీల
సాగుయే లక్ష్యంగా ముందుకు
సాగాలి శాస్త్రీయ సాగుతో
సస్యశ్యామలమై సాగు స్వయం
స్వమృద్ధితో సాగాలి

అప్పుల ఊబిలో చిక్కినరైతన్నను
సబ్సిడీ రుణాలతో ఆదుకోవాలి
పాలకులు రైతే సంక్షేమమేకేంద్రంగా
సాగువిధానంతో చేయూత నిచ్చి
అన్నధాతలను ఆదుకోవాలి

జై జవాన్ జై కిసాన్అనే నినాదాన్ని
కర్షక సంక్షేమవిధానంగా అమలు
చేయాలి
దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా
నిలిచే కర్షకలోక సమగ్ర ఆర్థిక
వికాసానికి ప్రభుత్వం పూనుకోవాలి
రైతునే నిజమైన రాజును చేయాలి
అన్నదాతల ఆత్మ హత్యాలు
ఆపాలి భారత్ ను అన్నపూర్ణగా
నిలుపాలి

(భారత 5వ మాజీ ప్రధాన మంత్రి చౌదరి చరణ్ సింగ్ జన్మదినాన్ని (కిసాన్ దివాస్ గా) జాతీయ రైతు దినోత్సవంగా నిర్వహిస్తున్న సందర్భంగా)



నేదునూరి కనకయ్య
రాష్ట్ర అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
కరీంనగర్
9440245771

# బాల్య వివాహ నిషేధ అధికారులకు (సీడీపీఓలు మరియు సూపర్‌వైజర్లు) ఒక రోజు శిక్షణ

కడప, డిసెంబర్ 20(భారత శక్తి) : వైఎస్ఆర్ కడప జిల్లాలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహ నిషేధ అధికారులు (సీడీపీఓలు మరియు



సూపర్‌వైజర్లు) కు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణ "బాల్య వివాహ ముక్త భారత్" అభియాన్‌లో భాగంగా 100 రోజుల చర్యల ప్రణాళికను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేయబడింది. శిక్షణలో పాల్గొన్న అధికారులు ఖఅఓం–2006 (బాల్య వివాహ నిషేధ చట్టం, 2006) మరియు ంఖఖఅఓఖీ–2023 (ఆంధ్రప్రదేశ్ బాల్య వివాహ నిషేధ నియమాలు, 2023) ప్రకారం తమ పాత్రలు మరియు బాధ్యతలపై లోతైన అవగాహన పొందారు.

శిక్షణలో ముఖ్యాంశాలు:

పాత్రలు మరియు బాధ్యతలు: Knz+–2006 ప్రకారం, బాల్య వివాహాలను నిరోధించడం, బాధితులను రక్షించడం, దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం వంటి బాధ్యతలు హైలైట్ చేయబడ్డాయి. ంఖఖఅఓఖీ–2023 ప్రకారం, స్థానిక స్థాయిలో మానిటరింగ్, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, పోలీసులు మరియు ఇతర శాఖలతో సమన్వయం చేయడం వంటి నియమాలు వివరించబడ్డాయి. అధికారులు బాల్య వివాహాలను ముందుగా గుర్తించి, నివారించడంలో తమ పాత్రను బలోపేతం చేసుకోవాలని సూచించబడింది.

గ్రూప్ డిస్కషన్లలో గుర్తించిన సమస్యలు:

గ్రూప్ చర్చలలో పాల్గొన్నవారు బాల్య వివాహాలకు సంబంధించిన పలు సవాళ్లను గుర్తించారు. వీటిలో: సమాజంలో సాంస్కృతిక మరియు సాంప్రదాయిక ఒత్తిళ్లు, దీని వల్ల బాల్య వివాహాలు రహస్యంగా జరుగుతున్నాయి.అవగాహన లోపం ఆర్థిక మరియు సామాజిక కారణాల వల్ల బాలికలు ప్రమాదంలో పడుతున్నాయి.ఈ సమస్యలను పరిష్కరించడానికి 100 రోజుల చర్యల ప్రణాళికలో భాగంగా, అవగాహన క్యాంపెయిన్లు, సమాజ సమీకరణలు, శిక్షణలు మరియు మానిటరింగ్ వ్యవస్థలను బలోపేతం చేయాలని నిర్ణయించబడింది. "బాల్య వివాహ ముక్త భారత్" అభియాన్ లక్ష్యాలను సాధించడానికి ఈ శిక్షణ కీలకమైనది అని శాఖ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో 13 ప్రాజెక్ట్ లలోని సీడీపీఓ లు, సూపర్వైజర్ లు, మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య సిబ్బంది పాల్గొన్నారు.

# బేల్ ట్రీ హోటల్స్ కిచెన్ సెక్షన్ ను ప్రారంభించిన 'కుంభమేళా' ఫేమ్ మోనాలిసా

హైదరాబాద్ డిసెంబర్ 20(భారత శక్తి)

నగరంలోని ప్రముఖ ఆతిథ్య రంగ సంస్థ 'బేల్ ట్రీ హోటల్' తన సేవలను మరింత విస్తరిస్తూ, అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దిన నూతన కిచెన్ విభాగాన్ని ఘనంగా ప్రముఖ సినీ నటి, 'కుంభమేళా' ఫేమ్ మోనాలిసా శనివారం ఉదయం ప్రారంభించారు.హోటల్ యాజమాన్యం మరియు సిబ్బంది మోనాలిసాకు ఘనస్వాగతం పలికారు. రిబ్బన్ కట్ చేసి, సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆమె కిచెన్ విభాగాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హోటల్ పరిసర ప్రాంతాలు అభిమానుల కోలాహలంతో కిక్కిరిసిపోయాయి.కిచెన్‌ను ప్రారంభించిన అనంతరం మోనాలిసా మాట్లాడుతూ.. "బేల్ ట్రీ హోటల్ కిచెన్ విభాగం చాలా శుభ్రంగా, అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండటం సంతోషంగా ఉంది. ఆహార ప్రియులకు ఇక్కడ అద్భుతమైన రుచులు అందుతాయని నాకు నమ్మకం ఉంది. ముఖ్యంగా ఇక్కడి వాతావరణం, ఆతిథ్యం చాలా బాగున్నాయి" అని కొనియాడారు. స్వయంగా కొన్ని వంటకాలను పరిశీలించిన ఆమె స్వయంగా కిచెన్ లో కాఫీ కూడా తయారుచేసి అందరిని ఆశ్చర్యపరిచారు అక్కడ చేయుబోయే వంటకాల గురించి మాట్లాడుతూ షెఫ్‌ల నైపుణ్యాన్ని అభినందించారు.ఈ సందర్భంగా.. బేల్ ట్రీ హోటల్స్ అధినేత రాజారెడ్డి హోటల్స్ పేరు వెనుక ఉన్న ఆధ్యాత్మిక నేపథ్యం, పరమశివునిపై తనకున్న భక్తి గురించి ఆసక్తికర విశేషాలు వెల్లడించారు."మేము మా హోటల్‌కు 'బేల్ ట్రీ' (ఃజీవత్రీ ఎతీవవ) అని పేరు పెట్టడానికి ప్రధాన కారణం శివుడు. బేల్ ట్రీ అంటే తెలుగులో బిల్వ వృక్షం. బిల్వ పత్రం అంటే ఆ పరమశివుడికి అత్యంత ప్రీతిపాత్రమైనది.

# క్రీస్తు సందేశం.. లోకానికి మార్గదర్శకం:

## జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బి. పద్మజ

కడప, డిసెంబర్ 20(భారత శక్తి) : లోక రక్షణ కోసమే ఇలలో జన్మించిన క్రీస్తు సందేశాలు సర్వ మానవాళికి మార్గదర్శకం అని.. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బి. పద్మజ కొనియాడారు.

శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో డీఐపిఆర్వో బి.పద్మజ అధ్యక్షతన "ముందస్తు క్రిస్మస్ వేడుక" ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోకరక్షణ కోసం జన్మించిన యేసుక్రీస్తు లోకాన్ని సన్మార్గంలో నడిపించేందుకు శాంతి సందేశం ఇచ్చారు. శాంతి, ప్రేమ అనేవి మనిషిని మనిషిగా మారుస్తాయని తెలిపిన ఆయన లోకానికి ఆదర్శం అని గుర్తు చేశారు. ఆ కారుణమయుడి ఆశీర్వాదాలు మనపై ఎల్లప్పుడూ మెండుగా వుంటాయనే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ క్రమశిక్షణ, మంచి గుణగణాలు, సమయ పాలన మనిషి వ్యక్తిత్వాన్ని మరింత ఉన్నతంగా తీర్చి దిద్దుతాయన్నారు. కుల మతాలకు అతీతంగా, ప్రతి ఉద్యోగి తాము పనిచేసే కార్యాలయాన్ని సొంత ఇంటిలా, సహోద్యోగులను కుటుంబ సభ్యులుగా భావించినపుడే కార్యాలయాలు కలతలు లేని నిలయాలుగా మారుతాయన్నారు. ఉద్యోగుల మధ్య స్నేహ భావం, సహకారాల ధోరణి పెరిగినపుడే ఆయా శాఖలతో పాటు జిల్లా కూడా అభివృద్ధి పథంలో నడుస్తుందని హితవు పలికారు. ఈ క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో సంతోషాలను నింపాలని ఆకాంక్షిస్తూ క్రిస్మస్ శు




భాకాంక్షలు తెలిపారు.

అనంతరం డీఐపీఆర్వో పద్మజ కొవ్వొత్తుల వెలుగులో క్రిస్మస్ కేకును కత్తిరించి కార్యాలయంలో అధికారులు, సిబ్బందికి పంచి పెట్టారు. ప్రతి ఒక్కరికీ పేరుపేరునా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి క్రైస్తవ సిబ్బందికి కానుకలను అందించారు.

ఈ కార్యక్రమంలో డీఇఇఇ శ్రీనివాసరావు, డివిల్ పిఆర్వో సునీల్ సాగర్, పిఆర్వో రవికుమార్, ఏవీఎస్ నాగయ్య, సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ బాషా, టైపిస్టులు శ్రీవాణి, కేశవర్ధిని, ఆర్.ఏ. ఈశ్వరయ్య, సోహైల్ ఖాన్, టీఏ కృష్ణ హరి, అజ్మతుల్లా, లక్ష్మీపతి, విజయ కుమారి, షాహీనా బేగం, ముంతాజ్ బేగం, సునీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిప్రెషన్ వచ్చిన వారిలో కనిపించే లక్షణాలు ఇవే.. ఇలా ఉంటే జాగ్రత్త..!



నేటికాలంలో యువత ఎదుర్కొంటున్న మానసికపరమైన సమస్యలల్లో డిప్రెషన్ ఒకటి. ప్రతి ఒక్కరు ఏదో ఒక సమయంలో డిప్రెషన్ తో బాధపడతారని అధ్యయనాలు చెబుతున్నాయి. వయసుతో సంబంధం లేకుండా, స్త్రీ, పురుష బేధం లేకుండా అందరూ ఈ సమస్య బారిన పడుతున్నారు. డిప్రెషన్ అనేది ఒకరకమైన సాధారణ మానసిక పరిస్థితి. ఇది మన ఆలోచనా విధానంపై, మన ప్రవర్తనపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. డిప్రెషన్ తో బాధపడే వారు ఎల్లప్పుడూ విచారంగా, ఏదో కోల్పోయినట్టుగా ఉంటారు. అంతేకాకుండా డిప్రెషన్ కు గురి అయినప్పుడు మన శరీరం మానసిక, శారీరక లక్షణాలను చూపిస్తుంది.

డిప్రెషన్ తో బాధపడే వారు ఎల్లప్పుడూ ఏమీ తోచనట్టుగా ఉంటారు. ఇది మీరు ఎక్కువ సమయంతో డిప్రెషన్ తో బాధపడుతున్నారని సూచిస్తుంది. పిల్లలు, యువతలో ఈ డిప్రెషన్ కొన్నిసార్లు చికాకును కూడా కలిగిస్తుంది. అలాగే డిప్రెషన్ తో బాధపడే వారు ఆనందంగా జీవించలేరు. వారు చేసే రోజువారి కార్యకలాపాలపై కూడా ఆసక్తిని కనబరచరు. సమయాన్ని వృథాగా గడిపేస్తూ ఉంటారు. అంతేకాకుండా డిప్రెషన్ కారణంగా ఆకలి తగ్గుతుంది. తినడానికి కూడా వీరు ఆసక్తి చూపించారు. శరీర బరువు కూడా తగ్గుతారు. ఇక డిప్రెషన్ వల్ల కనిపించే లక్షణాలల్లో నిద్రలేమి కూడా ఒకటి. త్వరగా మేల్కోవడం, రాత్రి ఎంత ప్రయత్నించినప్పటికీ నిద్ర పట్టకపోవడం వంటి లక్షణాలను కూడా డిప్రెషన్ తో బాధపడే వారిలో మనం గమనించవచ్చు.


శారీరక అశాంతి..

అలాగే డిప్రెషన్ తో బాధపడే వారు శారీరక అశాంతితో బాధపడతారని చెప్పవచ్చు. వీరికి శరీరం ఎప్పుడూ బరువుగా ఉంటుంది. కదలకుండా ఎక్కువ సమయం కూడా కూర్చోలేరు. సాధారణం కంటే కూడా ఈ సమస్యతో బాధపడే వారు తక్కువగా మాట్లాడతారు. డిప్రెషన్ కారణంగా శరీరం చూపించే లక్షణాలల్లో అలసట కూడా ఒకటి. ఈ సమస్యతో బాధపడే వారు ఎటువంటి పని చేయకపోయినప్పటికి ఎల్లప్పుడూ అలసటగా, నీరసంగా ఉంటారు. డిప్రెషన్ తో బాధపడే వారు ఎప్పుడూ కూడా నెగిటివ్ గా ఆలోచిస్తారు. వీరికి అపరాధ భావనలు ఎక్కువగా ఉంటాయి.

వ్యతిరేక ఆలోచనలు..ఉదాహరణకు నేను ఓడిపోయాను, నేను లేకుండా ఉంటే నా కుటుంబం బాగుంటుంది, నేను ప్రతిదీ చెడగొడతాను వంటి వ్యతిరేక ఆలోచనలను కలిగి ఉంటారు. డిప్రెషన్ తో బాధపడే వారు చేసే పనిపై శ్రద్ధ వహించలేరు. నిర్ణయాలు తీసుకోవడం కూడా ఇబ్బందిగా ఉంటుంది. అంతేకాకుండా డిప్రెషన్ తో బాధపడే వారిలో దీర్ఘకాలిక నొప్పులు వచ్చే అవకాశం ఉంది. అలాగే వీరికి లైంగిక కోరిక కూడా తగ్గుతుంది. అలాగే డిప్రెషన్ తో బాధపడే వారికి జీవితాన్ని ముగించాలనే ఆలోచనలు కూడా వస్తూ ఉంటాయి. ఈ విధమైన లక్షణాలు కనిపించిన వెంటనే మానసిక వైద్యులను కలిసి తగిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

# ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే నాగకేసరి మొక్క.. దీంతో ఏయే అనారోగ్యాలను నయం చేసుకోవచ్చంటే..?

ఆసియా దేశాలల్లో ఎక్కువగా కనిపించే అలంకార వృక్షాలల్లో నాగకేసరి మొక్క కూడా ఒకటి. దీనిని నాగకేసరి, నాగకేరములు, గజ కేసర, నాగచంప, తగునాగర వంటి వివిధ పేర్లతో పిలుస్తూ ఉంటారు. ఈ చెట్టు పువ్వులు చాలా ఆకర్షణీయంగా ఉంటాయి. అందంతో పాటు ఈ మొక్క ఔషధ గుణాలను కూడా కలిగి ఉంటుంది. ఈ మొక్క యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబయోల్ వంటి అనేక లక్షణాలను కలిగి ఉంటుంది. ఆయుర్వేదం ప్రకారం ఈ మొక్కను ఉపయోగించి అనేక రకాల అనారోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చు. జలుబు, దగ్గు, కఫం, జీర్ణ సంబంధిత సమస్యలు, చర్మ సమస్యలు, రక్తమొలలు వంటి అనేక రకాల అనారోగ్య సమస్యలను తగ్గించడంలో నాగకేసరి మొక్క మనకు ఎంతగానో దోహదపడుతుంది.



అజీర్ణం సమస్యతో మనలో చాలా మంది బాధపడుతూ ఉంటారు. అలాంటి వారు ఒక గిన్నెలో అర టీ స్పూన్ నాగకేసరి పొడిని తీసుకుని అందులో తేనె లేదా గోరు వెచ్చని నీరు వేసి కలపాలి. తేలికపాటి ఆహారం తీసుకున్న తరువాత ఈ మిశ్రమాన్ని రోజుకు ఒకటి లేదా రెండు సార్లు తీసుకోవాలి. ఈ విధంగా చేయడం వల్ల అజీర్ణ సమస్య తగ్గుతుంది. జీర్ణశక్తి మెరుగుపడి ఆకలి పెరుగుతుంది. అలాగే తరుచూ జ్వరం బారిన పడే వారు నాగకేసరి మొక్కను ఉపయోగించడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. పావు టీ స్పూన్ నాగకేసరి పొడిని తేనె లేదా గోరువెచ్చని నీటితో కలిపి పేస్ట్ లాగా చేసుకోవాలి. ఆహారం తీసుకున్న తరువాత ఈ మిశ్రమాన్ని తీసుకోవాలి. ఇలా రోజుకు ఒకటి లేదా రెండు సార్లు తీసుకోవడం వల్ల జ్వరం చాలా సులభంగా తగ్గుతుంది. అయితే ఈ మిశ్రమాన్ని తేలికపాటి ఆహారం తీసుకున్న తరువాత మాత్రమే తీసుకోవాలి.


రక్తమొలలు, ఆస్తమా..

రక్తమొలల సమస్యతో బాధపడే వారికి నాగకేసరి ఎంతగానో ఉపయోగపడుతుంది. పావు టీ స్పూన్ లేదా అర టీస్పూన్ నాగకేసరి పొడిలో తేనె వేసి కలపాలి. త్వరగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకున్న తరువాత ఈ మిశ్రమాన్ని తీసుకోవాలి. దీనిని రోజుకు ఒకటి లేదా రెండు సార్లు తీసుకోవచ్చు. ఇలా తీసుకోవడం వల్ల రక్తమొలల సమస్య నుండి చాలా సులభంగా బయటపడవచ్చు. అలాగే కఫ దోషాలను నివారించడంలో కూడా నాగకేసరి మనకు సహాయపడుతుంది. నాగకేసరి పొడిని పావు టీ స్పూన్ మోతాదులో తీసుకుని దీనిలో తేనె లేదా గోరువెచ్చని నీరు వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని తేలికపాటి ఆహారం తీసుకున్న తరువాత తీసుకోవాలి. రోజుకు ఒకటి లేదా రెండు సార్లు ఈ మిశ్రమాన్ని తీసుకోవచ్చు. ఇలా చేయడం వల్ల ఊపిరితిత్తులల్లో శ్లేష్మం ఎక్కువగా తయారవ్వకుండా ఉంటుంది. ఆస్తమా లక్షణాల నుండి ఉపశమనం కలుగుతుంది.

ఈ విధంగా నాగకేసరి మొక్క మనకు ఎంతగానో సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే పాలిచ్చే తల్లులు, గర్భిణీ స్త్రీలు, షుగర్ వ్యాధి గ్రస్తులు, గుండె సంబంధిత సమస్యలతో బాధపడే వారు ఈ చూర్ణాన్ని వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే వాడాలని వారు చెబుతున్నారు

# రోజూ కాఫీని తాగడం వల్ల కలిగే ఈ అద్భుతమైన లాభాల గురించి మీకు తెలుసా..?

మనలో చాలా మంది తమ రోజును ఒక కప్పు కాఫీతో ప్రారంభిస్తూ ఉంటారు. ఉదయం కాఫీ తాగనిదే వారికి రోజు గడిచినట్టుగా కూడా ఉండదు. అలాగే ఏకాగ్రత పెరగడానికి, పని మధ్యలో కొంత విశ్రాంతి లభించడానికి కూడా కాఫీని



తాగుతూ ఉంటారు. కాఫీ తాగడం వల్ల శరీరానికి ఉత్తేజం రావడంతో పాటు మనం అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. కాఫీ తాగడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. కాఫీ తాగడం వల్ల శరీర రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. కాఫీలో యాంటీ ఆక్సిడెంట్లు, పాలీఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి వ్యాధుల బారినుండి శరీరాన్ని కాపాడడంలో సహాయపడతాయి.

కాఫీలో కెఫిన్ అధికంగా ఉంటుంది. ఇది శరీరాన్ని, మనసును ఉత్తేజపరచడంలో దోహదపడుతుంది. కాఫీ తాగడం వల్ల ఏకాగ్రతతో పాటు జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుంది. ఇక కండరాలు బిగుసుకుపోకుండా చేయడంలో కూడా కాఫీ మనకు సహాయపడుతుంది. కాఫీ తీసుకోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. తలనొప్పి కూడా తగ్గుతుంది. అదే విధంగా వ్యాయామాలు ఎక్కువగా చేసేవారు, ఆటలు ఎక్కువగా ఆడేవారు కాఫీ తాగడం వల్ల మంచి ఫలితాలను పొందుతారు. కాఫీ తీసుకోవడం వల్ల శరీరం చురుకుగా ఉంటుంది. అలసట తగ్గుతుంది. చేసే పనిపై దృష్టిని కేంద్రీకరించడంలో సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారు బ్లాక్ కాఫీని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

బ్లాక్ కాఫీ తీసుకోవడం వల్ల శరీరంలో అధికంగా పేరుకుపోయిన కొవ్వు వేగంగా కరుగుతుంది. అంతేకాకుండా కాఫీని తీసుకోవడం వల్ల క్యాన్సర్, గుండెపోటు, స్ట్రోక్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయని సైంటిస్టులు చెబుతున్నారు. కాఫీని తీసుకోవడం వల్ల అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీ సంబంధిత వ్యాధుల బారిన పడే అవకాశాలు భవిష్యత్తులో తక్కువగా ఉంటాయి. అంతేకాకుండా కాఫీ తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు 25 శాతం తక్కువగా ఉంటాయని పరిశోధకులు తెలియజేస్తున్నారు.

ఇక కాఫీ తాగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. గుండె సంబంధిత వ్యాధుల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. అలాగే కాఫీ తాగడం వల్ల మనసుకు ఉల్లాసంగా ఉంటుంది. మనసు తేలికపడి ఆనందం కలుగుతుంది. మానసిక ప్రశాంతత కలుగుతుంది. ఈ విధంగా కాఫీ తాగడం వల్ల మనకు అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వైద్యులు సూచిస్తున్నారు. కాఫీ మన ఆరోగ్యానికి మేలు చేసేదే అయినప్పటికి దీనిని తక్కువ పరిమాణంలో తీసుకున్నప్పుడే మనకు ఆ ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు. మితిమీరిన పరిమాణంలో కాఫీని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి బదులుగా అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందని వారు హెచ్చరిస్తున్నారు.

# చర్మంపై ఆయా భాగాల్లో దురద ఉందా..? అయితే ఈ చిట్కాలను పాటించండి..!

మన శరీరంలోని అతి పెద్ద అవయవాలల్లో చర్మం ఒకటి. అంతర్గత అవయవాలతో పాటు బాహ్య శరీరాన్ని కాపాడడంలో చర్మం ముఖ్యపాత్ర పోషిస్తుంది. శరీరంలోని ఇతర అవయవాల గురించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటామో అలాగే చర్మ ఆరోగ్యం గురించి కూడా అంతే జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. కానీ మనలో చాలా మంది దురద సమస్యతో బాధపడుతుంటారు. చంకలు, పిరుదులు, తొడల వంటి శరీర భాగాల్లో ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంటుంది. దురద వల్ల కలిగే బాధ అంతా కాదు. వ్యాయామం ఎక్కువగా చేయడం, బిగుతైన దుస్తులను ధరించడం, తడిగా ఉన్న దుస్తులను ధరించడం, అధికబరువు వంటి కారణాల వల్ల దురద ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. దురద కారణంగా చర్మం పొడిబారడంతోపాటు చర్మ సౌందర్యం కూడా తగ్గుతుంది. చర్మంపై వచ్చే దురదను మనం కొన్ని ఇంటి చిట్కాలను ఉపయోగించి సహజ సిద్ధంగా తగ్గించుకోవచ్చు.

వంటసోడా, కలబంద..

ఒక గిన్నెలో 3 టేబుల్ స్పూన్ల వంటసోడాను తీసుకుని అందులో కొద్దిగా నీటిని వేసి మెత్తని పేస్ట్ లాగా చేసుకోవాలి. ఈ పేస్ట్ ను దురద ఉన్న చోట రాసి సున్నితంగా మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల దురద తగ్గుతుంది. వంటసోడాలో ఉండే ఆల్కలీన్ లక్షణాలు దురదను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే కలబంద ఆకుల నుండి గుజ్జును తీసి జెల్ లాగా చేసుకోవాలి. దీనిని దురద ఉన్న చోట రాయడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. కలబంద గుజ్జు అందుబాటులో లేనివారు మార్కెట్ లో లభించే కలబంద జెల్ ను కూడా ఉపయోగించుకోవచ్చు. అదేవిధంగా మార్కెట్ లో మనకు అనేక రకాల పెట్రోలియం జెల్లీలు అందుబాటులో ఉన్నాయి. దురదను తగ్గించడంలో ఇవి కూడా మనకు సహాయపడతాయి. స్నానం చేసిన తరువాత దురద ఉన్న చోట పెట్రోలియం జెల్లీని రాసుకోవాలి. ఇలా చేయడం వల్ల కూడా దురద తగ్గుతుంది.

నెయ్యి, కొబ్బరినూనె..

దురదను తగ్గించడంలో నెయ్యి కూడా ప్రభావవంతంగా పని చేస్తుంది. దురద ఉన్న చోట చర్మంపై రోజుకు రెండు సార్లు నెయ్యిని రాయాలి. ఇలా చేయడం వల్ల దురదతో పాటు మంట, ఎరుపుదనం కూడా తగ్గుతాయి. అలాగే దురదను తగ్గించడంలో కొబ్బరి నూనె ప్రభావవంతంగా పని చేస్తుంది. కొబ్బరి నూనెను రాయడం వల్ల దురద తగ్గడంతోపాటు చర్మం సున్నితంగా తయారవుతుంది.

కలేండాలా క్రీమ్..

ఈ క్రీమ్ ను బంతిపువ్వుల నుండి తయారు చేస్తారు. దీనిలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబయల్ లక్షణాలు అధికంగా ఉంటాయి. దురద ఉన్న చోట చర్మంపై ఈ క్రీమ్ ను రాసుకోవడం వల్ల దురద నుండి చక్కని ఉపశమనం కలుగుతుంది.





# అతడు తిరిగి ఫామ్‌లోకి రావడానికి.. ఒక్క మంచి ఇన్నింగ్స్ చాలు: తిలక్ వర్మ

భారత జట్టు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కొంతకాలంగా ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడుతున్నాడు. టీ20 వరల్డ్‌కప్ 2026కు ముందు ఇది టీమ్ఇండియాను కలవరపాటుకు గురిచేస్తోంది. తాజాగా దక్షిణాఫ్రికాతో అయిదు టీ20ల సిరీస్‌ను భారత జట్టు 3-1 తేడాతో కైవసం చేసుకుంది. అయినప్పటికీ ఈ సిరీస్‌లో సూర్యకుమార్ యాదవ్ బ్యాట్‌తో విఫలమయ్యాడు.

లఖ్‌నవూ మ్యాచ్ పొగమంచు కారణంగా రద్దైన నేపథ్యంలో నాలుగు టీ20లే జరిగాయి. ఈ నాలుగు మ్యాచుల్లో సూర్యకుమార్ 8.50 యావరేజ్‌తో కేవలం 34 పరుగులు మాత్రమే చేశాడు. ఆ సమయంలో ఒకే మ్యాచ్ ఆడిన సంజు శాంసన్ మాత్రం 37 పరుగులు సాధించాడు. ఈ సిరీస్‌లో 186 పరుగులతో తిలక్ వర్మ టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

అయితే.. తిలక్ వర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు మద్దతుగా నిలిచాడు. అతడు ఒక్క మంచి ఇన్నింగ్స్ ఆడితే చాలు తిరిగి ఫామ్‌లోకి వస్తాడని ఆశాభావం వ్యక్తంచేశాడు. 'నేను ఒకటే చెబుతున్నా.. అతడు ఓపికగా కొన్ని బంతులు ఆడి, క్రీజులో కుదురుకోవడానికి కాస్త సమయం తీసుకోవాలి. అతడు ఆత్మవిశ్వాసం పొందితే, ఎలాంటి విధ్వంసం సృష్టిస్తాడో అందరికీ తెలిసిందే. ఫీల్డర్ల మధ్య ఖాళీల్లోకి బంతిని పంపించి, పరుగులు రాబట్టడానికి ప్రయత్నించాలి. ఆ తర్వాత హిట్టింగ్‌కు వెళ్లాలి' అని తిలక్ వర్మ మ్యాచ్ అనంతరం విలేకరులతో అన్నాడు.

అహ్మదాబాద్ మ్యాచ్‌లో తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యతో (%ఝతీఎఅఎ ూఖఅఎఝ%) కలిసి కేవలం 45 బంతుల్లోనే 105 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. దీంతో టీమ్ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 231 పరుగులు చేయగలిగింది. దీంతో టీమ్ఇండియా దక్షిణాఫ్రికా మీద 30 రన్స్ తేడాతో విజయం సాధించి, సిరీస్‌ను 3-1 తేడాతో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తిలక్‌వర్మ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. 42 బంతుల్లో 72 పరుగులు చేసి, చివరి ఓవర్లో రనౌట్‌గా వెనుదిరిగాడు.

సూర్యకుమార్ యాదవ్ 7 బంతులు ఎదుర్కొని కేవలం 5 పరుగులే చేశాడు. అతడు తన చివరి 19 ఇన్నింగ్స్‌ల్లో 13.62 యావరేజ్‌తో 218 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో కనీసం ఒక్క హాఫ్ సెంచరీ కూడా లేదు. సూర్యకుమార్ యాదవ్ చివరిసారిగా అక్టోబర్ 2024లో అర్ధశతకం సాధించాడు.



# టీ 20 వరల్డ్ కప్ 2026.. భారత జట్టు ప్రకటన.. గిల్ ఔట్.. ఇషాన్ ఇన్..

: టీ 20 వరల్డ్‌కప్ 2026కు సంబంధించి భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా, అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్సీతోపాటు జట్టులో చోటు కోల్పోయాడు. యశస్వి జైస్వాల్ ఎంపిక కాలేదు. చాలా కాలంగా జట్టుకు దూరంగా ఉన్న ఇషాన్ కిషన్ అనూహ్యంగా జట్టులో స్థానం దక్కించుకున్నాడు. అతడు ఇటీవల ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో రాణించిన విషయం తెలిసిందే. దీంతో సెలక్టర్లు ఇషాన్ వైపు మొగ్గు చూపారు. ఈ మెగా టోర్నీ భారత్, శ్రీలంక వేదికగా జరగనుంది. వరల్డ్‌కప్ మ్యాచ్‌లు 7 ఫిబ్రవరి 2026 నుంచి ప్రారంభం కానున్నాయి. తుది పోరు మార్చి 8న జరగనుంది.

భారత్ గ్రూప్ స్టేజిలో తన తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న యూఎస్‌ఏతో ఆడనుంది. ఫిబ్రవరి 12న మ్యాచ్ నమీబియాతో జరగనుంది. ఫిబ్రవరి 15న కొలంబోలోని ఆర్.ప్రేమదాస స్టేడియం వేదికగా టీమ్ఇండియా, పాకిస్థాన్ తలపడనున్నాయి. అనంతరం ఫిబ్రవరి 18న నెదర్లాండ్స్‌తో టీమ్ఇండియా పోటీ పడనుంది. ఫిబ్రవరి 21 నుంచి, మార్చి 1 వరకు సూపర్ 8 మ్యాచ్‌లు జరగనున్నాయి. మార్చి 4న మొదటి సెమీఫైనల్, మార్చి 5న రెండో సెమీఫైనల్ జరగనుంది.

అలాగే టీ20 వరల్డ్ కప్‌నకు ముందు, జనవరి 11 నుంచి న్యూజిలాండ్.. భారత్‌లో పర్యటించనుంది. ఇందులో భాగంగా మూడు వన్డేలు, అయిదు టీ20లు జరగనున్నాయి. న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో కూడా టీ20 వరల్డ్ కప్ కోసం ఎంపిక చేసిన భారత జట్టే ఆడనుంది.

భారత జట్టు ఇదే..: అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), సంజుశాంసన్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబె, అక్షర్ పటేల్ ( వైస్ కెప్టెన్), రింకు సింగ్, బుమ్రా, అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, ఇషాన్ కిషన్, కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి



# విజయ్ హజారే ట్రోఫీలో రోహిత్ శర్మ.. ఎన్ని మ్యాచులు ఆడతాడంటే

విజయ్ హజారే ట్రోఫీ డిసెంబర్ 24 నుంచి ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో రోహిత్ శర్మ ముంబయి తరఫున రెండు మ్యాచుల్లో ఆడనున్నట్లు తెలుస్తోంది. సూర్యకుమార్ యాదవ్ యశస్వి జైస్వాల్ ( అజింక్య రహానే శివమ్ దూబె తదితరులు ప్రారంభ మ్యాచ్‌లకు గైర్హాజరు కానున్నారు. యశస్వి జైస్వాల్ ఉదర సంబంధ సమస్యతో బాధపడుతూ, చికిత్స తీసుకుంటున్న విషయం తెలిసిందే.

'జైస్వాల్, దూబె, రహానే మొదటి రెండు మ్యాచులకు ముంబయి జట్టులో ఉండరు. సెలక్షన్ ప్యానల్ యువ క్రికెటర్లకు అవకాశం ఇవ్వనుంది. యశస్వి జైస్వాల్ ఉదర సంబంధ సమస్యతో బాధ పడుతున్నాడు. ప్రస్తుతం అతడు చికిత్స తీసుకుంటున్నాడు' అని ముంబయి చీఫ్ సెలక్టర్ సంజయ్‌పాటిల్ ఓ వార్తా సంస్థకు తెలిపారు.

ముంబయి జట్టు గ్రూప్ సిలో ఉంది. దీంతోపాటు పంజాబ్, ఉత్తరాఖండ్, సిక్కిం, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, గోవా, హిమాచల్ ప్రదేశ్ ఇదే గ్రూపులో ఉన్నాయి. డిసెంబర్ 24న ముంబయి తన మొదటి మ్యాచ్‌ను సిక్కింతో ఆడనుంది.

దిల్లీ జట్టుకు టీమ్‌ఇండియా టెస్ట్ టీమ్ వైస్‌కెప్టెన్ రిషభ్ పంత్ ( కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. విరాట్ కోహ్లీ దిల్లీ జట్టు తరఫున విజయ్‌హజారే ట్రోఫీలో పాల్గొననున్నాడు. ఈ మ్యాచ్‌లు డిసెంబర్ 24 నుంచి జనవరి 8 వరకు అహ్మదాబాద్, రాజ్‌కోట్, జైపూర్ వేదికగా జరగనున్నాయి. నాకౌట్ మ్యాచులను జనవరి 12 నుంచి జనవరి 18 వరకు సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్ బెంగళూరు మైదానంలో నిర్వహించనున్నారు.



# భారత ఆటగాళ్ల దూకుడు.. అంపైర్, కెమెరామన్‌లకు ముప్పు

అహ్మదాబాద్: చివరి టీ20లో భారత ఆటగాళ్ల దూకుడు అంపైర్, కెమెరామన్‌లకు ముప్పు తెచ్చిపెట్టింది. 9వ ఓవర్లో సంజు శాంసన్ బలంగా కొట్టిన స్ట్రెయిట్ డ్రైవ్‌ను బౌలర్ డొనోవన్ ఫెరీరా ఆపే ప్రయత్నం చేశాడు. కానీ బంతి అతడికి చేతిని తాకి, ఆ తర్వాత ఫీల్డ్ అంపైర్ రోహన్ పండిట్ మోకాలికి బలంగా తగిలింది. నొప్పితో విలవిలలాడిన అంపైర్ కాసేపు కింద పడుకుండిపోయాడు. చికిత్స అనంతరం కుదురుకుని విధులు కొనసాగించాడు. ఆ తర్వాత బోష్ వేసిన 13వ ఓవర్లో హార్దిక్ కొట్టిన సిక్సర్‌కు బంతి బౌండరీ అవతల విధుల్లో ఉన్న కెమెరామన్‌కు తాకింది. నొప్పి తగ్గడానికి అతను ఐస్ గడ్డలు వాడాడు.

# ఫైనల్లో భారత్ X పాక్



దుబాయ్: అండర్-19 ఆసియాకప్ వన్డే టోర్నీలో ఆసక్తికర సమరానికి రంగం సిద్ధమైంది. ఆదివారం జరిగే ఫైనల్లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. శుక్రవారం సెమీస్‌లో భారత్ 8 వికెట్ల తేడాతో శ్రీలంకను చిత్తు చేసింది. వర్షం కారణంగా 20 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో మొదట లంక 8 వికెట్లకు 138 పరుగులే చేసింది. చమిక (42బీ 38 బంతుల్లో 3ఐ4), విమత్ దిన్సారా (32బీ 29 బంతుల్లో 4ఐ4), సెనెవిరత్నె (30బీ 22 బంతుల్లో 2ఐ4, 1ఐ6) రాణించారు. హెనిల్ పటేల్ (2/31), కనిష్క్ చౌహాన్ (2/36) ప్రత్యర్థిని కట్టడి చేశారు. ఛేదన ఆరంభంలో భారత్ తడబడింది. కెప్టెన్ ఆయుష్ మాత్రే (7)తో పాటు జోరు మీదున్న వైభవ్ సూర్యవంశీ (9) వికెట్లు చేజార్చుకుంది. ఈ స్థితిలో విహాన్ మల్హోత్రా (61 నాటౌట్‌బీ 45 బంతుల్లో 4ఐ4, 2ఐ6), ఆరోన్ జార్జి (58 నాటౌట్‌బీ 49 బంతుల్లో 4ఐ4, 1ఐ6) జట్టును ఆదుకున్నారు. దూకుడుగా ఆడి జట్టుకు ఘన విజయాన్ని అందించారు. అభేధ్యమైన మూడో వికెట్‌కు ఈ జంట 114 పరుగులు జోడించింది. భారత్ 18 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. మరో సెమీస్‌లో పాకిస్థాన్ 8 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించింది. వర్షం కారణంగా 27 ఓవర్లకు కుదించిన ఈ పోరులో మొదట బంగ్లా 26.3 ఓవర్లలో 121 పరుగులకే ఆలౌటైంది. బషీర్ (33) టాప్ స్కోరర్. అబ్దుల్ సుబాన్ (4/20) ప్రత్యర్థికి కళ్లెం వేశాడు. సమీర్ (69 నాటౌట్) మెరుపులతో పాక్ 16.3 ఓవర్లలో 2 వికెట్లే కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది.

# షాకులుంటాయా?

ముంబయి: టీ20 ప్రపంచకప్ ఆరంభానికి ఇంకా 50 రోజుల సమయం ఉండగానే భారత జట్టును ప్రకటించబోతున్నారు సెలక్టర్లు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ శనివారమే జట్టును ఎంపిక చేయబోతోంది. భారత్ ఆతిథ్యమివ్వనున్న ఈ మెగా టోర్నీ ఫిబ్రవరి 7న ఆరంభం కానున్న సంగతి తెలిసిందే. జట్టును ఇప్పుడే ప్రకటిస్తున్నప్పటికీ.. టోర్నీ మొదలయ్యే రోజు వరకు మార్పులు చేసే అవకాశం ఆతిథ్య హోదాలో భారత్‌కు ఉంది. అందుకే అయిదారుగురిని స్టాండ్‌బైలుగా ప్రకటించనున్నారు సెలక్టర్లు. ఈ ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభానికి ముందు యశస్వి జైస్వాల్ స్థానంలో వరుణ్ చక్రవర్తిని ఇలాగే జట్టులోకి తీసుకున్నారు. టీ20 ప్రపంచకప్ ముందు జనవరిలో స్వదేశంలో న్యూజిలాండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్‌లకు కూడా సెలక్టర్లు జట్లను ప్రకటించనున్నారు. కివీస్‌తో టీ20 సిరీస్‌లో తలపడే జట్టునే.. ప్రపంచకప్ కోసం ఎంపిక చేసే అవకాశముంది. ఇక సెలక్టర్లు ప్రకటించబోయే జట్టులో ఆశ్చర్యపరిచే పేర్లేమీ ఉండకపోవచ్చని అంచనా. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నప్పటికీ.. వాళ్లిద్దరూ జట్టులో కొనసాగడం ఖాయం. టీ20 ప్రపంచకప్‌ను సూర్యకు కెప్టెన్‌గానే కాక ఆటగాడిగానూ చివరి అవకాశంగా భావిస్తున్నారు. టీ20ల్లోకి పునరాగమనం చేసినప్పటికీ నుంచి నిలకడ అందుకోలేకపోతున్న శుభ్‌మన్‌పై వేటు వేసి యశస్వి జైస్వాల్ లేదా ఇషాన్ కిషన్‌కు జట్టులో చోటివ్వాలన్న డిమాండ్లు వినిపిస్తున్నప్పటికీ సెలక్టర్లు ఆ దిశగా నిర్ణయం తీసుకునే అవకాశాలు తక్కువే. సూర్య, గిల్‌లకు తోడు అభిషేక్, తిలక్ బ్యాటర్లుగా కొనసాగుతారు. జితేశ్‌ను తొలి ప్రాధాన్య వికెట్ కీపర్‌గా ఎంపిక చేయనున్నారు. సంజు శాంసన్ రెండో వికెట్ కీపర్‌గా ఉంటాడు. హార్దిక్, దూబె, అక్షర్, సుందర్ ఆల్‌రౌండర్లుగా జట్టులో ఉండడం ఖాయం.



## చర్మ సంరక్షణ కోసం..!



**అందాన్ని సంరక్షించడంలో అత్యవసర నూనెల పాత్ర కీలకం. పెప్పర్‌మింట్ నూనె కూడా ఇందుకు మినహాయింపు కాదు. మొటిమలు, చర్మం నిర్జీవంగా మారడం, పొడిబారిపోవడం.. వంటి పలు సౌందర్య సమస్యలకు దీని ద్వారా పరిష్కారం పొందచ్చంటున్నారు నిపుణులు. ఇందుకోసం ఈ నూనెను ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం..!**



**పంచదారతో..**

గిన్నెలో రెండు కప్పుల పంచదార, పావుకప్పు బాదం నూనె, టీ స్పూన్ పెప్పర్‌మింట్ నూనె వేసి బాగా కలుపుకోవాలి. ఒకవేళ ఈ మిశ్రమం మరీ జారుడుగా ఉన్నట్లు కనిపిస్తే ఇంకాస్త పంచదార వేసి కలుపుకోవచ్చు. ఈ మిశ్రమాన్ని గాజు సీసాలో భద్రపరచుకొని నెల రోజుల పాటు ఉపయోగించుకోవచ్చు. రోజూ స్నానం చేయడానికి ముందు ఈ మిశ్రమంతో శరీరాన్ని మర్దన చేసుకున్నట్లయితే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.

**ఆలివ్ నూనెతో..**

గిన్నెలో మూడు టేబుల్‌స్పూన్ల ఉప్పు, రెండు చెంచాల ఆలివ్ నూనె, నాలుగు చుక్కల పెప్పర్‌మింట్ ఆయిల్ వేసి బాగా కలుపుకోవాలి. దీంతో ముఖం, మెడను మృదువుగా, గుండ్రంగా రుద్దుకొని శుభ్రం చేసుకోవాలి. ఈ మిశ్రమం స్క్రబ్‌లా పనిచేసి చర్మంపై చేరిన మురికి, మృత కణాలను తొలగిస్తుంది. ఫలితంగా చర్మం ప్రకాశవంతంగా కనిపిస్తుందట.

**జొజోబా ఆయిల్‌తో..**


విటమిన్ 'ఇ' నూనె, జొజోబా ఆయిల్‌ను సమపాళ్లలో తీసుకొని మిశ్రమంగా చేసుకోవాలి. దీనికి కొన్ని చుక్కల పెప్పర్‌మింట్ నూనెను కూడా కలపాలి. ముఖానికి మొటిమలు ఎక్కువగా ఉన్న వారు ఈ మిశ్రమాన్ని రోజూ రాత్రి నిద్రపోయే ముందు నేరుగా మొటిమలపై రాయడం ద్వారా.. మొటిమలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందంటున్నారు నిపుణులు.

**కీరాదోసతో..**

రెండు చెంచాల కీరాదోస తురుము, టీస్పూన్ పెప్పర్‌మెంట్ ఆయిల్ తీసుకొని మిశ్రమంగా చేసుకోవాలి. దీనిలో రెండు టీస్పూన్ల గ్రీన్ క్లే (ఇది సూపర్ మార్కెట్లలో, ఆన్‌లైన్ స్టోర్స్‌లో లభిస్తుంది)ను కూడా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మాస్క్‌లా వేసుకొని పూర్తిగా ఆరనివ్వాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకుంటే చర్మం తాజాగా మారుతుందట. అలాగే ఇది చర్మం జిడ్డుగా మారకుండా

# కురులకు... క్రోషే పూలు..!

చలికాలం వచ్చిందంటే... బామ్మ శాలువాలో దూరిపోవడం చిన్ననాటి ఓ మధుర జ్ఞాపకం. తను ప్రేమగా అల్లి ఇచ్చిన స్వెటర్లను వేసుకుని, ఆమె ప్రేమ వెచ్చదనాన్ని ఆస్వాదించడాన్నీ మర్చిపోలేం. కేవలం స్వెటర్లేనా... జడకి రంగుల రబ్బర్ బ్యాండ్లు, మఫ్లర్, పూల క్లిప్స్ అంటూ ఎన్నెన్ని సర్‌ప్రైజ్‌లు వచ్చేవో! వాటిని పెట్టుకోవడం, స్నేహితుల ముందు బడాయి కొట్టడం... ఎంత బాగుండేది? కాబట్టే, నోస్టాలజీ అంటూ ఈ తరం అమ్మాయిలు నాటి అలవాట్లు, రోజుల్ని మరీ మరీ తలుచుకుంటున్నారు. కాబట్టే... క్రోషే సోషల్‌మీడియాలో సందడి చేస్తోంది. అంతేనా, ఒత్తిడి పోగొట్టుకోవడానికి ఖాళీ రోజుల్లో బామ్మల చెంతకి వాలిపోతున్నారీ అమ్మాయిలు. ఆమె అల్లికలను ప్రేమగా నేర్చుకుంటున్నారు. కేవలం నేర్చుకుంటే ఏం బాగుంటుంది? మన సృజనాత్మకత చూపించాలిగా! అందుకే నచ్చినట్లుగా అల్లేసి... వాటిని సోషల్ మీడియాలో పంచుకుంటున్నారు. అలా ఎక్కువమంది శ్రద్ధ చూపింది మాత్రం హెయిర్ యాక్సెసరీలపైనే! అందరితో వావ్ అనిపించుకోవడమే కాదు. అమ్మి ఆదాయమూ పొందుతున్నారు. దీంతో వీటికి మరింత పాపులారిటీ వచ్చేసింది. వాటిల్లోనూ క్రోషే ఫ్లోరల్ హెయిర్ యాక్సెసరీలదే హవా! క్లిప్స్, హెయిర్ బ్యాండ్, వేణి, పరండా... ఎన్నెన్ని రూపాలో! పైగా ఏ దుస్తులమీదకైనా పెట్టేసుకోవచ్చు. ఇంకేం నచ్చిన రూపాల్లో మెచ్చిన క్రోషే పూలు హాజరు. రంగురంగుల్లో మనసును దోచేస్తూ అచ్చమైన పూలను తలపిస్తూ భలేగున్నాయి కదూ! మీరూ తెచ్చేసుకోండి. అల్లిక వస్తే స్వయంగా ప్రయత్నించొచ్చు కూడా. ఇంతకీ ఏది మీ ఎంపిక?

















# వరుసల్లో మెరిసిపోతోంది..!


ధగధగ మెరిసే నగ అమ్మాయి మెడలో చేరిందంటే చాలు లక్ష్మీ కళ వచ్చేస్తుంది. అలాగని ఏదో ఒక డిజైను అని సరిపెట్టేసుకోలేం. వేసుకునే దుస్తులూ, సందర్భాన్ని బట్టి కొత్తదనం కనిపించాలని కోరుకుంటాం. అందుకే, మగువల మనసు తెలుసుకున్న తయారీదారులు ఎప్పటికప్పుడు నయా మోడళ్లను మార్కెట్‌లోకి తెస్తుంటారు. అలా నిన్నమొన్నటి వరకూ టెంపుల్ జ్యుయెలరీ పేరుతో భారీ పనితనంతో తీర్చిదిద్దిన హారాలు, పెండెంట్లదే హవా. ఇప్పుడు మాత్రం సింపుల్‌గా కనిపిస్తూనే రిచ్‌లుక్‌ని ఇచ్చే డిజైన్ల కోసం వెతుకుతున్నారు. ముఖ్యంగా ఒకేలాంటి డిజైన్‌తో తీర్చిదిద్దిన లేయర్డ్ హారాలను ఇష్టపడుతున్నారు. దీనికోసమే సంప్రదాయ దుస్తులతో పాటు మోడర్న్ డ్రెస్‌ల మీదకూ నప్పేలా వీటిని రూపొందిస్తున్నారు. అలా ముత్యాలు, పచ్చలు, పగడాలు, కుందన్లు, పోల్కీలు, వజ్రాలు వంటివాటితో తయారు చేసిన వీటిని మీరూ ఓ సారి చూసేయండి.

















# శంకరవరప్రసాద్‌గారు... 12న వస్తారు!


సంక్రాంతి సినిమాలు ఒక్కొక్కటిగా విడుదల తేదీల్ని ఖరారు చేసుకొంటున్నాయి. చిరంజీవి కథానాయకుడిగా... అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మన శంకరవరప్రసాద్‌గారు' జనవరి 12న వస్తున్నట్టు చిత్రబృందం శనివారం ప్రకటించింది. పండగకు రెండు రోజుల ముందుగానే విడుదలవుతున్న ఈ చిత్రానికి పండుగ సెలవులన్నీ కలిసొస్తాయని చిత్రబృందం చెబుతోంది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్న ఈ సినిమా ఇప్పటికే చిత్రీకరణని పూర్తి చేసుకుంది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాల్ని జరుపుకొంటోంది. చిరంజీవి సరసన నయనతార కథానాయికగా నటించారు. వెంకటేశ్ కీలక పాత్రని పోషించారు. ఇప్పటికే రెండు పాటల్ని విడుదల చేశారు. కలయికతోనే అంచనాల్ని పెంచిన ఈ చిత్రం అందుకు దీటుగా రూపొందుతోందని, తప్పకుండా ప్రేక్షకుల్ని అలరిస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఛాయాగ్రహణం: సమీర్‌రెడ్డి, ప్రొడక్షన్ డిజైన్: ఏఎస్ ప్రకాశ్, కూర్పు: తమ్మిరాజు.



**వెంకీ సందడి 20 నిమిషాలు**

"నాకు చాలా ఇష్టమైన హీరో వెంకటేశ్. ఆయన పుట్టినరోజున ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించడం ఆనందంగా ఉంది" అన్నారు దర్శకుడు అనిల్ రావిపూడి. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన ఈ సినిమా గురించి పలు ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. వెంకటేశ్ ఈ సినిమాలో చిరంజీవితో కలిసి 20 నిమిషాలసేపు సందడి చేస్తారని చెప్పారు. "ఒక తరం ప్రేక్షకుల్ని ఊపేసిన, కొన్ని దశాబ్దాలుగా అలరిస్తున్న మూలస్తంభాల్లాంటి కథానాయకులు చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్, నాగార్జున. వీళ్లలో ఏ ఇద్దరు కలిసి కనిపించినా చూడాలనే కల ప్రతి ఒక్కరిలోనూ ఉంటుంది. చిరంజీవి, వెంకటేశ్‌ని కలిసి చూపించే అవకాశం నాకు ఈ సినిమాతో లభించింది. వాళ్లు కలిసి పంచే వినోదాన్ని చూపించేందుకు ఆత్రుతగా ఎదురు చూస్తున్నా" అన్నారు అనిల్ రావిపూడి. వెంకటేశ్ పుట్టినరోజును పురస్కరించుకుని చిరంజీవి సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు చెప్పారు. శనివారం ఈ సినిమాలోని వెంకటేశ్ లుక్‌నీ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సుస్మిత కొణిదెల, సాహు గారపాటి పాల్గొన్నారు.




# ఓటీటీలోకి ప్రేమంటే

టాలీవుడ్‌లో డిఫరెంట్‌రోల్స్ తో అలరిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రియదర్శి పులికొండ. కమెడియన్‌గా టాలెంట్ ప్రూవ్ చేసుకుని.. ఇప్పుడు హీరోగా వరుస సినిమాలతో దూసుకెళ్తున్నాడు. ఇప్పటికే ప్రియదర్శి లీడ్‌రోల్‌లో నటించిన మల్లేశం, బలగం, డార్లింగ్, 35 చిన్న కథకాదు, కోర్టు తదితర సినిమాలు మంచి హిట్స్ అందుకున్నాయి.ఈ క్రమంలోనే 'ప్రేమంటే' చిత్రంతో మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. 'థ్రిల్ యు ప్రాప్తిరస్తు' ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కిన ఈ రొమాంటిక్ కామెడీ డ్రామా గత నెల 21న థియేటర్లలో రిలీజ్అయ్యింది. తాజాగా 'ప్రేమంటే' సినిమా ఓటీటీ రిలీజ్‌డేట్‌ఫిక్స్ అయ్యింది. 'నెట్‌ఫ్లిక్స్'లో ఈ నెల 19 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం భాషల్లో అందుబాటులో ఉండనుంది. ఈమేరకు సదరు సంస్థ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. 'అందమైన వైభవాల వేడుకయే కదా ప్రేమంటే' అంటూ క్యాప్షన్‌ఇస్తూ స్పెషల్‌పోస్టర్ రిలీజ్‌చేసింది. నవనీత్ శ్రీరామ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ప్రియదర్శి సరసనగా ఆనందిహీరోయిన్‌గానటించింది.సుమకనకాల, వెన్నెల కిశోర్, హైపర్ ఆది తదితరులు కీలక పాత్రల్లో సందడి చేశారు. రానా దగ్గుబాటి సమర్పణలో పుస్కూర్ రామ్ మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మించారు.




# శంబాల పాట రచ్చ!

చాలా కాలం తర్వాత సింగర్ గీతా మాధురి తన వాయిస్ తో మ్యాజిక్ చేశారు. ఆది సాయికుమార్ హీరోగా నటిస్తున్న 'శంబాల' సినిమా కోసం ఆమె పాడిన 'నా పేరు శంబాల' పాట ఇప్పుడు సోషల్ మీడియాలో రచ్చ చేస్తోంది. కిట్టు విస్సాప్రగడ రాసిన లిరిక్స్, శ్రీ చరణ్ పాకాల అందించిన ట్యూన్‌కు గీతా మాధురి వాయిస్ తోడవ్వడంతో ఈ పాట ఇన్ స్టాంట్ గా జనాలను ఆకట్టుకుంటుంది. దీంతో ఈ సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండగానే బిజినెస్ మొత్తం పూర్తి చేసుకుని ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. థియేటర్లో బొమ్మ పడకముందే మేకర్స్ కు టేబుల్ ప్రాఫిట్ వచ్చేసిందట. ఆది సాయికుమార్ మార్కెట్ పరంగా చూస్తే ఇది నిజంగా ఒక సెన్సేషన్ అనే చెప్పాలి. దీనికి ప్రధాన కారణం సినిమా కంటెంట్ మీద ఉన్న నమ్మకమే. ఆ నమ్మకంతోనే ప్రముఖ ఓటీటీ సంస్థ 'ఆహా' డిజిటల్ రైట్స్ కోసం పోటీ పడి మరీ సొంతం చేసుకుంది. అలాగే శాటిలైట్ హక్కులను 'జీ నెట్ వర్క్' ఫ్యాన్సీ రేటుకు కొనుగోలు చేసింది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి ఈ సినిమాను ఎక్కడా రాజీ పడకుండా నిర్మించారు. దర్శకుడు యుగంధర్ ముని విజన్ కు తగ్గట్టుగా భారీ బడ్జెట్ పెట్టినట్లు స్క్రీన్ మీద కనిపిస్తోంది. డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతున్న ఈ సినిమా ఆది కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ అవుతుందని, అంచనాలకు మించి ఉంటుందని ఇండస్ట్రీ టాక్.



# మళ్లీ విడాకులు?



'కాదల్ కొండేన్'తో దర్శకుడిగా అరంగేట్రం చేసి ఆ తర్వాత '7జి బృందావన్ కాలనీ', 'పుదుపెట్టై', 'యుగానికి ఒక్కడు', 'ఆడవారి మాటలకు అర్థాలే వేరులే' వంటి విభిన్న చిత్రాలతో తనదైన ముద్ర వేశాడు సెల్వరాఘవన్. ప్రేమ కథల నుంచి గ్యాంగ్‌స్టర్ డ్రామాల వరకు మానసిక సంఘర్షణల్ని తెరపై బలంగా చూపించడంలో ఆయనకు ప్రత్యేక శైలి ఉంది. దర్శకుడిగానే కాదు.. ఇటీవలి కాలంలో నటుడిగా కూడా సినిమాలు చేస్తూ మరో కోణంలో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాడు. దర్శకుడు కస్తూరి రాజా పెద్ద కుమారుడిగా, నటుడు ధనుష్ అన్నగా ఇండస్ట్రీలోకి వచ్చి తన ప్రతిభతో 'జీనియస్ డైరెక్టర్'గా గుర్తింపు తెచ్చుకున్న ఆయన వ్యక్తిగత జీవితం ఇప్పుడు చర్చకు వస్తోంది. మొదటి భార్య సోనియాతో 2010లో విడాకులు తీసుకొని ఆ తర్వాత గీతాంజలిని పెండ్లి చేసుకున్నాడు. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. పెండ్లైన సుమారు 14 ఏండ్ల తర్వాత గీతాంజలి సోషల్‌మీడియాలో సెల్వరాఘవన్‌ఫొటోలను తొలగించడంతో వీరిద్దరి మధ్య విబేధాలు ఉన్నాయన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయం వేగంగా వైరల్ అవుతూ, అభిమానుల్లో ఆసక్తిని రేపుతోంది.



# పవన్ అభిమానులకు విందు 'ఉస్తాద్ భగత్‌సింగ్'




నవీన్ ఎర్నేని, దేవిశ్రీ ప్రసాద్, హరీశ్‌శంకర్, భాస్కరభట్ల

పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటించిన 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం అభిమానుల అంచనాలకు మించి ఉండబోతుందని డైరెక్టర్ హరీష్‌శంకర్ అన్నారు. కాకినాడలోని ఆదిత్య విశ్వవిద్యాలయంలో శనివారం రాత్రి చిత్రంలోని 'దేఖ్‌లేంగే సాలా..' అనే పాటని ఆవిష్కరించారు. భాస్కరభట్ల సాహిత్యం అందించిన ఈ పాటకి దేవిశ్రీప్రసాద్ స్వరాలు అందించగా, విశాల్ దద్లానీ, హరిప్రియ ఆలపించారు. ఈ వేడుకలో హరీశ్ మాట్లాడుతూ ''ఈ సినిమా కోసం పవన్ కల్యాణ్ ప్రాణం పెట్టి పనిచేశారు. దేవిశ్రీ ప్రసాద్ అద్భుతమైన స్వరాల్ని అందించార''న్నారు. ''ఉస్తాద్..' లాంటి ఓ కమర్షియల్ సినిమాలో సందేశం నిండిన 'దేఖ్‌లేంగే సాలా..' పాటకి స్వరాలు ఇచ్చే అవకాశం రావడం ఆనందంగా ఉంది. పవన్ అభిమానులకు విందులా ఉంటుంది ఈ సినిమా''అని చెప్పారు ఈ చిత్ర సంగీద దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్. సెప్టెంబరు 2న పోస్టర్ విడుదల చేశామని, పాటను ఇక్కడ విడుదల చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. నవీన్ ఎర్నేని, వై.రవి శంకర్ సంయుక్తంగా మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నిర్మిస్తున్నారన్నారు. ఈ చిత్రంలో శ్రీలీల, సాక్షి వైద్య, అశుతోష్ రాణా, ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

# నేను గొప్ప నటుడిని కాదు

**: సల్మాన్‌ఖాన్**



తనకు తోచినట్లుగా యాక్ట్ చేస్తానని, తానేం గొప్ప నటుడిని కాదని సల్మాన్‌ఖాన్ పేర్కొన్నారు. ఎమోషనల్ సీన్‌లో తాను ఏడిస్తే.. ప్రేక్షకులు నవ్వుతారని వ్యాఖ్యానించారు. సౌదీ అరేబియాలో జరిగిన 'రెడ్ సీ ఇంటర్నేషన్ ఫిల్మ్ ఫెస్టివల్'లో మాట్లాడారు. ఇలా తనను తాను తగ్గించుకోవడాన్ని ఆయన అభిమానులు ఇష్టపడలేదు. వారిలో ఒకరు స్పందిస్తూ.. 'తెరపై మీరు ఎమోషనల్ అయితే మేం కూడా భావోద్వేగానికి గురవుతాం' అంటూ అభిమానం వ్యక్తం చేశారు. సల్మాన్ కామెంట్లకు సంబంధించిన వీడియోపై సోషల్ మీడియాలోనూ పలువురు అభిమానులు స్పందించారు. సల్మాన్ గ్రేట్ యాక్టర్ అంటూ 'బజరంగీ భాయిజాన్' తదితర సినిమాల్లోని పాత్రలను ఉదహరిస్తున్నారు.

**25 ఏళ్లుగా బయట నో డిన్నర్: సల్మాన్**

అదే ఈవెంట్‌లో వ్యక్తిగత జీవితం గురించి కూడా సల్మాన్ మాట్లాడారు. గత 25 ఏళ్లలో తాను బయట డిన్నర్ చేయలేదని చెప్పారు. ఇల్లు, షూటింగ్ స్పాట్, ఎయిర్‌పోర్టులే ప్రపంచంగా మారాయని అన్నారు. మరోవైపు, స్నేహితులను తలచుకుంటూ భావోద్వేగంగా మాట్లాడారు. క్లోజ్ ఫ్రెండ్స్‌ను కొందరిని పోగొట్టుకున్నానని, ప్రస్తుతం నలుగురు మిత్రులే ఉన్నారని తెలిపారు. ఈ ఏడాది 'సికందర్'తో ప్రేక్షకులను పలకరించిన సల్మాన్‌ఖాన్.. 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'లో నటిస్తున్నారు. 2020లో తూర్పు లద్దాఖ్ సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో భారత్, చైనా జవాన్ల మధ్య తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంతో రూపొందుతోంది.

# సింగిల్ టేక్.. నో రిహార్సల్స్.. 2025 మోస్ట్ వైరల్ డ్యాన్స్ మూమెంట్



ఈ ఏడాది డిసెంబరు బాలీవుడ్‌కు కలిసొచ్చింది. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా నటించిన 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లతో దూసుకుపోతోంది. ముఖ్యంగా అక్షయ్ ఖన్నా రెహమాన్ బలోచ్ పాత్రలో నటించి మెప్పించారు. ఇక ఆయన వేసిన డ్యాన్స్ మూమెంట్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అవుతోంది. అంతలా ట్రెండ్ సృష్టిస్తున్న డ్యాన్స్ కోసం ఎంతో కష్టపడి ఉంటారనుకుంటే పొరపాటే. అప్పటికప్పుడు సెట్‌లో అనుకుని చేసిన స్టెప్ అట. ఈ సినిమాలో కథానాయిక కోసం క్యాస్టింగ్ డైరెక్టర్ ముకేశ్ చబ్రా 18 నెలల పాటు కష్టపడి 1300 మంది అమ్మాయిలను ఆడిషన్ చేసి, చివరకు సారా అర్జున్‌ని సెలక్ట్ చేస్తే, అందుకు భిన్నంగా అక్షయ్ ఖన్నా ఒకే ఒక స్టెప్‌తో ట్రెండ్ సృష్టించారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy